3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.07-01-2023 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 22-12-2022
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

23-12Pg4 :Layout 1 12/23/22 12:13 AM Page 1



వార్త

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

-చార్లెస్ కాలెబ్ కాల్టన్

# పంపిణీ వ్యవస్థను కాపాడండి!

రోజామొక్కకు ముళ్లు, మొగ్గలు రెండూ ఉంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. అలాగే ప్రతి పనికి ఎన్నో కోణాలు ఉంటాయి. ప్రతిమాటకు ఎన్నో అర్థాలుఉంటాయి. పాలకులు చేసే చట్టాలకు, పెట్టే నిబంధనలవల్ల లాభపడేవారు ఎందరో ఉంటారు. నష్టపోయేవారు ఉంటారు. విశాల హృదయంతో చూడగలిగితే కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా పోగలుగుతాం. ప్రజాసంక్షేమం కోసం ఎన్నోచట్టాలు చేసినా, మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా ఇంకెన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారంచుట్టినా అందులో మంచి, చెడు రెండూఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున నిర్మించిన, నిర్మితమవుతున్న నీటి ప్రాజెక్టుల విషయం పరిశీలించినా ఈ వాస్తవాలు వెలుగుచూస్తాయి. లక్షలాది ఎకరాల బీడుభూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే బృహత్తర పథకాలు ఇవి. అందులో మరోవాదనకు తావు లేదు. ఇదే సమయంలో వేలాది కుటుంబాలు ముంపునకు గురై ఉన్నఊరిని వదిలిపోవాల్సి రావచ్చు. మరొకపక్క వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం దళారుల జేబుల్లోకి పోవచ్చు. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ ఏదో ఒక రూపంలో అవినీతి కూడా చేరుకుంటుంది. అయితే అభివృద్ధి ముందుకు గుంజుతుంటే అవినీతి వెనక్కి లాగుతుంటుంది. ప్రతి పథకంలోనూ ఇవన్నీ చోటు చేసుకుంటూనే ఉంటాయి. సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రధానమైంది, కీలకమైంది బియ్యంపథకాన్ని పేర్కొనవచ్చు. ఈ పథకం లో యేటాకోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నమాట వాస్తవమే. కొన్ని ప్రాంతాల్లో దళారులకు మరికొందరి రైస్‌మిల్లర్లకు డీలర్లకు కల్పతరువుగా మారిన సంగతి కూడా నిజమే. కానీ అదే సమయంలో అర్ధాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది నిరుపేదల ఆకలి తీర్చుతున్న విషయం కూడా కాదనలేని వాస్తవం. అందుకే ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా, ఏ సంక్షేమ పథకాలు అయినా ఏమేరకు ఉపయోగపడతాయి? ఎందరు లాభపడతారు? మరెందరు నష్టపోతారు? తదితర అంశాలను బేరీజు వేసుకొని పాలకులు అడుగులు వేయాలి. అంతేకాని పథకంలో లొసుగులు ఉన్నాయని, వాటిని సరిదిద్దే శక్తి తమకు లేదని, తమ చేతకాని తనాన్ని చాటిచెప్పుతూ నిర్ణయాలు తీసుకుంటే ప్రజాసంక్షేమానికే ముప్పు వస్తుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. దారిద్ర్యరేఖకు దిగువ ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలతోపాటు ఎంతో మంది పెద్దలకు ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందనే ఆరోపణల్లో వాస్తవాలు లేవని చెప్పలేం. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు అడుగులు వేయడం ఆరంభమైనప్పటి నుంచి ఈ పరిస్థితులు దాపురించాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న కార్డుల సంఖ్య చూస్తే దేశం పేదరికంలో కూరుకుపోతుందనే అనుమానాలు కలగకతప్పవు. కానీ మరొకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థతో పాటు మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలు వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న కార్యక్రమాలు దేశం నుంచి దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ మేరకు ఆయా శాఖలు కూడా అధికారికంగానే ప్రకటిస్తున్నాయి. కానీ ప్రజాపంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న నిరుపేదల తెల్లరేషన్ కార్డుల సంఖ్య చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. రెండూ ప్రభుత్వరంగ సంస్థలే. ఇందులో ఏదినిజమనేది అందరికి తెలిసిందే. సామాన్య ప్రజలకు నిత్యం అవసరం అయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు ఒక పద్ధతి ప్రకారం కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రేషనింగ్ పద్ధతిగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడినప్పుడు రేషనింగ్ విధానం అమలు పరుస్తూనే ఉన్నారు. దేశంలో టీ, కాఫీ, స్వీట్లు వాడకం పెరగడంతో చక్కెరకు డిమాండ్ రావడంతో దాన్ని కూడా రేషనింగ్‌లో చేర్చారు. అలాగే ధరలను అదుపులోఉంచేందుకు మరొకపక్క ఉత్పత్తి దారునికి గిట్టుబాటు ధర ఉండేలా చూసేందుకు 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ను స్థాపించారు. అటు ఉత్పత్తిదారుడు నష్టపోకుండా, ఇటు వినియోగదారుడిపై భారం పడకుండా కీలకబాధ్యతను ఎఫ్‌సిఐపై ఉంచారు. కానీ ఆ వ్యవస్థలు కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పొరుగునున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తదితర రాష్ట్రాలకు సబ్సిడీ బియ్యం తరలిపోతున్నది. అప్పుడప్పుడు పట్టుబడుతున్నా, కేసులు నమోదును చేస్తున్నా ఈ తరలింపు ఏమాత్రం ఆగడంలేదు. అసలు సన్నబియ్యం అనేది నిరుపేదలకు అందని ద్రాక్ష పండుగా తయారైంది. సన్నబియ్యం సరఫరా చేయాలనే ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా సరఫరా అవుతున్న దొడ్డుబియ్యం ఐదు, పదిరూపాయలకు కిలో లెక్కన తిరిగి అమ్ముకుంటున్నారు. అవే బియ్యం మళ్లీ రీసైక్లింగ్ అవుతున్నాయనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యంగా సన్నబియ్యం పేదలకు అందించగలిగితే ఈ పథకానికి అర్థంపరమార్థం ఉంటుంది.

పాశ్చాత్య మేధావులు అన్నీ కాగలిగారు, మానవులు మాత్రం కాలేకపోయారు.



దాశరథి రంగాచార్య

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

## ప్రజావాక్కు



### మాతృభాషకు పట్టాభిషేకం

మన పక్క రాష్ట్రాలు తమ మాతృభాషకు విలువనిస్తూ అమ్మభాషను రక్షించుకుంటుంటే, మన తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆంగ్లభాషవైపు పరుగులుతీస్తూ తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఆంగ్ల భాష అవసరమే కాని, మాతృభాషను వెనక్కినెట్టేయడంఅన్యాయం. ఆంగ్లభాషను నేర్చుకోవడంఅంటే మాతృభాషనునిర్లక్ష్యం చేయడంకాదు. ఆంగ్లభాష అవసరం అన్నంత మాత్రాన మాతృభాషను విస్మరించడం కాదు. మాతృభాషకు దూరమైతే మన మూలాలను మర్చిపోయినవాళ్లమవుతాం. మాతృభాషను వదిలేయడం అంటే వేలసంవత్సరాల విజ్ఞానాన్ని వదిలేసినట్లే. అందుకే మన తెలుగుభాషను చెక్కు చెదరకుండాసుభిక్షంగా ఉండేటట్లు చూసుకోవాల్సిన బాధ్యతమనదే. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వసంస్థలలోనూ మాతృ భాషలోచదువుకున్న విద్యార్థులకు ఉపాధిఅవకాశాలుకల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. ఇలా జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎంప్లాయి ఫ్రెండ్లీ

రెండువేల పంతొమ్మిదిలో అధికారం చేపట్టాక ముఖ్యమంత్రితొలిసారి సచివాలయ సందర్శన సందర్భాన తమది'ఎంప్లాయి ఫ్రెండ్లీ' ప్రభుత్వమని ప్రకటించారు. అయితే పోనుపోను ఉద్యోగుల ఎడల సర్కారు ధోరణి 'స్నేహపూర్వకం'నుంచిదూరం జరిగిందనడానికి మూడున్నరేళ్లలో ఎన్నో ఉదంతాలు కనిపిస్తున్నాయి. నెలలో మూడవ వారంలో కూడా అందరికీ జీతాలు, పింఛన్లు పడే పరిస్థితి లేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ సిబ్బందికి చాలా విభాగాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించమన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నట్లు అవగతం అవుతుంది. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని చెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

**అన్నదాతలకు** రైతుబంధు, బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలోఆదర్శంగా నిలుస్తోంది. బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ ప్రగతికి సిఎంకెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈరైతుబంధును కౌలురైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం. వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి, కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నాపెట్టుబడి సాయానికి నోచుకోవడంలేదు. సామాన్య, పెద్ద రైతులు మాత్రం కేవలం పెట్టుబడితో మాత్రమే వ్యవసాయం చేస్తూ వేలల్లో బంధుసొమ్ము పొందుతున్నారు. ఎనిమిది ఎకరాలకుపైగా భూమి ఉన్న వారిని రైతుబంధు నుంచి పూర్తిగా తొలగించాలి. వాళ్లస్థానంలో కౌలు రైతులను నూతనంగా చేర్చి పథకం వర్తింపచేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పాల ధరలు తగ్గేదెలా?

**అమూల్** రాకతో రాష్ట్రానికి మేలు జరిగినట్లు మంత్రి విశ్లేషణ హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రాల్లో సహకార డైరీలకు ప్రభుత్వం తోడ్పాటు అందించవల్సిందిపోయి పరాయి రాష్ట్రానికి చెందిన అమూల్‌కు రాష్ట్రసహకార డైరీలఆస్తులు అప్పచెప్పడం దుర్మార్గం. పాడి రైతులకు చేసిన వాగ్దానం విస్మరించి అమూల్ రాకతో రైతులకు లాభం చేకూరినట్లు తప్పుడు వాదన చేయడం సిగ్గుచేటు. అటు వినియోగదారులకు కూడా ఒనగూరిన ప్రయోజనం శూన్యం. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో పాల ధరలు ముప్పైశాతంపెరిగాయి. ప్రభుత్వ యాంత్రాంగంఅంతా అమూల్ సేవలో తరించడం, పాలకులు సమర్థించుకోవడం సిగ్గుచేటు. ఇంతవరకు రాష్ట్రంలో అమూల్ పెట్టుబడి చిల్లిగవ్వలేదు. అయిదు వందల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందని మంత్రి అబద్దాలు చెప్పడం తగదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వీరిలో మార్పు రాదా!

కాంగ్రెస్‌పార్టీలో సీనియర్లుగా చెలామణి అవుతున్న నాయకులు చాలా మంది ఉన్నారు. వీరి నాయకత్వంలోనే 2014, 2018 ఎన్నికలను ఎదుర్కొంది కాంగ్రెస్‌పార్టీ. రెండు సార్లూ పార్టీతో పాటుపోటీ చేసిన సీనియర్లూ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన కొన్ని ఎన్నికల్లోను పార్టీఓడిపోయింది. ఏ ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించలేకపోయిన సీనియర్ నాయకులు 2023 ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయే పరిస్థితులను సృష్టిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతన్నలకు గిట్టుబాటు ధర లభించేనా?

*ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు.*

**నరేందర్ రాచమల్ల**

వ్యవసాయం చరిత్ర మానవ చరిత్రలోనే అతిపెద్ద అంశం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి ఒక కీలకమైన అంశం కూడా. మన భారతదేశం వ్యవసాయాధారిత దేశం. భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయం లేకపోతే మానవ మనుగడ లేనేలేదు. అయితే గత చరిత్రను ఆధారంగా చేసుకొని, మన పూర్వీకుల అనుభవాలను నెమరవేసుకుంటూ ఆనందంగా జీవితం గడపడానికి ఉత్సవాలను చేసుకోవడం పరంపరగా కొనసాగుతూవస్తోంది. మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకునేందుకే ఈ పండగలు జరుపుకుంటాం. సాధారణంగా ఏదైన ఒక దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు ప్రత్యేకంగా వాళ్ల కోసం ఆలోచించి మన బాధ్యతను గుర్తు చేసుకోవడం పరిపాటి. నేల తల్లిని నమ్ముకొని పలు రకాల ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ ఆరుగాలం శ్రమించి పంటలు పడించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే రైతులందరికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాల్సిన సందర్భం. ఎందుకంటే రైతులే దేశ సంపదకు వెన్నెముక కాబట్టి. మనదేశ జనాభాలో 50 శాతం పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఒకానొక సమయంలో ఇంతటి కీలకమైన వ్యవసాయరంగం సంక్షోభంలో ఉండి వ్యవసాయం రైతన్నకు గిట్టుబాటు కాకపోవడం, రుతుపవన ఆధారిత దేశమైన మన భారతదేశంలో తొలిదశలో నిర్మించిన ప్రాజెక్టులు రైతులకు మేలు చేసినా నదులపై పెరిగిన ఆనకట్టలు, తగ్గిన నదీజలాల ప్రభావంతో రైతాంగం నీటి చుక్కలకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం, ఒకటి, రెండు సంవత్సరాలు వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురైతే రైతు కోలుకోని సందర్భం. ఆరుగాలం శ్రమించి పండించిన పంట సరిగా చేతికందక, అందిన పంటకు గిట్టుబాటు ధర లభించక, విద్యార్హతలు అంతగా లేని అమాయకత్వంతో నిండిన రైతులకు తమ డిమాండ్లను తెలియచెప్పే మార్గం కూడా తెలియని రైతన్నలను సంఘటిత పరిచి వారి తరపున నిలబడి జీవితకాలమంతా రైతు సమస్యలు, వ్యవసాయరంగ ఇబ్బందుల గురించి ఆలోచించి, రైతుల కోసం ప్రత్యేక ఉద్యమాలు నిర్మించి రైతుల మద్దతుతో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించి ఉత్తరప్రదేశ్‌లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగిన వ్యక్తి చౌదరి చరణ్‌సింగ్. 1977లో జనతాపార్టీ విజయంలో చరణ్‌సింగ్ పాత్ర చాలాకీలకం. దేశానికి ఉప ప్రధానిగా, ఆ తరువాత ఆరు నెలలపాటు ప్రధానిగా పనిచేసిన వీరు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒకే ఒక బడ్జెట్. కాగా అది రైతుల కలల బడ్జెట్‌గా నిలిచిపోయింది. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అది. మన దేశంలో రైతులకు కూడా ఒక ప్రత్యేక దినోత్సవం కావాలనుకున్నప్పుడు చౌదరి చరణ్‌సింగ్ అందుకు తగిన వ్యక్తి అని అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 23 కిసాన్ దివస్‌గా జరుపుకుంటున్నాం. చరణ్‌సింగ్ 1987 మే 29న మరణించగా ఆయన సమాధికి 'కిసాన్ ఘాట్' అని నామకరణం గావించారు. దేశ సామాజిక, ఆర్థిక, అభివృద్ధిలో రైతులు పోషిస్తున్న పాత్ర గురించి ప్రజలందరికి తెలియచేయడమే రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. రైతులకు వ్యవసాయంపై అవగాహన పెంచడం వ్యవసాయరంగంలో వస్తున్న నూతన విధానాలను



జాతీయ రైతు దినోత్సవం

తెలియచేయడం, తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పత్తిని సాధించేందుకు రూపొందించిన వైజ్ఞానిక వ్యవసాయం గురించి ప్రచారం చేయడం ముఖ్యమైన లక్ష్యంగా రైతులకు విస్తృత సేవలను అందించాల్సిన అవసరం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసే విధానం, వాటిని మార్కెటింగ్ చేసుకునే మెరుగైన మార్గాల మీద రైతులకు అవగాహన పెంపొందించడంతోపాటుగా సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను కూడా తెలియచేయాల్సిన అవసరం ఉంది. హరిత విప్లవం వలన వ్యవసాయ ఉత్పత్తి పెరిగినప్పటికీ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గిపోయి వ్యవసాయానికి పెట్టుబడులు భారమైపోవడం, రుతుపవనాలు గతి తప్పడం, ప్రకృతిలో తరచుగా సంభవిస్తుండే తుఫానులు, వర్షాభావ పరిస్థితులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం, సహజ ఎరువులను వదిలి రసాయన ఎరువుల వినియోగానికి ప్రాముఖ్యతను ఇవ్వడంతో వ్యవసాయం గాడి తప్పినట్లయింది. మళ్లీ గాడిలో పడాలంటే వ్యవసాయరంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించి వాటిని మన రైతులకు అవసరమయ్యే విధంగా అమలు చేసే పథకాలకు రూపకల్పన చేయాల్సి ఉంది. ఇటువంటి అవసరాలను ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలు, అధికార యంత్రాంగానికి గుర్తు చేసేందుకు రైతన్నల సేవలకు పునరంకితం అయ్యేందుకు ఈ రైతుల దినోత్సవం ఉపయోగపడుతుంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, నిలువ చేసే విధానం, పంటను మార్కెటింగ్ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలపై ఉంది. సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను తెలియచేస్తూ రైతులందరూ ఒక వేదిక మీదికివచ్చి తన సమస్యలను చర్చించుకొని తమ డిమాండ్లను తెలియచేయడానికి ఇది ఒక అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయఉత్పత్తిలో మన భారతదేశం తొలి ఐదుస్థానాల్లో ఉంటుంది. వ్యవసాయం దానితోపాటు ముడిపడి ఉన్న చేపలపెంపకం, అడవుల పెంపకంవంటివి కలిపి భారతదేశ జిడిపి 16.6శాతం అందిస్తున్నాయి. పనిచేసే వయసులో ఉన్నవారిలో 60శాతం వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. అయినా క్రమంగా దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పాత్ర తగ్గుతూ ఉంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు. చైనా అమెరికాలో కంటే మనదేశంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండే భూమి ఉంది. రైతుల సంక్షేమం విషయంలో మాత్రం ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు మనదేశం వెనుకబడి ఉండకుండా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను చట్టబద్ధతతో అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. ఇప్పటికి మనదేశంలో 23రకాల పంటలకే కనీసమద్దతు ధర లభిస్తోంది. అలా కాకుండా దేశంలో పండించే ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించి మన ప్రభుత్వాలు రైతన్నకు భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ●

# ఇంకా జ్ఞానోదయం కాని పాకిస్థాన్!

**కనుమ ఎల్లారెడ్డి**

పాకిస్థాన్‌కు భారత్‌తో పోరు సల్పాలని చాలా ఉబలాటంగా ఉన్నట్లు ఉంది. ఇప్పటికే భారత్‌తో పలు మార్లు చావు దెబ్బతిన్నా పాక్‌కు జ్ఞానోదయం కాలేదు. ఉగ్రదేశమని పలు దేశాలు నిందిస్తున్నా అవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు భారత్‌పై ఆవాకు చెవాకులు పెడుతోంది. ఇటీవలే భారత ప్రధాని పై పాక్ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో జర్దారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి తగ్గట్టుగా ఆ దేశ మంత్రి హాజియా మారి భారత్‌తో అణు యుద్ధానికి సిద్ధమని భారత్ అందుకు సిద్ధంగా ఉండాలని ఓపనికి మాలిన హెచ్చరికచేసింది. అసలు పాక్‌కు బుద్ధి, జ్ఞానం ఉందా! అనిపిస్తోంది. అణు యుద్ధం అంటే పాక్ ఏమనుకుంటుందో అర్థం కావడం లేదు. యుద్ధం అంటే అది పసిపిల్లలు ఆడుకునే ఆట అనుకుంటున్నారు కాబోలు. భారత్‌తో యుద్ధానికి అంత ఉబలాటమే ఉంటే రండి తేల్చుకుందాం అనే ధోరణిలో భారత్ కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. అణుయుద్ధం సంభవిస్తే భూమి మీద ఏ జీవరాశి మనుగడ సాధించలేదు. ప్రస్తుత యుగం యుద్ధాలది కాదు. శాంతికి బాటలు వేయాలి. శాంతితో దేశాలు ముందుకు నడవాలి. శాంతితో లక్ష్యం సాధించాలి అనే మిషతో భారత్ ఉంది. భారత్ ఎప్పుడూ పాక్ మాదిరి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడదు. భారత్ చేతిలో చావుదెబ్బలు తిన్నా పాక్‌కు బుద్ధివచ్చినట్లు లేదు. వారు చేసిన వ్యాఖ్యలు మతి భ్రమించేవిగా ఉన్నాయి. భారత ప్రధానిని కసాయి అని సంబోధించడం సహించరానిది. ఒక దేశ ప్రధానిని అలా అనటం పాక్‌కు తగదు. దీనిపై వారిరువురు క్షమాపణలు చెప్పాల్సిందే. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచం ప్రమాదంలో పడింది. ఒకవైపు కొవిడ్‌తో యుద్ధం చేసి, ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణం పాక్ అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం సబబుగా లేదు. భారత్ ప్రధానిని ఒసామా బిన్‌లాడెన్‌తో పోల్చి వ్యాఖ్యలు చేయడం భారతీయులకు ఆగ్రహం తెప్పించింది. లాడెన్‌కు పాక్



ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా! దానికి పాక్ భారీ మూల్యమే చెల్లించుకుందని జైశంకర్ వ్యాఖ్యానిస్తే, భారత్‌తో యుద్ధానికి మేము ఎల్లవేళలా సిద్ధమేనని భుట్టో, హాజియా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని ధీటుగా పాక్ ఎదుర్కొంటుందని హాజియా పేర్కొనడం చూస్తే భారత్ అందించే శాంతి పాక్‌కు చేదుగా అనిపించిదేమో! ఇప్పటికిప్పుడు పాక్, భారత్ యుద్ధం వస్తే విశ్వం చిత్రమే మారిపోతుంది. ఎందుకంటే రెండు దేశాలకు భయంకరమైన అణు బాంబులు ఉన్నాయి. ఇకవేళ అణుయుద్ధమే జరిగితే ఇరుదేశాలకు నష్టమే. మాకు చైనా, ఉత్తరకొరియా అండ ఉంటుంది అని పాక్ నమ్ముతోంది. ఆ దేశాల నుంచి భారీ ఆయుధాలు, మందుగుండు సామాగ్రి పాక్‌కు చేరవచ్చు. ఇక్కడ ఏ మాత్రం భయం, ఆందోళన చెందనవసరం లేదు. పాక్‌కు తగిన శాస్తి జరుగుతుంది. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై పాక్ తెస్తున్న కశ్మీరు అంశం భారత్ తీవ్రంగా నిరసించింది. కశ్మీర్ విషయం చర్చల ద్వారానే సాధ్యం. అణు యుద్ధాలతో కాదు. అసలు అణు యుద్ధమే ఓ భయంకరమైన రూపం. మరి ఏమి ఆశించి భుట్టో, హాజియా ఈ ప్రకటన చేశారో అర్థం కావడం లేదు. ప్రపంచం ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఎంతో నష్టపోయింది. ఇదిలా ఉంటే దక్షిణ ఆసియాలో ఉన్న రెండు పొరుగుదేశాలు. యుద్ధానికి కాలుదువ్వుతున్న సమయం. పాక్ రెచ్చగొట్టే సమయం మంచిదికాదు. ఈసారి యుద్ధమే వస్తే భారత్, పాక్‌ను నామరూపాలు లేకుండా చేస్తుంది. పాక్ చేసే వితండవాదం అలా ఉంది మరి, రెచ్చగొట్టే ధోరణులతో పాక్ మాట్లాడుతోంది. భారత్ ఎంత సంయమనం పాటిస్తున్నా పాక్ అది అలుసుగా చేసుకుని రెచ్చిపోతోంది. అనవసరమైన సొల్లు మాటలు మాట్లాడక, దేశాల మధ్య ఐక్యతా, సహకారం, అభివృద్ధి గురించి మాట్లాడితే మేలు. దానికి భారత్ సహాయ సహకారాలు అందిస్తుంది. విశ్వయవనికలో 'శాంతి దేశమని ఏ దేశానికి లేని పేరు భారత్ సొంతం' ఇప్పటికైనా కళ్లు తెరచి మాట్లాడండి. యుద్ధం అంటే ఆట కాదు. అది దేశాలను తొక్కేస్తుంది. పౌరుల చీదరింపులకు గురిస్తుంది. ●

# బహుముఖ ప్రజ్ఞాశాలి మన పివి



రమాప్రసాద్ ఆదిభట్ల

రాజకీయ వ్యవస్థల కంటే దేశం పెద్దదని నమ్మే దేశభక్తి గల రాజ నీతిజ్ఞుడు పి.వి నరసింహారావు అని కొనియాడేరు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కాలం. భారత అణు కార్యక్రమానికి నిజమైన పితామహుడు పి.వి. 'ఢిల్లీకి ప్రభువైనా తల్లికి బిడ్డే' ఈ వాక్యం వినగానే టక్కున మాజీ ప్రధాని పివి గుర్తొస్తారు. ఈ వాక్యంలో పివి ముద్ర కనిపిస్తుంది. నిండైన వ్యక్తిత్వం, ఔచిత్యం, వృత్తిధర్మం పట్ల ఆయనకున్న నిబద్ధత, భాష మీద పట్టు, విలువల పట్ల ఉండే అభినివేశం, నమ్రత, మాటకారితనం, స్వచ్ఛమైన నిజాయితీ వగైరా గొప్ప లక్షణాలన్నీ పివిలో నిబిడీకృతమై ఉన్నాయి. పాములపర్తి వెంకట నరసింహారావు బహుభాషా కోవిదులు. రాజకీయ దురంధరుడు. స్వామిభక్తి పరాయణులు. తొణకని బెణకని లోతు మనిషి, స్థితప్రజ్ఞతకు మరో పేరు. నిరాడంబరుడు. నిగర్వి. తన బలాలు బలహీనతలు తెలిసిన మేధావి. తనకంటూ ఓ వర్గం లేకపోయినా, ఆ బలహీనతనే బలంగా చేసుకున్న నేత. వివాదరహితుడు. అధిష్టానం ఏ బాధ్యతను అప్పగిస్తే ఆ బాధ్యతను సమర్థవంతంగా చేసి చూపిన ప్రతిభాశీలి. అందుకే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇద్దరూ ఆయనకు అంతటి విలువను, గౌరవాన్ని ప్రాముఖ్యతను ఇచ్చేరు. 1991లో రాజీవ్ గాంధీ ఎన్నికల ప్రచారానికి హైదరాబాద్ వచ్చినప్పుడు పివి సాబ్‌ని రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో చూడాలనేది నా కోరిక అని, పివి గారి పెద్ద అబ్బాయి రంగారావుతో, రాజీవ్ ఏకాంతంగా అన్నారని, అప్పటిలో పత్రికలలో వార్తలొచ్చాయి. పివి గారికి అధిష్టానం దగ్గర ఉన్న స్థాయికి, గౌరవానికి నిదర్శనంగా దీనిని చెప్పుకోవచ్చు. ఇందిరా రాజీవుల మరణాంతరం ఇటు కాంగ్రెస్ పార్టీ, అటుప్రభుత్వ బాధ్యతలను రెండింటినీ, సమర్థవంతంగా నిర్వహించడంలో, నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆయన నాయకత్వ పటిమ కనిపిస్తుంది. ఆయన సమర్థతకు ఉన్న మరో కోణం ద్యోతకమవుతుంది. వ్యూహాలు ఎత్తుగడలు వేయడంలో బహు నేర్పరి పివి. అందుకే అపర చాణక్యుడు అని అనేవారు పివిని. మైనార్టీ ప్రభుత్వాన్ని కూడా ఐదేళ్ల సమర్థవంతంగా నడిపిన ప్రతిభావంతుడు. దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థను సంస్కరణల పథంతో గాడినపెట్టి, భారత్‌ను అభివృద్ధిపథంలో నిలపడంలో పివిని చారిత్రక విజయుడుగా చెప్పవచ్చు. ఈవిషయంలో దేశ ప్రజలందరం పివి గారికి ఎంతో రుణపడి ఉన్నాం. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఓ సభలో తన 'వేయి పడగలు'ను హిందీలో అనువాదం చేసేందుకు చాలామంది అడుగుతున్నారని, అనువాదం చేసేందుకు అవసరమైన అన్ని సామర్థ్యాలు ఒక్క పివి మహాశయునికే ఉన్నాయని, అందుకే నేను నిరీక్షిస్తూ ఉన్నాననీ చెప్పేరు. విశ్వనాథవారు పివిని అంత గొప్పగా ప్రశంసించేరంటే



నేడు పివి నరసింహారావు వర్ధంతి

పివి సమర్థతను వేరే చెప్ప క్కర్లేదు. తర్వాతి కాలంలో'సహస్ర ఫణ్' పేరిట 'వేయి పడగలు'ని హిందీలో ధీటుగా పివి అనువదించేరు. విశ్వనాథ పివి మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాలేదని ఆ అనువాదం చదివిన అందరికీతెలిసే విషయమే. అంతటి రచనా ప్రావీణ్యం, హిందీ భాషమీద పివి కున్న పట్టు అర్థంఅవుతుంది. దటీజ్ పివి. ప్రముఖ కవయిత్రి'జయప్రభ' కవిత్వాన్ని ఏ మాత్రం బిగి, వాడి తగ్గకుండా, ఆంగ్లంలోకి అనువదించేరు పివి. ఒసారి తెలుగుభాష చచ్చిపోకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి?అనే ఓ భాషాభిమాని ఆవేదనకు 'మనం ఏదో చేయాల్సి నంతటి బలహీనమైనది కాదు తెలుగుభాష. దానంతట అదే బతికి బట్టకట్టగలిగే ఛావ తెలుగు భాషకు ఉంది అన్నారు పివి. మరో సందర్భంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో ఓ ఆరడుగుల అందమైన ఆకారం బేగంపేటలో విమానం దిగు తూనే చిరునవ్వుతో చేయి ఊపగానే ఓట్లు జలజలా రాలే రోజులు పోయేయి' అంటూ రాజీవ్ లాంటి ప్రజాకర్షక చరిష్మా గలవారు లేరని పరోక్షంగా చెప్పేరు పివి. ఇప్పుడు మనం పనులు చేసి సత్తా చూపాల్సిందే అనే చేదు నిజాన్ని, చాలా అందంగా చెప్పిన ఘనత పివిది. ప్రజలను మాటలతో ఊపి, ఉద్రూతలూగించే ఉపన్యాసకులు కారు పివి. విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా సూటిగా చెప్పుతారు. ఓసారి రాయలసీమలో ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ శీతాకాలంలో చలి దంచి కొడుతుంటుంది. రాత్రి పడుకుని దుప్పటి కప్పుకుంటారు. తలమీద కప్పుకుంటే కాళ్లు చలిలో ఉండిపోతాయి. కాళ్లకు బాగా కప్పుకుంటే చలిలో తల ఉండిపోతుంది. అప్పుడు నువ్వు ఏం చేస్తావు?దుప్పటి చాలని భాగాన్ని, పక్కనున్న తుండు గుడ్డతో కప్పుకుంటావు అవునా?మనం తెస్తున్న, మనం చేస్తున్న అప్పులు కూడా అలాం టివే. మన అవసరం తీర్చుకోవడానికి నువ్వు వాడే తుండు గుడ్డ లాంటివే. సరళంగా అతి క్లిష్టమైన ఆర్థిక విషయాలను కూడా వారిజీవితాలలో వాళ్లఅనుభవించే ఉదాహరణలతో గ్రామీణ ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిన చెప్పేరు పివి. అంతేకాకుండా నువ్వు వెళ్లబోయే తోవ, బలమైన బండలతో వెళ్లేందుకు కష్టంగాఉందనుకో. ఏం చేస్తావు? కొన్ని సులువైన పద్ధతులను ఆచరించి తోవను సరి చేసుకుంటావు అవునా? ఇప్పుడు మనం చేసిన ఆర్థిక సరళీకరణ సంస్కరణలు కూడా అంతే. అని చెప్పడం ఒక్క పివికే సాధ్య మేమో!ఆధునిక టెక్నాలజీని స్వాగతించే హృదయం పివిది. 17 భాషలలో ప్రావీణ్యంతోపాటు, ఆ రోజులలోనే కోబాల్, బేసిక్, యునీక్స్ లాంటి కంప్యూటర్ మెషీన్ లాంగ్వేజ్‌లలో ప్రావీణ్యం ఉండే పాతతరం నేత బహుశా పివి ఒక్కరేనేమో! కంప్యూటర్ వాడకంలో ముందంజలోఉంటూనే, తనని తాను కంప్యూటర్ ఒల్డుమెన్‌గా చెప్పుకుని సంబరపడేవారు పివి. చరమాంకంలో కోర్టు కేసులనే కారు మేఘాలలో చిక్కుకున్నా అన్ని కేసుల్లోను నిష్కళంకితులుగా పివి బయటపడ్డారు. అపురూపమైన సేవలెన్నిటినో కాంగ్రెసు పార్టీకి చేసిన పివిని కాంగ్రెస్ ఆయన కష్టకాలంలో నిర్లక్ష్యం చేయడం నిజంగా శోచనీయం. అలాగే అధికార పార్టీ సభ్యులకే సాధారణంగా కేటాయించే కేబినెట్ హోదా కలిగిన 'లేబర్ స్టాండర్స్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్' ఛైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని నియమించేరు పివి. నిజానికి ప్రతిపక్ష పార్టీ సభ్యుడికి కేబినెట్ హోదా పదవిని కట్టబెట్టిన ఏకైక ఉదాహరణ ఇదొక్కటే. దటీజ్ పివి నరసింహారావు. అంతేకాకుండా భారతదేశ ఉత్తమ ప్రధానులలో పివి కూడా ఒకరని ఢంకాపథంగా చెప్పొచ్చు. ●

23-12Pg5:Layout 1 12/23/22 12:12 AM Page 1



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి వైరస్

## 65.98 కోట్లకు పెరిగిన బాధితులు

## 66.78 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, డిసెంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా విజృంభిస్తున్నట్లు ఆధారాలు ఎక్కువకనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గురువారం నాటికి 65.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.78 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.75 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.75 లక్షలమంది చనిపోయారు. మరో 9342 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.45 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.07 లక్షలమందిచనిపోయారు. మరో 10,017 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.04కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.03లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,321 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,689 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశా ల్లో మొత్తం 1.34 కోట్లమందికి పైగా బాధితులుంటే వారిలో 23,012 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,62,753 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తూ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.

# చైనాతో వాణిజ్య యుద్ధం





## మనకే నష్టం

## పనగారియా

వల్ల మనకే నష్టమని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. ఈ తరుణంలో అలాంటి నిర్ణయం తీసుకుంటే భారత ఆర్థిక వృద్ధి పణంగా పెట్టినట్లే అవుతుందని హెచ్చరించారు. దానికి బదులుగా భారత్ ఐరోపా సమాఖ్య, యుకేతో స్వేచ్ఛావాణిజ్య యుద్ధం అంటే మనం మన ఆర్థిక వృద్ధిని త్యాగ చేసినట్లే. ఆర్థికపరంగా చూస్తే అలాంటి నిర్ణయం పూర్తిగా అవివేకమైన చర్య. సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రతీకారంగా చైనాను వాణిజ్యపరమైన ఆంక్షలతో శిక్షించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తే ఆ దేశం ఊరికే కూర్చోదు. అమెరికా వంటి అగ్రదేశాలు ఆంక్షలు విధించినప్పుడు దాని స్పందన ఎలా ఉంటుందో ప్రపంచానికి చాటిచెప్పింది. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ఐరోపా సమాఖ్య భారీ మూల్యమే చెల్లించు కుంటోంది అని పనగరియా అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట డిసెంబరు 9న భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణ తలెత్తిన విషయం విదితమే. ఈ ఘటనలో భారత సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. గతంలో గల్వాన్ లోయలోనూ ఈ తరహా ఘటన జరిగిన విషయం విదితమే. అప్పుడు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబంధాల్ని వదులు కోవాలని, ఆ దేశ ఉత్పత్తుల్ని నిషేధించాలన్న డిమాండ్ పలు వర్గాల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో పనగరియా వివరించారు. ఇరు దేశాలు వాణిజ్య యుద్ధానికి దిగితే నష్టం భారత్‌కే అధికంగా ఉంటుందని పనగరియా అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థ 17 లక్షల కోట్ల డాలర్లనీ, అదే భారత ఆర్థిక వ్యవస్థ మూడు లక్షల కోట్ల డాలర్లని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో చైనాపై భారత్ విధించే ఆంక్షల కంటే భారత్‌పై చైనా విధించే ఆంక్షల ప్రభావమే తీవ్రంగా ఉంటుందని తెలిపారు. పైగా అమెరికా వంటి పెద్ద దేశమే, చైనా, రష్యాపై విధించిన ఆంక్షల నుంచి పెద్దగా ఫలితం పొందలేదని పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్-అక్టోబర్ మధ్య చైనాతో భారత వాణిజ్య లోటు 51.5 బిలియన్ డాలర్లు. ఎగుమతులు 60.27 బిలియన్ డాలర్లు. దీనిపై వివరణ ఇస్తూ, భారత్ దిగుమతి చేసుకునే చాలా వస్తువుల్ని చైనాయే అత్యంత తక్కువ ధరకు ఇస్తోందని పనగరియా అన్నారు. అదే భారత్ ఎగుమతులకు మాత్రం చైనా సరైన ధరను ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీంతో ఆయా వస్తువులను అమెరికా వంటి ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశాలకు సరఫరా చేస్తున్నామన్నారు. అయితే చైనాతో వాణిజ్య లోటు, అమెరికాతో మిగులు వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 185, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,515

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,432 మంది కోలుకోగా 3402మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,681కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,398కి చేరగా,79,87,851 మంది వరకు కోలుకున్నారు. 1,48,412 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,819కి చేరింది. అందులో 67,54,841మంది కోలుకున్నారు. 71,540 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,727కి చేరింది. అందులో 40,30, 157మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,328చేరువైనారు.

# భారత్ టెక్కీలు, నర్సులకు ఫిన్‌ల్యాండ్ రెడ్‌కార్పెట్



హెల్సింకి, డిసెంబరు 22: అభివృద్ధిచెందిన దేశం అయినా ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు కార్మికశక్తి కొరత ఎక్కువ ఎదురవుతోంది. దీనికోసం భారత్‌లోని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కార్మికులు, నర్సులను అత్యధికంగా నియమించుకునేందుకు సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఫిన్‌లాండ్ ఉపాధి కల్పనశాఖ మంత్రి తూలా హాతైనెన్ భారత విదేశాంగశాఖతో వలస విధానంపై ఒప్పందంచేసుకుంది. 2030నాటికి విదేశీ విద్యార్థుల సంఖ్యను కూడా మూడురెట్లుపెంచుకునేందుకు యోచిస్తోంది. ఫిన్‌ల్యాండ్ ఆర్థిక వ్యవహారాల మంత్రి సమాచారం మేరకు కార్మికులు, సాంకేతిక వర్కర్లు, నర్సులను అత్యధికంగా తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. టెక్నాలజి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐసిటి)రంగంలోని వారికోసమే ఎక్కువ ఎదురుచూస్తోంది. వీరితోపాటు నర్సులను కూడా ఎక్కువశాతం తీసుకునేందుకు నిర్ణయించింది. భారత్‌లో ఇలాంటి మేధోసంపతి ఉన్న వర్కర్లు, కార్మికులు అత్యధికంగా ఉన్నారని అలాంటివారే ఫిన్‌లాండ్‌కు అవసరమని, వృత్తినిపుణులు, నైపుణ్యం ఉన్న సిబ్బంది మాకు ఎంతో అవసరం అని భారత్‌లో ఎక్కువశాతం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఫిన్‌ల్యాండ్ స్వర్గధామంగా మారుతున్నదని ఆమంత్రి హాతైనెన్ పేర్కొన్నారు. ఈమేరకు భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి వి మురళీదరన్‌తో కలిసి జాయింట్ డిక్లరేషన్ ఇచ్చారు. అయితే వారికి పౌరసత్వంపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. భారత్‌ఋంచి వచ్చే మేధావులు, వృత్తినిపుణులు ఫిన్‌ల్యాండ్‌కు వస్తే ఇరుపక్షాలకుమేలు జరుగుతుందని, వారికి నేర్చుకోవడం, చదువుకోవడం సంపాదించుకోవడం కూడా వీలవుతుందని అన్నారు. కార్మిక కొరతతో ఫిన్‌ల్యాండ్ ప్రభుత్వం ఇమ్మిగ్రెంట్ వర్క్ వీసాలను రెట్టింపుచేసింది. ప్రస్తుతం 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఫిన్‌ల్యాండ్‌లో 2.5 మిలియన్లమ ంది మాత్రమే ఉపాధిరంగంలో ఉన్నారు. అంతేకాకుండా రిటైర్‌మెంట్ వయసు కూడాపెరుగుతోంది. ఫిన్‌ల్యాండ్‌లోని 70శాతం కంపెనీలు ఇపుడు నిపుణులైన కార్మికుల కొరతతో ఉన్నాయి. ప్రభుత్వం ఆర్‌అండ్‌డివిబాగంలో దేశ జిడిపిలో నాలుగుశాతం వ్యయం చేయాలని నిర్ణయించింది. దీనివల్ల డేకేర్; విద్యా, హెల్త్‌కేర్ రంగాల్లోను ఎక్కువ ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా వారికి స్థానిక భాషల్లో బోధన కూడా ఉంటుంది. అలాగే పర్యాటకం, హాస్టళ్లు, రెస్టారెంట్ల రంగంలోకూడా నిపుణులైన సిబ్బంది అవసరమని ఆర్థిక వ్యవహారాలు ఉపాధి కల్పనమంత్రి హాతైనెన్ వెల్లడించారు.

ప్రస్తుతం ఫిన్‌ల్యాండ్‌లో 1500 మంది విద్యార్థులు, 15వేలమందికిపైగా భారతీయులు నివసిస్తున్నారు. ప్రభుత్వం ఈ వలస సిబ్బందిని 2030 నాటికి మూడురెట్లు పెంచుకోవాలని లక్ష్యంగా విధించినట్లు ఫిన్‌లాండ్‌మంత్రి తెలిపారు.



## రాజస్థాన్‌లో బిజెపి 'జన్ ఆక్రోశ్‌యాత్ర' తాత్కాలిక నిలిపివేత

### కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా రాజస్థాన్‌లో 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి నిలిపేసిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ గురువారం చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్‌లో వచ్చే యేడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 1న రైతులు, ప్రభుత్వ సంబంధ సమస్యలపై అశోక్ గెహ్లాట్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకుగాను 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రారంభించారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా రాజస్థాన్‌లో నిర్వహిస్తున్న 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి తాత్కాలికంగా ఆపేసిందని అరుణ్‌సింగ్ అన్నారు. తమ పార్టీకి రాజకీయాల కన్నా ప్రజల బాగోగులే ముఖ్యమని, తమకు కూడా ప్రజల భద్రత, వారి ఆరోగ్యమే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ చేస్తున్న భారత్ జోడో యాత్ర ఉదయం, సాయంత్రం వేళల్లో సాగించే నడక వంటిదని, అంతేకాకుండా ఆ పార్టీ రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అరుణ్‌సింగ్ విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయానికి వస్తే అది ఓ ఫ్లాప్ షో అని ఆయన అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చేసే నడక వంటిదే తప్ప మరేమి కాదని, కాంగ్రెస్ పార్టీ తమ చిల్లర మల్లర రాజకీయాల కోసం ప్రజానీకం జీవితాల్లో ఆడుకోవద్దని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతుండటంపై కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉండటంతోపాటు ప్రజలు మాస్కులు ధరించేలా వారి చైతన్యవంతం చేయాలి ్ందిగా కేంద్ర ఆరోగ్యమంత్రి మన్‌సుఖ్‌మాండవీయ రాష్ట్రాలను కోరారు. ముఖ్యమంత్రి త్వరలో రానున్న కొత్త సంవత్సర వేడుకలు, పర్వదినాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు మాస్కులు ధరించడం, చేతులను శానిటైజర్లతో శుభ్రపరుచు కుంటూ ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ నిరంతరం కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా దాని ప్రభావం వాస్తవంగా ప్రతి దేశంపైనా ఉంటుంని కేంద్రమంత్రి లోక్‌సభలో ఓ ప్రకటన చేశారు.

ఇదిలా ఉండగా ప్రపంచవ్యాప్తగా రోజుకు 5.87 లక్షల మంది కరోనా బారిన పడుతుండగా దేశంలో సరాసరి రోజుకు 153 కొత్త కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర ఆర్యోమంత్రి మన్‌సుఖ్

## ఫిజీ దీవుల్లో రాజకీయ అస్థిరత

## తిరుగుబాటు సమాచారంతో మిలిటరీ ప్రవేశం

**సువా(ఫిజీ),డిసెంబరు 22:** ఫిజీ దీవుల్లో రాజకీయ అశాంతిపెరుగుతోంది. మరో తిరుగు బాటుకు యత్నాలు జరుగు తున్నా యన్న సమాచారంతో దేశంలో శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేసేందుకు మిలిటరీని పిలిపించారు. 16 ఏళ్లపాటు ఏకఛ్చత్రాధిపత్యంగా ఏలిన నాయకుడిని తొలగించేందుకు జరిగిన ఎన్నికల్లో సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతున్న నేపథ్యంలో మరోసారి రాజకీయ అశాంతి పెరిగింది. ప్రధాని ఫ్రాంక్ బైనిమరామాకు విధేయులుగా ఉన్న ఆర్మీ కమాండర్లు కొందరు అతివాదులు తిరుగుబాటు చేయవచ్చున్న నిఘా సమా చారం అదిందని, దీనివల్ల ప్రజల్లో అశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పారు. పోలీస్ కమిషనర్ సితివేణి ్వలిహో మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో నిర్ణయం జరిగిందని, ప్రధానిమైనిమరామా మిలిటరీ కమాండర్లతో జరిగిన సమావేశం అనంతరం భద్రతకోసం మిలిటరీని మొహరిస్తున్నట్లు తెలిపారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో బైనిమరామా అధికారంలోకి వచ్చారు. రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకూ అధికారంలోకొనసాగారు.



అయితే ఈనెల 14వ తేదీ ఎన్నికల్లో ప్రతిపక్షం కూటమి దీర్ఘకాలిక ప్రత్యర్థి సితివేణి రబూకా పార్లమెంటులో మెజార్టీ స్థానాలు గెలుచు కున్నారు. దీనితో ఫిజీ ప్రజలు దీర్ఘకాలంగా కొనసాగిన నియంతపాలన అంతం అవుతున్నదన్న ఆనందోత్సాహాలు వ్యక్తం చేసారు. అయితే ప్రస్తుత ప్రధాని ఓటమిని అంగీకరించడానికి తిర స్కరించారు. తనకు అనుకూలం అయిన అధ్యక్షుడు విలియమ్ కోటోనివేరే ఇంకా కొత్తప్రధానిని నామినేట్‌చేసేందుకు ప్రస్తుత ప్రధాని రాజీనామా అవసరం అయితే అందుకు బేనిమరామా తిరస్కరించడంతో ఇపుడు బాల్ అధ్యక్షుని కోర్టులో ఉంది. గడచిన 35 ఏళ్లుగా ఫిజిలో నాలుగుసార్లు తిరుగుబాటుజరిగింది. ఈ ఏడాది ఓటుతో ఇక మిలిటరీ ప్రమేయం ఉంటుందని అందరూ భావించారు. ఎన్నికల అనం తరం కొన్ని హింసాత్మక సంఘటనలు కూడా జరిగాయి. ఎక్కువగా ఇండోఫిజీ మైనార్టీ ప్రజలపైనే దాడులు జరుగుతున్నాయి. ఇందుకుకారణం వీరంతా కూడా బైనిమరామాకు మద్దతివ్వడమేనని తెలుస్తోంది. ఫిజీలోని మైనార్టీ గ్రూపులపై దాడులు పెరిగే అవకాశం ఉందన్న సమాచారం వచ్చిందని ఫిజీ కమిషనర్ క్విలిహో అంగీకరించారు. అదేపనిగా ఇండోఫిజీ మైనార్టీ జాతులపై దాడులుచేస్తుండటంతో మిలిటరీ ప్రవేశం అనివార్యం అయింది.



## చైనాలో భారీగా పెరుగుతున్న కేసులు

## ఉచితంగా ఔషధాలందిస్తున్న స్థానిక ప్రభుత్వాలు

**బీజింగ్, డిసెంబర్ 22:** చైనాలో కొవిడ్ 19 కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే 3,89,306 కేసులు నమోదయ్యాయి. కొవిడ్ పరీక్షలు తక్కువగా ఉన్న సమయంలోనే ఈ కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అక్కడి పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఉచితంగా జ్వరం మందులు పంపిణీ చేస్తున్నాయి. ఆ దేశంలోని కొన్ని నగరాల్లో కొవిడ్ వల్ల మరణించినవారి అంత్యక్రియల నిర్వహణకు సమయం పడుతోందని మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. అక్కడి పరిస్థితి చేజారిపోతోందని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆర్థిక రాజధాని షాంఘై నగరంలోని డేజి హాస్పిటల్ విచాట్ ఖాతాలో చేసిన ఓ పోస్టు వైరల్ అయింది. ఆ నగరంలోని 54 లక్షల 30 వేలమందికి కొవిడ్ సోకిందని, ఈ ఏడాది చివరినాటికి ఆ సంఖ్య కోటీ 25 లక్షలు దాటుతుందని అంచనా వేసింది. ఈ భయానక యుద్ధంలో షాంఘై మొత్తం కుప్పకూలుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది చైనాలో కొవిడ్ వల్ల 10 లక్షలకుపైగా మరణిస్తారని నిపుణులు అంచనా వేశారు. కరోనా వ్యాప్తి అధికం కావడంతో చైనాలో ఇప్పటికే ఔషధాల కొరత ఏర్పడింది. దాంతో, స్థానిక ప్రభుత్వాలే ఔషధాల పంపిణీ ప్రారంభించాయి. దక్షిణ చైనాలోని డాంగ్యూన్ నగరంలో దాదాపు లక్ష ఇబుప్రోఫెన్ మాత్రలను పంచిపెట్టారు. ఈ వారం అక్కడ ఉన్న 41 ప్రభుత్వరంగ ఔషధ దుకాణాల్లో కూడా వీటిని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. డిసెంబర్ 17 నుంచే వుహాన్ నగరంలో రోజుకు 30 లక్షల మాత్రలను ఆసుపత్రులు, ఔషధ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సనయా, దక్షిణ హైనాన్ ద్వీపం, ఝౌకో, షెంజన్, తదితర ప్రాంతాల్లో పలు రకాల ఔషధాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మరోవైపు చైనాలో ఉన్న తమ పౌరుల కోసం బయో ఎన్‌టెక్ ఎంఆర్‌ఎన్‌ఎ టీకాలను పంపిస్తున్నామని జర్మనీ తెలిపింది. ఇతర దేశాలకు చెందినవారు కూడా వీటిని తీసుకోవచ్చని పేర్కొంది.

## చైనా పరిస్థితి ఒక హెచ్చరిక

### కరోనాపై లోక్‌సభలో ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కరోనా పరిస్థితిపై లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాన్సుక్ మాండవియా కీలక ప్రటకన చేశారు. పొరుగుదేశం చైనాలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న వేరియంట్, మరణాలపైనా ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గురువారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. పొరుగు దేశం చైనాలో కేసుల పెరుగుదల, ప్రపంచానికి ఒక హెచ్చరికలాంటిది. అక్కడి కేసుల పెరుగుదల, మరణాలను చూస్తున్నాం. పరిస్థితి ముందు ముందు మరింత ఘోరంగా అక్కడ మారే అవకాశాలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మన దగ్గర రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ కచ్చితంగా వాడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ముఖ్యంగా కొత్త కరోనా వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రాష్ట్రాలు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని, కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ప్రపంచంలో చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. కాబట్టి ఈ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనాలో కరోనా కేసులు, పెరుగుతుండడం చూస్తున్నట్లు తెలిపారు. మహమ్మారి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆరోగ్య శాఖ అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉందని, గతంలో రాష్ట్రాలకు ఆర్థికంగానూ సహకరించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలో 220 కోట్ల వ్యాక్సిన్ షాట్స్ అందించినట్లు ఆయన ప్రకటించారు. పండుగలు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో కొవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రికాషనరీ డోసులు విషయంలో తగిన సూచనలు పాటించాలని కోరారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకులలో ఆర్‌టి-పిసిఆర్ టెస్టులు ప్రారంభించినట్లు చెప్పారు.

## కావాలనే కరోనా అంటించుకున్న చైనా లేడీ సింగర్

**బీజింగ్, డిసెంబర్ 22 :** కరోనా మరోసారి విజృంభిస్తుండటంతో ప్రపంచమంతా ఆందోళన చెందుతుండగా..జేన్ ఝాంగ్ అనే చైనా సింగర్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే కరోనా వైరస్‌ను అంటించుకున్నారు. త్వరలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో తాను పాల్గొనాల్సి ఉన్నదని, ఆ సమయంలో కరోనా వస్తే ఇబ్బంది అవుతుందని, అందుకే ముందస్తుగా వైరస్‌ను అంటించుకున్నానని ఆమె చెబుతున్నారు. ఈ విషయాన్ని జేన్ స్వయంగా వెల్లడించడం గమనార్హం. నూతన సంవత్సర



వేడుకల్లో ప్రదర్శన ఇచ్చే సమయానికి కరోనా బారిన పడ్తానేమోనని ఆందోళన చెందా..నాతోపాటు సహచరులకూ ఇబ్బంది కలుగుతుందని భావించా..అందుకే పాజిటివ్ వచ్చిన కొందరు వ్యక్తుల ఇళ్లకు వెళ్లా..దాంతో నాకూ వైరస్ సోకింది. నూతన సంవత్సర వేడుకలనాటికి వైరస్ నుంచి కోలుకునేందుకు సమయం దొరికింద్ని అంటూ జేన్‌ఝాంగ్ పేర్కొన్నారు. బాధితులను కలిసి వచ్చిన తర్వాత జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులులాంటి కొవిడ్ లక్షణాలు కనిపించాయని జేన్ తెలిపారు. అయితే, ఆ లక్షణాలు ఒక్కరోజు మాత్రమే ఉన్నాయన్నారు. ఓ రోజంతా విశ్రాంతి తీసుకున్న తర్వాత లక్షణాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ కథనాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్ ప్రచురించింది. చైనాలో బిఎఫ్ 7 వేరియంట్ ఆందోళన కలిగిస్తున్నవేళ సింగర్ ఈ ప్రకటన చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.



## జనాభాలో చైనాను దాటుతున్న భారత్

**చైనా, డిసెంబరు 22:** ప్రపంచ దేశాల్లో జనాభా ఎక్కువగా ఉన్న దేశం ఏదంటూ చైనా అని వెంటనే జవాబు చెబుతుంటారు. కానీ త్వరలోనే చైనా స్థానంలో భారత్ అని జవాబు చెప్పాల్సి వస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మరో నాలుగు నెలల్లో అంటే 2023 ఏప్రిల్ నాటికి జనాభాలో మన దేశం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారనుందని పేర్కొంటున్నాయి. చైనా జనాభా ప్రస్తుతం సుమారు 145 కోట్లు కాగా మన దేశ జనాభా 141 కోట్లుగా ఉంది. ఇటీవలి కాలంలో చైనాలో జననాల సంఖ్య పడిపోయింది. గతేడాది కేవలం 1.6 కోట్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. చైనాలో మరణాల సంఖ్యతో పోలిస్తే ఇది పెద్ద సంఖ్య కాదని నిపుణులు చెబుతున్నారు. 1983లో చైనా జనాభా వృద్ధి రేటు 2శాతంగా ఉండగా, ప్రస్తుతం 1.1 శాతం ఉంది. అంటే జననాల రేటు దాదాపు సగానికి పడిపోయింది. జననాల సంఖ్య పడిపోవడంతో చైనా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల యువత జనాభా తగ్గి వృద్ధుల సంఖ్య ఎక్కువవుతోందని కలవరపడుతోంది. ఇటు భారత్‌లోనూ అదే పరిస్థితి. 1950లో భారత సంతానోత్పత్తి రేటు సగటున 5.7 శాతంగా ఉండగా, అది ఇప్పుడు రెండుకు తగ్గింది. అయితే సగటు ఆయుర్దాయం పెరగడంతో మరణాల సంఖ్య జననాలతో పోలిస్తే తక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. మరణాల రేటు తగ్గిపోవడం ఉంటుందన్నారు.

## పంజాబ్ పాక్ సరిహద్దుల్లో డ్రోన్ల కదలికలు

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ సరిహద్దులను దాటుకుని తరచుగా పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు గగనతలంలో విహరిస్తుండటంపై సరిహద్దుల్లోని బిఎస్‌ఎఫ్‌దళాలు మరింత గస్తీని తీవ్రతరంచేసాయి. పాకిస్థాన్ సరిహద్దునుంచి తరచూ ఇటీవలికాలంలో ఉధృతంగా కురుస్తున్న మంచును అడ్డంపెట్టుకుని పాక్‌డ్రోనులు భారత్‌లో ప్రవేశిస్తున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. ఈ డ్రోన్లద్వారా ఆయుధాలను జారవిడుస్తున్నాయి. అంతేకాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలను కూడా భారత ప్రాదేశికప్రాంతంలోకి విడిచిపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈప్రాంతంలో దట్టంగా కురుస్తున్న మంచును ఆసరాగాచేసుకుని భద్రతా దళాలకు కనిపించకుండా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నట్లు కూడా బిఎస్‌ఎఫ్ గుర్తించి ఈప్రాంతంలో పెట్రోలింగ్‌ఋ పెంచింది. అలాగే చెక్‌పాయింట్లుకూడా పెంచింది. స్మగ్లర్ల కార్యకలాపాలను కఠినంగా అణిచివేయాలని సరిహద్దులోని సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారులు చెపుతున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఏడాది ఇప్పటివరకూ 200కిపైగా పాకిస్థాన్‌డ్రోన్లు చక్కర్లు కొట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన మంచు దుప్పటితో ఈప్రాంతం మొత్తంకప్పుకోవడంతో స్మగ్లర్లకు ఈ అంతర్జాతీయ సరిహద్దు హబ్‌గా మారుతోంది. ఈ మంచుకారణంగానే ఎవ్వరికీ ఏం జరుగుతుందో కూడా కనిపించే పరిస్థితి ఉండదు. బిఎస్‌ఎఫ్ దలాలు కేవలం శబ్దాలుచేయడంద్వారా వీటిని గుర్తించి కట్టడిచేస్తున్నారు. ఒక్కనెలరోజుల్లోనే ఎనిమిది డ్రోన్లను బిఎస్‌ఫ్ జవాన్లు కూల్చివేసారు. వాటిలో ఆరు రోఆటార్లతో ఉన్న హెక్సాకాప్టర్లు కూడా ఉన్నాయి. అమృత్‌సర్, తరన్‌తరన్, ఫజిల్లాక జిల్లాల్లోనే తరచూ డ్రోన్ల విహారం కనిపిస్తోందని తెలుస్తోంది. రాత్రిసమయాల్లోను, తెల్లవారుఝాము సమయాల్లోను ఈ రాకపోకలు ఎక్కువ ఉన్నాయి. సమ్మగ్లర్లు డ్రోన్లకు ఉన్న లైట్లు కనిపించకుండా వాటికి స్టిక్కర్లు వేయడంతో వాటినుంచి వెలుతురు కూడా కనిపించడంలేదు. ఇదే నెలలోనే బిఎస్‌ఎఫ్ దళాలు 25 కిలోల గంజాయి ఒక పిస్తోలు, 50 రౌండ్ల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తానీ డ్రోన్‌నుంచివీటిని ఫాజిల్కా ప్రాంతంలో జారవిడిచారు. ఈజిల్లాలోని వ్యవసాయ క్షేత్రంలో రాత్రి రెండుగంటలప్రాంతంలో బిఎస్‌ఎఫ్ 25 కిలోల గంజాయినా స్వాధీనంచేసుకుంది.

గట్టిఅజైబ్‌సింగ్‌గ్రామం పరిధిలో పాక్, భారత్ సరిహద్దులకు ఇరువైపులా కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. బిఎస్‌ఎఫ్‌దళాలు తరచూ సరిహద్దు వెంబడి కంచె ఉన్నప్పటికీ వాటికి సమీపంలో స్మగ్లర్లు తమ అక్రమ కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నారు. ఇందుకోసం దట్టంగా కురుస్తున్న మంచు వారికి వరంగా లభిస్తోంది. తనిఖీల్లో ఇటీవలే పివిసి పైప్, 25 ప్యాకెట్ల గంజాయి లభించినట్లు బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు.

## సాంకేతపురం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

కాకానినగర్ 11కెవి, 11కెవి ఎన్ఏడి ఫీడర్, 11 కెవి జర్నలిస్ట్ కాలనీ విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం 23న ఉదయం 10గం. నుంచి 2గం. వరకు సాంకేతపురం, రెల్లివీధి, వినోద్‌నగర్, విమాన్ నగర్, కాకాని నగర్, మర్రిపాలెం వుడా లేఅవుట్, గాంధీ నగర్, నేతాజీ నగర్, రైతు బజార్ ఏరియా, గురజాడ నగర్, జర్నలిస్ట్ కాలనీ, పాస్‌పోర్ట్ ఆఫీస్ ఏరియా, రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర, ఎన్.వి.కె. నగర్, మాస్క్ అండ్ చర్చ్ ఏరియా, పంజాబి ధాబా ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## 40 ఎకరాల్లో గంజాయి ధ్వంసం

### ధ్వంసం చేసిన గంజాయి తగలబెట్టిన పోలీసులు



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు, బరడ పంచాయితీల్లో పలు గ్రామాల్లో శుక్రవారం పోలీసులు 40 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసి తగులబెట్టారు. దోడిపుట్టు, బరడ పంచాయితీల్లోని చిన్నసింధిపుట్టు, పెద్దసింధిపుట్టు, అల్లంగిపడ, ముక్కిపుట్టు, దోడిపుట్టు, కుత్తుడా గ్రామాల్లోని గంజాయి సాగు చేస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో ఏపిఎస్‌పి పోలీసులు, సివిల్ పోలీ సులు ఆయా గ్రామాల్లో ఒకేసారి బృందాలుగా వెళ్లి మత్స్యగెడ్డ ఒడ్డున, పంట పొలాల వద్ద, కొం డ ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయి పంటను గుర్తించారు. గుర్తించిన గంజాయి మొక్కలను పూర్తిగా నరికి వేసి ధ్వంసం చేశారు. నరికిన గంజాయి మొక్కలను ఎక్కడికక్కడ పోగుగా వేసి పోలీసులు తగులబెట్టారు. గంజాయి పంట జోలికి పోవద్దని, గంజాయి పండించడం, రవాణా వల్ల కలిగే అనర్థాలను ఎస్ఐ రవీంద్ర వివరించి, ఆయా గ్రామాల గిరిజనులకు హెచ్చరించారు. ముంచంగిపుట్టు ఏపీఎస్‌పి పోలీసులు సివిల్ పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో గణితశాస్త్ర దినోత్సవం



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితశాస్త్ర దినోత్సవాన్ని శుక్రవారం అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. గణిత పితామహులు శ్రీనివాసరామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 12ఏళ్ల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ చూసిన విద్యార్థిగా రామానుజన్ గుర్తింపు పొందారని, గణిత శాస్త్రంలో, 3900 కంటే ఎక్కువ సమీకరణాలను సమీకరించారని, ఎన్నో పుస్తకాలను రాశారని, గణితంలో అపర మేధావి రామానుజన్ అని అతనిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గణితం అంటే భయం వీడి విద్యార్థులు గణితం పట్ల పట్టు సాధించాలని అధ్యాపకులు బి.రమేష్, వేణుగోపాల్, దామోదరం, లక్ష్మణ్, రమణలు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

### అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి



**హుకుంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 26న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వి.వెంకటరమణ తెలిపారు. ఎంపీపీ రాజుబాబు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి మండలంలోని 30 ప్రభుత్వ శాఖల్లో చేస్తున్న అధికారులు, అన్ని పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పూర్తి వివరాలతో ఆ రోజు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. హాజరు కాలేని వారిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన తెలిపారు.

## కో-ఆపరేటివ్ బ్యాంకులో రైతులకు ఋణాలు పంపిణీ



**హుకుంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని గిరిజన రైతులకు కో-ఆపరేటివ్ బ్యాంకు తరపున ఋణాలు పంపిణి చేస్తున్నట్లు బ్యాంకు చైర్మెన్ కే.రామకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకులో సభ్యత్వం కలిగిన 31 మంది రైతులకు రూ.17 లక్షలు ఋణాలు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. కో-ఆపరేటివ్ బ్యాంకు ద్వారా అందించే సేవలను గిరిజన రైతులు వినియోగించుకోవాలని అన్నారు. గిరిజన రైతులకు ఏ విధమైన అవసరమున్న తమ బ్యాంకు నందు సభ్యత్వం తీసుకుని భూమిపట్టాలు, ఈ క్రాప్‌తో మరిన్ని ఋణాలు మంజూరు చేస్తామని తెలిపారు. పిపి సిఎస్ సెక్రటరీ అప్పలనాయుడు కృష్ణ ఒల్డా సర్పంచ్ పి.సింహాచలం తీగల వలస మాజీ ఎంపిటిసి రామారావు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు



**హుకుంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో విద్యు త్ స్తంభాలు ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రంలోని సతకంపట్టు, తీగలవలస పంచాయితీ ఓలుబెడ్డా, పాములాయి, కొన్నెర్లోవా, గుర్రల తోట, పనసబంద గ్రామాల్లో విద్యుత్ స్తం భాలు ప్రమాద స్థాయికి చేరుకున్నాయి. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికి ఇనుప స్తంభాలు కావడంతో ఆస్తంభాలు సుమారు 15 నుంచి 20సం.కు పైబడి ఉండడంతో స్తంభాలు పూర్తిగా పుచ్చిపోయి రంధ్రాలు ఏర్పడి ప్రమాద స్థాయికి చేరుకుంది. దీంతో ఏ సమయంలో ఏ ప్రమాదం వస్తుందా అని గిరిజనులు భయందోళన చెంతున్నారు. సంబంధిత అధికారులకు అనేక సార్లు విన్నవించిన సరే కొద్దిరోజుల్లోనే నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీలవరకే పరిమితం అయిందని సమస్యలు తీర్చలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు గుర్రైన స్తంభాలను తొలగించి ఆస్థానంలో వేరు స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంట్రాక్ట్ పద్ధతిపై నియామకాలకై దరఖాస్తుల ఆహ్వానం

**పిఎం పాలెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ, ఆంధ్రప్రదేశ్, జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాలను అనుసరించి విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా పాడేరు జిల్లాల నందు కాంట్రాక్ట్ పద్ధతిపైరూల్ ఆఫ్ రిజర్వేషన్ నియామకాలు జరుపుటకు అనుమతించిన కారణంగా ప్రిడిషియన్, సెక్యూరిటీ గార్డ్స్, న్యూట్రిషియన్ కౌన్సిలర్, మెడికల్ ఆఫీసర్ కుక్ కమ్ కేర్‌టేకర్ అటెండెంట్ కమ్ క్లీనర్ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడమైందని జిల్లా వైద్యాధికారి తెలిపారు.

## వ్యాస రచన పోటీలకు బహుమతులు ప్రదానం



**పీఎం పాలెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా ప్రతీ యేటా డిసెంబర్‌లో జరిగే ఇంధన పొదుపు వారోత్సవాలు భాగంగా జెడ్పీహెచ్ఎస్ చంద్రపాలెం స్కూల్ విద్యార్థులకు ఇంధన పొదుపుపై వ్యాస రచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జోన్-3 ఇఇ పోలాకి శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, మధురవాడ సెక్షన్ విద్యుత్ సిబ్బంది, హెచ్ మాస్టర్ రాజాబాబు, డిహెచ్ఎం జయప్రద తదితరులు పాల్గొన్నారు.

## నేడు యలమంచిలి టౌన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యలమంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో డిసెంబర్ 23న ఉదయం 8గం. నుండి ఒంటిగంట వరకు యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 33/11, సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనులు చేయు నిమిత్తం యలమంచిలి టౌన్, కొత్తపాలెం, కట్టుపాలెం, సోమలింగపాలెం, ఎర్రవరం, రామారాయుడు పాలెం, సోమన్నపాలెం, లైన్ కొత్తూరు కాలనీ, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

## ఘనంగా సెయింట్ మేరీస్ 37వ వార్షికోత్సవ వేడుకలు



**యలమంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణంలో సెయింట్ మేరీస్ పాఠశాల 37వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రెసిడెంట్, ప్రొవిజినల్ సూపర్‌వైజర్ మోలీ ఎమ్ ఆంటోనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్‌లు పాల్గొని పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, పరీక్షలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో రెవరెండులు లుకోజ్ కాలకట్, ప్రేమకుమార్, సీనియర్ ఉపాధ్యాయులు మంచిరాజు రామకృష్ణ, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది రాముతో పాటుగా పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లీ, బిడ్డ సేవలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష



**పీఎం పాలెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హైరిస్క్ గర్భవతులు, తల్లీ,బిడ్డ సేవలపై సిబ్బందితో సమీక్ష చేశారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సూచనలు ఇస్తూ హైరిస్క్ గర్భవతులను ఒక వారం ముందే సామాజిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయ్యేలా ప్రోత్సహించి అడ్మిట్ చేయాలని ఆదేశించారు. డిసిహెచ్ఎస్ మాట్లాడుతూ బర్త్ ప్లానింగ్ చేసుకోవాలని ఆ విధంగా ప్రోత్సహించాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి తగు సూచనలు, సలహాలు చేశారు. స్టాఫ్ అందరూ బయోమెట్రిక్, ఫేషియల్ ఆఫ్ హాజరువేయాలని సూచించారు. రేపు నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ క్యాంపులో స్పెషలిస్ట్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్. రమారెడ్డి, బి.జ్యోతి, శశిభూషణ్, సామాజిక ఆరోగ్య కేంద్రసిబ్బంది, ఆశా కార్యకర్తలు, బి.నాగభూషణం, ఆర్డీఓ హుస్సేన్, ఎంఆర్ఓ, ఎండిడి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



**యలమంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

6వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను పట్టణ రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో నేటి నుంచి జరగనున్న ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఇన్‌ఛార్జ్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.వి.ప్రసాద్ రాజు గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుండి 25 వరకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరగనున్నాయని ఆదివారం ఫైనల్ మ్యాచ్‌ల అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే, ఎంపీల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయనున్నారన్నారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు కొత్త జిల్లాలకు ఇంకా టీమ్‌లు ఏర్పడకపోవడం వలన ప్రస్తుతానికి పాత జిల్లాల వారీగానే నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో 13 జిల్లాల నుంచి రెండేసి టీమ్‌ల చొప్పున మొత్తం 26 టీమ్‌లు పాల్గొనన్నాయని, స్థానిక ఎంపీపి బోదెపు గోవింద్ పర్యవేక్షణలో పోటీలు జరగనునాయన్నారు. గోవింద్ మాట్లాడుతూ మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు.ఈ పోటీలకు మెరిట్ బేస్ ద్వారా మాత్రమే ఎంపిక ఉంటుందన్నారు. పోటీలలో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 3 నుండి 8 వరకు ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుతం క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం కోటా అమలు చేయడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ అరేపు గుప్తా, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌లు సత్యనారాయణ (రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు), గోవింద్ అప్పారావు, పట్టణసీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పి.వీర ప్రజానాయక్, వైసీపీ నాయకులు కొఠారు వెంకటేశ్వారావు, వాసు, షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం



**యలమంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మార్గశిర మాసోత్సవాలలో భాగంగా చివరి గురువారం పట్టణ ధర్మవరం వీధిలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా యలమంచిలి పరిసర ప్రాంతాల నుంచి మహిళలు గురువారం తెల్లవారుజామున నుంచే అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పసుపు, కుంకుమ, రవిక, చీరలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ సభ్యులు కొఠారు సాంబ, కొఠారు కొండబాబు రాము ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగన్ పాలనంత అవినీతి మాయం

### గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో వంద మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక -సంక్షేమం పేరు చెప్పి ప్రజలను దోచుకుంటున వైసిపి ప్రభుత్వం -పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**జి.మాడుగుల, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

జగన్మోహన్ రెడ్డి పాలనంత అవినీతి మాయంగా ఉందని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం పాలమామిడి పంచాయితీ కొక్కిరాపల్లి గ్రామం, గెమ్మెలి పంచాయితీ భూమిబొడ్డు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ 1 మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరు చెప్పి ప్రజలను దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం చర్మ గీతం పాడే రోజులు దగ్గరలోనే పడ్డాయని, ధరలు నియంత్రణ లేదు ఉద్యోగాలు లేవు అభివృద్ధి జాడే లేదన్నారు. గిరిజన ప్రాంతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అడుగడుగున సమస్యలే ఇదేం ఖర్మ అన్ని రంగాలను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమన్నారు.

## బంధవీధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



**జి.మాడుగుల, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలం కే.కోడపల్లి గ్రామపంచాయితీ బంధవీధి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో ఆర్ లోహిత్ జైసాగర్ ఈఓ పిఆర్, అండ్ ఆర్డి ఆర్‌విఎస్ రమేష్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పార్చ్‌మెంటును విక్రయించి అధిక లాభాలు పొందాలి



**జి.మాడుగుల, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

కాఫీ రైతులు పార్చ్‌మెంటును విక్రయించి అధిక లాభాలు పొందాలని జిసిసి ఎండి సురేష్ కుమార్ తెలిపారు. జి.మాడుగుల మండలంలోని సొలభం గొడుగుమామిడి డెగలరాయి, కుడ్డంగి గ్రామాలలో కాఫీ రైతులతో సమావేశం అయ్యారు. పార్చ్‌మెంటుకు రూ.270లు ఇస్తున్నట్టు తెలిపారు. కాఫీ రైతులు పార్చ్‌మెంటును తయారు చేసేలా జిసిసి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిసిసి డిఎం పార్వతమ్మ, బ్రాంచ్ మేనేజర్ కొండన్న సిబ్బంది పాల్గొన్నారు

## వినియోగదారుల హక్కుల అవగాహన సదస్సు



**చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త**

వినియోగదారుడు ఎప్పుడైనా ఎక్కడైనా, ఏదైనా వస్తువు కొని నష్టపోయినట్లయితే కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సంప్రదించాలని సిఆర్ఓ రాష్ట్ర అధ్యక్షుడు గొర్లె శ్రీనివాస్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు జాతీయ వినియోగదారుల నెలరోజుల దినోత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వినియోగదారుల హక్కుల సంస్థ కన్వీనర్ దూనబోయిన రమణ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు గురించి వివరించారు. జడ్పీటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ దురియా పుష్పలత, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచార్యులు వినియోగదారుల హక్కుల కార్యదర్శి ఇండుగ శేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇమ్మంది మెదగిరి చింతపల్లి మండల అధ్యక్షుడు రాజేష్, జి.కె.వీధి అధ్యక్షులు లోవరాజు, పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**మాడుగుల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ విజ్ఞాన్ హైస్కూల్‌లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులచే తయారు చేయబడిన గణిత సంబంధిత పరికరాలు, చార్టు గణితఎగ్జిబిషన్ నిర్వహించారు. 18న జరిగిన టాలెంట్ టెస్ట్ విజేతలైన ఉద యశ్రీ, శ్యామలరావు, పరిమళశ్రీ విద్యార్థులకు నగదు, వ్యాసరచన, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ పైలా కొండలరావు, విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అర్జున్, మాథ్స్ లెక్చరర్ సన్యాసిరావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన పైలా



**మాడుగుల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్రలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం మధ్యాహ్నం విశాఖ చేరుకున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబుకి ఎయిర్ పోర్టులో మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలప్రసాదరావు ఘన స్వాగతం పలకగా, మాడుగుల నియోజకవర్గ పార్టీ పరిస్థితి చర్చించారు.

## ఘనంగా ప్రారంభమైన గిరి విజ్ఞాన సంబరాలు



**చింతపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణంలో జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ గిరి విజ్ఞాన సంబరాలలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన అన్ని పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను విద్యలోనే గాక క్రీడారంగంలోనూ ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏటిడబ్ల్యూఓ డి జయ నాగలక్ష్మి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల నిర్వాహ కులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## దారకొండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**గూడెంకొత్తవీధి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

వైకాపా పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీఎస్ ప్రసాద్ తెలిపారు. గూడెం కొత్తవీధి మండలం దారకొండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. ఎంవీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ వైకాపా పాలనలో సామాన్యుడు బతకలేని దుస్థితి నెలకొందని, నిత్యవసర ధరలు పెరిగి కడుపుమంటతో ఉన్నాడని ఆరోపించారు. జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో తెలుగుదేశం జెండా ఎగురవేయించడానికి అందరం సిద్ధంగా ఉన్నామని, కలిసికట్టుగా టీడీపీ అభ్యర్థిని గెలుపించుకోవడానికి కృషిచేస్తామని ఆమె అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, లక్ష్మణరావు, కొట్టిగుళ్ల సుబ్బారావు, బొర్రా కృష్ణ, పాపారావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణతంత్ర దినోత్సవం

**అరకులోయ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల ఆధ్వర్యంలో రామానుజం జయంతిని పురస్కరించుకుని గణితశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ముందుగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు రామానుజం చిత్రపటానికి పూలమాల వేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రామానుజం ఎంతో గొప్ప ఆదర్శ వ్యక్తి అన్నారు. కళాశాల ఐక్యూఏసీ, గణిత శాస్త్ర అధ్యాపకులు డా.పి. కొండబాబు మాట్లాడుతూ గణితాన్ని ఇష్టంతో నేర్చుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు డా.పి.పుష్పరాజు, పి.సుందరిరాణి, జి.సుజాత, ఎవిఆర్ ప్రసాద్‌రావు, ఎన్.నాగేశ్వరరావు, ఎం. అనితకుమారి, ఎస్.రాజు, గోపాలకృష్ణ, ఎస్.అన్నపూర్ణ, జి.సంధ్య, వి.కామేశ్వరరావు, ఎస్. అప్పారావు, ఎన్ఎస్ఎస్ పీఓలు, పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరోనా కొత్త వేరియంట్‌పై అప్రమత్తత అవసరం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



**అరకులోయ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

దేశంలో కరోనా వ్యాప్తి చాపకింద నీరులా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బిఎఫ్ 7 వేరియంట్ కేసులు గుజరాత్‌లో ఇద్దరికీ, ఒరిస్సాలో ఒకరికి గుర్తించగా, ఒరిస్సాకి ఆనుకుని ఉన్న అరుకు నియోజకవర్గ ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు. 2019-20 సంవత్సరాల నాటి ఉద్రిక్తత పరిస్థితులు మరల తలెత్తకుండా, ప్రతి ఒక్కరు స్వీయనేయంత్రణ పాటిస్తూ, సామాజిక దూరానికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇళ్ల నుండి బయటకు వెళ్లే ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, అపరిచితులతో భౌతిక దూరాన్ని పాటించాలని తెలియజేశారు.

## ఉత్తమ క్లబ్బుగా కింతలి గాదిరాయి వాసవి క్లబ్



**మాడుగుల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

మాడుగుల మండలం జంపిన కేంద్రంగా నిర్వహిస్తున్న కింతలి గాదిరాయి వాసవి క్లబ్‌కు జిల్లా ఉత్తమ సేవ క్లబ్బుగా అవార్డు లభించింది. ఇటీవల హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ సమ్మేళనంలో క్లబ్ ప్రతినిధులకు అంతర్జాతీయ అధ్యక్షుడు పాత సుదర్శన్ ఈ అవార్డులు అందజేసినట్టు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనంద్ కన్నయ్య శెట్టి వాసవి కన్యకా పరమేశ్వరి అనే కమిటీ అధ్యక్షుడు పుట్ట మోహన్ రావు గురువారం తెలిపారు. అంతర్జాతీయ అధ్యక్షుడు పాత సుదర్శన్, గవర్నర్ ఎస్ శ్రీను, రీజన్ చైర్మన్ ఎస్ శ్రీనివాసరావు, తదితరులు తమ క్లబ్బును ఉత్తమ క్లబ్‌గా ఎంపిక చేసేందుకు కృషి చేశారని వారికి ధన్యవాదాలు అంటూ తెలిపారు. తమకు ఉత్తమ సేవా అవార్డు లభించడం పట్ల కింతలీ గాదిరాయి క్లబ్బు ప్రతినిధులు పి మోహన్ రావు, ఎస్ కన్నయ్య శెట్టి, ఎం అర్జున్ రావు, అపగడ్డ హరి, రావాలా సతీష్, శ్రీనాధు సతీష్, ఎం రమేష్,కే గున్నయ్య శెట్టి, నాచుఅప్పారావు, అనపగడ్డ అప్పారావు, పుట్ట ప్రకాష్ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## బాంబు పేలి మత్స్యకారుడికి తీవ్రగాయాలు

**భీమునిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

భీమిలి బీచ్‌లో దొరికిన ఇనుప కవచంతో ఉన్న మూడు బాంబులు పాత ఇనుప దుకాణాలకు తీసుకొని వెళ్తుండగా ఒకటి కిందపడి గాయపడ్డాడు. ఉమ్మడి రామస్వామికి ఇనుప బంతుల్లా ఉండే మూడు బాంబులు భీమిలి బీచ్‌లో దొరికాయి. పాత ఇనుప దుకాణానికి తీసుకొని వెళితే డబ్బులు వస్తాయని భావించి దుకాణం దగ్గరకు వెళ్లగా ఒకటి నేలపై పడడంతో పేలి తీవ్రంగా గాయపడ్డాడు. ఆయను విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించగా పరిస్థితి ఆందోళన కారణంగా ఉందని తెలిపారు. భీమిలి పోలీసులు బాంబులు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

**పద్మనాభం డిసెంబర్ 22 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పొట్నూరు గ్రామ నివాసి ఎస్ నరసయ్య(30) ఉరి వేసుకుని చనిపోవుట జరిగిందని పద్మనాభం పోలీసు వర్గాలు తెలిపాయి. మృతిని భార్య ఎస్ పైడ్రాజు ఫిర్యాదు మేరకు లక్ష్మివారం తెల్లవారుజామున పొట్నూరులో తనకున్న స్వగృహంలో ఉరివేసుకొని ఉండటాన్ని చూసి పద్మనాభం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసింది. మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ ఎస్ఐ భరత్ కుమార్ కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బోధన పరిశీలన అంశాలపై శిక్షణ పక్కాగా అమలు చేయాలి



**భీమునిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలంలో పని చేస్తున్నటువంటి ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు సిఆర్‌పిలు 9రోజుల పాటు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నందు విజయవంతంగా ముగిసింది. కోర్స్ డైరెక్టర్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయు డు మాట్లాడుతూ తరగతిలో బోధన పరిశీలన అంశాలపై శిక్షణ ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు పరచాలని కోరారు. మొత్తం మూడు మండలాల నుంచి 41 మంది శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారురీసోర్స పర్సన్స్‌గా జి.రవి, ఎస్ త్రినాధరావు వ్యవహరించారు. క్షుణంగా తర్ఫీదు ఇచ్చిన ఆర్.పి.లను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్. సుధాకర్, జి.జి. ఎస్.నాగేశ్వరరావు, జె.మాధవి, ఎస్. కె.అల్లావుద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో పల్లె వైద్యం



**ఆనందపురం, డిసెంబర్22 ప్రభాతవార్త**

ముచ్చర్ల గ్రామంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమంలో భాగంగా పల్లె వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా. కోరాడ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ శినగం ఎర్రయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పల్లె ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలనే తలంపుతో ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు. 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య అధికారి డాక్టర్ కోరాడ శైలజ సుమారుగా 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడి, స్కూల్ తనిఖీలు చేసి పిల్లలు ఆరోగ్య క్షేమం అడిగి తెలుసుకున్నారు. 104 వైద్యాధికారి డాక్టరు జీ.ఆదిత్య, మండల ప్రాదేశిక సభ్యులు గుసిడి ముత్యాలు, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ప్రసాద్‌రావు, ఆరోగ్య పర్యవేక్షకులు టి.కళ్యాణమ్మ, శ్యామ్, దేవి, ఆరోగ్య కార్యకర్తలు ఎస్.రాములమ్మ, సియాద్రి నరసింహమూర్తి, డిఇఓ కే. జ్ఞానేశ్వర్ రావుపాల్గొన్నారు.

## ఒకటో వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి

**భీమునిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

బొగ్గు రోడ్డు సచివాలయం పరిధి కొత్తపేట ప్రాంతంలో జివిఎంసి ఒకటి వార్డు పరిధి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విచ్చేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ఒకటో వార్డు ప్రజల తరపున వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సత్వరమే సమస్యలను పరిష్కరించాలని కోరడమైనది. జూట్ మిల్లు మూతపడిన కారణంగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చిన్న పరిశ్రమలైన స్థాపించాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ నిర్మించాలని పేద బడుగు వర్గాలకు అన్ని వసతులతో ఆసుపత్రి నిర్మించాలని స్మశాన వాటికలో అభివృద్ధి చేయాలని కోరడమైందన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 23 డిసెంబర్ 2022




## యలమంచిలి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల సమావేశం



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల సమావేశంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాథంను సన్మానించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), నియోజకవర్గం మిగతా11లో



## సింహాద్రి కుటుంబాన్ని పరామర్శించిన దామా

గాజువాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు వార్డులో రాసాలమ్మ కాలనీలో వైఎస్ఆర్‌సిపీ సీనియర్ కార్యకర్త ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. సింహాద్రి కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆ కుటుంబానికి పదివేల రూపాయలు మిగతా11లో

## రాష్ట్ర గవర్నర్‌కు సాదర స్వాగతం





గోపాలపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ హరిచందన్‌కు గురువారం విశాఖ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక విమానంలో ఉదయం 9.56 గంటలకు విమానాశ్రయం చేరుకున్న ఆయనకు నగర మేయర్ హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుసేన్ సాహెబ్ తదితరులు స్వాగతం పలికారు అనంతరం 10 గంటల ప్రాంతంలో ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్న గవర్నర్‌కు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణ్‌రెడ్డి, తహశీల్దార్ శ్యాంప్రసాద్‌లు స్వాగతం పలకగా ఈ సంధర్భంగా గవర్నర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి





భీమునిపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

భీమిలీ నియోజకవర్గం-1వ వార్డు బొగ్గురోడ్డు 1 సచివాలయం (21089003) గురువారం జీవీఎంసీ 1వ వార్డులో పరిధిలో గల చిట్టివలస (బొగ్గురోడ్డు)లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మిగతా11లో

# నాలుగు దిశల్లో ఈసారైనా దశ తిరిగేనా

- ఆది నుంచి వైసీపీకి కొరుకుడు పడని విశాఖ నగరం - ఉత్తర, తూర్పు బరిలో మళ్లీ వాళ్లే - కార్పొరేటర్లతో దక్షిణ ఎమ్మెల్యేకి కొరవడిన సయోధ్య - పశ్చిమలో కొత్త ముఖం

అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఎన్నికలకు మరో ఏడాదిన్నర కాలం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటినుంచే ఎన్నికల ప్రణాళికల పేరుతో హడావిడి మొదలుపెట్టడం ఇతర పార్టీలను కూడా తప్పనిసరిగా పరుగులు పెట్టిస్తోంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీకి ఆధిపత్యం అందని ద్రాక్షలానే మారింది. 2014 ఎన్నికల్లో విశాఖ ఎంపీ స్థానానికి జగన్మోహన్‌రెడ్డి తన తల్లి విజయమ్మను పోటీ చేయించగా అప్పటి టీడీపీ మిత్రపక్షమైన బిజేపి చేతిలో ఆమె ఓటమి పాలవడం 2019 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏకపక్ష ఫలితాలను సాధించిన పార్టీకి విశాఖ నగరంలో నాలుగు స్థానాల్లో ఎదురు దెబ్బ తగలడంతో ఈసారి ఎలాగైనా విశాఖ పై పట్టుకోసం ఇప్పటినుంచే పావులు కదుపుతున్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏడు స్థానాల్లో 2024 ఎన్నికలో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుని పార్టీ పరువు నిలుపుకోవాలని ప్రయత్నిస్తున్నారు. విశాఖ పరిపాలనా రాజధానిగా ప్రతిపాదించిన నేపథ్యంలో విశాఖలో గత ఫలితాలు పునరావృత్తమైతే ఇంటా, బయటా విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆచి తూచి అడుగులేస్తున్నారు. ఉత్తరాన ప్రజలకు చేరువగా విశాఖ నుంచి ఉత్తర, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన కె కె రాజు ఈసారి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు.



గత ఎన్నికలకు ముందు ఈ నియోజకవర్గం టికెట్‌పై మొదట్లో కొంత గందరగోళం నెలకొంది. రాజుకు ముందు ఇద్దరు నాయకులు సమన్వయకర్తలుగా ఉన్నారు. ఆఖర్లో కెకె రాజును సమన్వయకర్తగా నియమించి టికెట్ ఖరారు చేయడంతో పార్టీ పరంగా బలోపేతం కావడంలో కొంత ఇబ్బంది ఎదురైంది అయినప్పటికీ టీడీపీ తరుపన పోటీ చేసి గంటా శ్రీనివాసరావుకు గట్టిపోటీ ఇచ్చి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. ఎమ్మెల్యేగా గెలిచిన గంటా గడిచిన మూడున్నర ఏళ్లలో ఒక్కసారి కూడా నియోజకవర్గంలో తిరిగిన పాపాన పోలేదు, గంటా పార్టీ మార్పుపై కూడా అనేక ఊహాగానాలు నడుస్తున్నాయి. దీంతో ఈసారి గట్టి అభ్యర్థి కోసం టీడీపీ చూస్తోంది. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే గంటా అందుబాటులో లేకపోవడంతో కేకే రాజు అన్నీ తానై నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజానీకానికి చేరువవుతున్నారు. నగరంలో ఈసారి వైసీపీపై చేయిగా నిలపాలని ప్రయత్నంలో ఉన్నారు. తూర్పున సొంత సామాజిక వర్గ నేతల నుంచే తలనొప్పి విశాఖపట్నం తూర్పులో 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అక్కరమాని విజయనిర్మలే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. వరుసగా మూడు సార్లు టీడీపీ తరపున ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబును ఎదుర్కోవడం అంత సులవైన విషయం కాదు. తూర్పులో అక్కరమాని విజయనిర్మలకు సొంత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ హరివెంకటకుమారి, భర్త గొలగాని శ్రీనివాస్ నుంచి తలనొప్పులు ఎదురవుతున్నాయి. తూర్పు టికెట్ ఆశిస్తున్న వీరిద్దరూ విజయనిర్మలకు ఎన్నికల్లో సహకరిస్తా అనేది అనుమానమే తూర్పు నియోజకవర్గంలో కూడా సానుకూలత తక్కువగానే ఉందనేది సర్వేల సారాంశం ఈసారి గెలిస్తేనే తమకు రాజకీయ మనుగడ ఉంటుందని అక్కరమాని విజయనిర్మల విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఎంపీ ఎంవివి సత్యనారాయణ రాబోయే ఎన్నికల్లో తూర్పు నుంచి పోటీకి దిగుతారనే ప్రచారం జరుగుతున్నా ఆ దిశగా అధిష్టానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సంకేతాల్లేవు.





### పశ్చిమాన బలమైన అభ్యర్థిపై పోటీకి సై

పశ్చిమ నుంచి ఓడిపోయిన మళ్ళ విజయప్రసాద్ కేసుల మిగతా11లో

# 28న సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన

-వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు -ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్, ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



అనకాపల్లి (అల్లిపురం) డిసెంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో సుమారు వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈనెల 28వ తేదీన శంకుస్థాపనలు చేయనున్నారు. నర్సీపట్నంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ కాలేజీకి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి నర్సీపట్నం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, జిల్లా కలెక్టర్ ఎస్పీ తదితరులు గురువారం పరిశీలించారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 8వేల కోట్ల రూపాయలతో 16 పార్లమెంట్ నియోజకవర్గాలలో ఒక్కో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ మెడికల్ మిగతా11లో



# బంగాళాఖాతంలో అల్పపీడనం

వచ్చే మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు-తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం - దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమలో తేలికపాటి వర్షాలు

అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరిత ద్రోణి వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం నాటికి వాయిగుండంగా మిగతా 11లో



## 14వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు





అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గడప గడపకు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రూపకల్పన చేశారని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు నుంచి నేరుగా తెలుసుకుంటున్న సమస్యలపై నిర్లక్ష్యం వద్దని సచివాలయం సిబ్బందికి కె కె రాజు సూచించారు. ఈమేరకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు పరిధి బిఎస్‌లేఔట్-2, తదితర ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజుతో కలిసి గురువారం ఉదయం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు మిగతా11లో





## రుషికొండకు మేమే కమిటీని నియమిస్తాం : ఏపీ హైకోర్టు

అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రుషికొండ క్షేత్రస్థాయిలో జరగుతున్న పనులను పరిశీలించేందుకు తామే కమిటీని నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతికి మించి తవ్వకాలు జరుపుతున్నారంటూ తెదేపా ఎమ్మెల్యే విలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ దాఖలు చేసి పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్లకు కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు, నిర్మాణ భవనాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర పర్యావరణ అటవీ శాఖ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని గతంలో హైకోర్టు ఆదేశాలు మిగతా11లో

## కరోనా పరీక్షలతో విశాఖ విమానాశ్రయం ఎలర్ట్

ప్రతీ ప్రయాణీకుడికి మాస్క్ తప్పనిసరి - అప్రమత్తమైన కేంద్రం



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కరోనా కొత్త వేరియంట్ బీఎఫ్ 7 కేసులు వెలుగుచూసిన నేపథ్యంలో దేశంలో కేంద్రం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో గురువారం విశాఖ విమానాశ్రయంలో కరోనా పరీక్షలు నిర్వహిస్తుంది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణీకుల నుంచి రాండమ్‌గా మిగతా11లో

## సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన దామా

అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు గురువారం ఉదయం సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛనుల, రేషన్ పంపిణీ, ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు తదితర సంక్షేమ పథఖాల గురించి వారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, చేగొండి శ్రీను, శ్రీనివాస్ పట్నాయక్, యోహాను జీవన్, సిరసపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘనస్వాగతం



గోపాలపట్నం, డిసెంబరు 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గురువారం విశాఖ విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో వచ్చిన చంద్రబాబుకు పెద్ద సంఖ్యలో హాజరయిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మిగతా11లో

## దళితులకు విద్యుత్ బిల్లుల షాక్



11లో



11లో

## హద్దు మీరితే... కఠిన చర్యలే..!

విశాఖ నగరవాసులకు న్యూఇయర్ మార్గదర్శకాలు



## శ్రీరామానుజన్ జయంతి మహోత్సవాలు

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల నక్కపల్లిలో శ్రీరామానుజన్ జయంతిమహోత్సవాలు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో కళాశాల గణిత అధ్యాపకులు కోటేశ్వరరావు ఈ సందర్భంగా సన్మానించి చిరుపు రప్పారన్ని విద్యార్థుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులతో పాటు అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్, దివ్య, లక్ష్మి, ఇంద్రాణి, వై.భీమసేన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పీఏవి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాలు అంబరాన్నంటాయి. ఈ కార్య క్రమంలో భాగంగా ఇంచార్జి హెచ్ఎం ఎస్ అప్పారావు రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి బి బాబూజీ, ఎస్ఎస్అప్పారావు, జివిఎన్ కళ్యాణి వీరంతా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఅప్పారావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రపంచానికి ఒకగొప్పను తెల్పిన వ్యక్తుల్లో రామానుజన్ ఒకరన్నారు. సకలశాస్త్రాలకు మూలం గణితమేనని విద్యార్థులకు తెలియజేశారు. ఆయన నిరూపించిన గణితశాస్త్రాలు గణిత ప్రవచనాలు, గణిత సిద్ధాంతాలు నంబర్ థీరమ్స్, గోల్డ్ బాక్ కంజక్చర్ పై వివరణ ఎలిప్టిక్, ఇంటిగ్రల్సు వంటి వాటిగురించి తెలియచేసి అతిచిన్న వయస్సులోనే ఆయన గడించిన పేరుప్రఖ్యాతులు నేటితరం వారందరూ ఆదర్శంగా తీసుకుంటున్నారని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత ఎగ్జిబిషన్, గణిత ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు క్విజ్, వ్యాసర చన,మీలో ఎవరు రామానుజన్, అను అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కెవిబిఆర్ చౌదరి, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు కుందురురాజు, సత్యవతి, విమలాదేవి, రమణ, సుంద ర్రావు, సత్తిబాబు, సుమలిందు,కిరణ్మయి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవాలు

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణితం విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన పెంపొం దించి మెదడును పదును పెడుతుందని గ్రంథాలయాధికారి జనార్దన్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగళ్ళు శాఖాగ్రంథాలయంలో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు భయపడే పాఠ్యాంశాలలో గణితం ఒకటని లెక్కలు అర్థం చేసుకోలేనివిద్యార్థులు ఆందోళన చెందుతారని గణితం పట్ల భయాన్ని పోగొట్టి ఆసక్తిని పెంచే బోధనావిధానాలనుఉపాధ్యాయులు చేపట్టవలసి ఉందని గణిత బోధనాభ్యాసకులకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని జనార్దన్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ప్రఖ్యాత భారతీయ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి సందర్భంగానిర్వహించిన జాతీయగణిత దినోత్సవ వేడుకలు శ్రీప్రకాష్ లోను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి రూబిక్స్ క్యూబ్ తో రామానుజన్ చిత్రాన్ని తయారుచేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక ప్రాజెక్టులను చేసి వివిధగణిత సంభందపోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ గణితాభిరుచిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలప్రిన్సిపాల్ మూర్తి, భానుమూర్తి, హెచ్ఎం అప్పల, సత్యవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యావతారంలో పాండురంగడు

పాయకరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ధనుర్మాసోత్సవాలలో భాగంగా గురువారం శ్రీపాండురంగడ్ని పాయకరావుపేట, తునిప్రాంతభక్తులు విశేషంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఇవో వెంకటాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖరంగిణి భక్తమహిళలు గోపికల వేషధారణలో7వ రోజు పాశురం సందర్భంగా పెరుగుచిలకడం కార్యక్రమం చేపట్టారు. భక్తిపారవశ్యంతో కోలాటాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇందుకు సంభందించిన పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా కవ్వాలు, కుండలు ప్లవరాకరేషన్, పెరుగు, ప్రసాద వితరణ వీటికి నక్కపల్లి మండలం చినదొడ్డిగళ్ళు చెందిన పోలారి శ్రీనివాసరావు, కోనేటి నాగవెంకటప్పారావు వీరు సహాయ సహకారాలతో నిర్వహించినట్లు తెలియజేశారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పాయకరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ గ్రామపంచాయితీ 13వవార్డు సభ్యులు తాటిపాకలోవరాజు పరిధిలో ఉన్న దుర్గాకాలనీ, ఇందిరాకోలనీలో పూర్తిగా పాడైనటువంటి కాలువలను పరిశీలించి శంకుస్థాపన చేసారు. జెడ్పీటీసీ లంకసూరిబాబు, సర్పంచ్ గారాకృష్ణ, వైస్ప్రెసిడెంటు జగతా భవానీకృష్ణ, మండలపార్టీఅధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పట్టణ పార్టీఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, పెదపాటిమేఘరంజన్, ఎంపీటీసీలు ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్టు బయటే ఆపేశారు

పాయకరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖపట్నం వచ్చిన నేపధ్యంలో బాబును కలిసేందుకుపాయకరావుపేటనుండి టిడిపి రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత సారధ్యంలో అనేకమంది ఎయిర్పోర్టుకు వెళ్లడంతో పోలీసులు వారందరినీ లోపలకు రాకుండా ఆపేశారు. ఇది దారుణం రుణమని తమనాయకుడ్ని కలుసుకునేందుకు వెళుతున్న తమందరినీ ఆపేయ్యడం మంచి పద్ధతికాదని వీరంతాతెలియ చేసారు. పేట టిడిపి నాయకులు పెదిరెడ్డిశ్రీను, చింతకాయలరాంబాబు, వల్లాలిరియవరెడ్డి, కంకిపాటివెంకటేశ్వరరావు, కట్టాశ్రీను, రమాకుమారి, నర్సుబాబు, గుల్లనాగరాజు, గోవిందు, గిడిదర ,ఆది, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, పేట నియోజకవర్గాలకి చెందిన పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## అడవివరం శాఖా గ్రంథాలయంలో గణిత దినోత్సవ వేడుకలు

సింహాచలం ప్రభాతవార్త



మానవ జీవన విధానంలో గణితంలోని గుణింతాలు కీలకపాత్ర పోషిస్తాయని, గ్రంథాలయ రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. జాతీయ గణిత శాస్త్ర మాంత్రికుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు గురువారం అడవివరం శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎన్.వి.నరసింహం మాట్లాడుతూ గణితం గమ్మత్తుగా ఉంటుందని నాటికీ నూరు మార్కులు సాధించగల ఏకైక సబ్జెక్ట్ మాథ్స్ మాత్రమేనన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత సూర్యనారాయణ ,విశ్రాంత ఉద్యోగి కోనేరు నాగేశ్వరరావు ,పాఠకులు చిన్నారావు, గౌరి, మధు, ఏడుకొండలు, సిబ్బంది యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై వ్యాసరచన ,జనరల్ క్విజ్ పోటీలు నిర్వహించడమైనది. వివిధ పాఠశాల నుండి సుమారు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. యోగవిజ్ఞాన సమితి వ్యవస్థాపకులు బి.బి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యం జరిగిన ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు ,సూర్యనారాయణరాజు, నాగేశ్వరరావు వ్యవహరించారు. రేపు జరుగుతున్న వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ వేడుకలు సందర్భంగా విజేతలకు బహుమతులు అందచేయబడునని లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం తెలిపారు.

## దుప్పట్లు పంపిణీ

గోపాలపట్నం, డిసెంబరు 22, ప్రభాతవార్త



పేద కళాకారులకు, వృద్ధులకు విశాఖ తెలుగు సినిమా జూనియర్ కళాకారుల సంయుక్త కార్యదర్శి పి.ఆదినా రాయణ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక లక్ష్మీనగర్లో చేపట్టిన ఈ కార్యక్రమం సంధర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ చలి తీవ్రంగా వున్న ప్రస్తుత కాలంలో దుప్పట్ల ఆవశ్యకతను గుర్తించి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కళాకారులు మంగమ్మ, లక్ష్మీరాజ్యం, నాగలక్ష్మి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నెలల ఆడశిశువు మృతి : తల్లడిల్లిన మాతృమూర్తి

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్సికి గురువారం వైద్యసేవలకు తీసుకుని వచ్చిన ఐదు నెలల ఆడశిశువు మృతి చెందింది. చెరుకుంపాలెం పంచాయతీ మిర్యాల వీధి గ్రామానికి చెందిన మిరియాల లోవమల్లిక అనే గిరిజన మహిళ ఐదు నెలలు క్రితం కాకినాడ జిల్లా ఏలేశ్వరం సిహెచ్సిలోమొదటి కాన్పుగా ఆడశిశువుకి జన్మనిచ్చింది. ఈనెల 21 తేదీన శిశువు రొంప, దగ్గుతో ఉండటంతో జెడ్డంగి పిహెచ్సికి తీసుకుని వచ్చారు. శిశువుకి వైద్యసేవలను అందించి ఆక్సిజన్ పట్టామని డా.సుజి అన్నారు. మరలా 22 తేదీన గురువారం శిశువు తీవ్ర అస్వస్థతతో ఉండటంతో జెడ్డంగి పిహెచ్సికి తీసుకుని వచ్చేసరికి శిశువు చనిపోయినట్లు డా.సుజి ధ్రువీకరించారు. కంటికి రెప్పలా కాపాడుకున్న తమబిడ్డ చనిపోవడంతో మాతృమూర్తి బాధ పిహెచ్సి వద్ద ఉన్నవారినంతా కలచివేసింది. ఏలేశ్వరం ఒప్రవేటు హాస్పటల్లో శిశువుకి వైద్యసేవలు పొందినట్లు వైద్యాధికారిణి అంటున్నారు. చనిపోయిన శిశువు, తల్లిని ఐటిడిఏ అంబులెన్స్లో మిరియాలవీధి పంపారు.

## ఎల్ఐసీ ఏజెంట్ల భవన నిర్మాణానికి రూ.10 లక్షలు

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



చోడవరానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్లు అంతా కలిసి చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ భవనానికి గ్రాంట్ మంజూరు చేయాలని విన్నవించగా వెంటనే స్పందించి చోడవరం ఎల్ఐసీ ఏజెంట్ల భవన నిర్మాణానికి రూ.10లక్షల ఎమ్మెల్యే గ్రాంట్ నుంచి నిధులు ఇస్తామని ధర్మశ్రీ హామీ ఇచ్చారు. ఏజెంట్లు అందరూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మశ్రీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బెన్నవోలు సర్పంచ్ ముడెడ్ల శంకరరావు, ఎల్ఐసీ ప్రతినిధులు మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నానాజీకి అరుదైన గౌరవం

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



హైదరాబాద్లో జాతీయ కళాకారుల సదస్సులో అనకాపల్లి జిల్లా చోడవరం ప్రాంతానికి చెందిన రాయవరపు నానాజీకి వైస్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ రాయవరపు నానాజీని ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వాయిద్య కళాకారులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం జరుకున్నారు. ఈ సందర్భంగా ఆడమ్స్ స్కూలులో విద్యార్థులు గణిత శాస్త్రమునకు సంబంధించిన పలు రకాలైన మోడల్స్ తయారు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ గణితశాస్త్ర నిపుణులు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మరియు లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శేషగిరిరావు విచ్చేశారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు కమల మరియు కుమారి లిఖిత పర్యవేక్షణలో విద్యార్థులు తయారు చేసిన మోడల్స్లను ఆనందించారు. తదనంతరం స్కూలు కరస్పాండెంట్ బద్రి మహంతి ముఖ్య అతిథిని సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శేషగిరిరావు మాట్లాడుతూ గణిత శాస్త్రం మన జీవితంలో ఒక భాగమన్నారు. రాబోయే రోజులలో గణిత శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత వుంటుందన్నారు. గణిత శాస్త్రం లేనిదే కంప్యూటర్ శాస్త్రం లేదని తెలియజేశారు. కంప్యూటర్ శాస్త్రం కూడా గణిత శాస్త్రం మీదే ఆధారపడి వుందని ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ రజిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మిదేకి విశేష పూజలు

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



భక్తులు, మహిళల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా చరిత్ర ప్రసిద్ధి పొందిన స్వయంభూ శ్రీ లక్ష్మమ్మ పేరంటాలు తల్లికి మార్గశిర మాసం 5వ గురువారం సందర్భంగా వేకువజాము నుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆధ్వర్యంలో శ్రీ సూక్త పూర్వకంగా లక్ష్మమ్మకు పంచామృతాలు తోను, పసుపు కుంకుమల తోను మహిళల చే అభిషేకాలు జరిపించారు. చరిత్ర ప్రసిద్ధి గాంచిన స్వయంభూ దేవత గా పూరాణాల్లో స్థానం పొందిన ఇక్కడ లక్ష్మమ్మను దర్శించుకునేందుకు పట్టణ నగర ప్రాంతాల నుంచే కాక చోడవరం చుట్టుపక్కల వున్న సుమారు 40గ్రామాలకు పై భక్తులు మహిళలు ఇక్కడకు వస్తుంటారు. ఆఖరు గురువారం సందర్భంగా భక్తులు దాతలు సహకారంతో భారీ అన్న సమారాధన జరిపించారు. సాయంత్రం అమ్మవారు ఊరేగింపు నంతరం స్వస్తి పలకుతారని ఆలయ చైర్మన్ నున్న గోపాలం తెలిపారు. కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్లో రామానుజన్ జయంతి వేడుకలు

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బీ.రవికళ ఆధ్వర్యంలో శ్రీనవాసరామానుజన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తోపాటు కమిటీ చైర్మన్ వసంత, సునీత, మల్లీశ్వరి, రత్నమాల, సంధ్యా, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి భూమి పూజ

చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త



స్థానిక లక్ష్మీపురం వెళ్లే రోడ్డులో ఎల్ఐసీ ఏజెంట్ల భవనం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్రాజు భూమి పూజ చేశారు. గతంలో ఈయన ఎల్ఐసీ ఏజెంట్ల భవనం కోసం 320చదరపు గజాలు స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ భవన నిర్మాణానికి రాజు చేత ఏజెంట్లు యూనియన్ సంఘం భూమిపూజ జరిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ భవన నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ టీ.శ్రీను, ఎల్ఐసీ ఏజెంట్లు టీ.నూకరాజు, శంకరరావు, సురేష్కుమార్, నర్సిబాబు, శ్రీనివాసరావు, అమ్మతల్లి నాయుడు దేవరపల్లి వెంకట అప్పారావు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఘనంగా భారత జాతీయ గణిత దినోత్సవం

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



గురువారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల అకడమిక్ ఆఫీసరు మొకరాల శ్రీనివాస్ అధ్యక్షతన భారత జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం జరిగింది. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి హెచ్.ఎం శ్రీనివాస్, దినకర్ పూలమాలలను వేసారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ పుట్టినరోజును భారత జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని అన్నారు. 22 డిసెంబరు 1887సం.లో ఎరోడ్లో జన్మించిన ఆయన 20 శతాబ్ధంలో ప్రపంచంలో గొప్ప గణిత మేదావుల్లో ఒకరని తెలిపారు. శాస్త్రీయమైన శిక్షణ లేనప్పటికీ గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు అవిరామ బిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేసారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొకరాల శ్రీనివాస్, దినకర్, వజ్రపు చిన్నబ్బాయి, జంపా రాంబాబు, యం.అప్పారావు, కొచ్చా అర్జున్, పెంటన్నదొర, సన్యాసిరావు, మొల్ల కృష్ణ, శేఖర్బాబు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు..

## పాడేరు ఘాట్లో రెండు వాహనాలు ఢీ

### ఇన్నోవా వాహనం ముందు భాగం ధ్వంసం

పాడేరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త



గురువారం పాడేరు ఘాట్ రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న ఇన్నోవా కారు,బలోరా పికప్ వాహనం ఢీకొన్నాయి, ఈ ప్రమాదంలో ఇన్నోవా వాహనం ముందు భాగం ద్వంసం కాగా పికప్ వాహన పాక్షికంగా ద్వంసం అయింది.అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు స్టేషన్ అందలేదని పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## 27న అరకులో జరిగే డీఎల్ఓ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

అరకులోయ, డిసెంబర్ 22, ప్రభాతవార్త



అరకులోయ లో ఈ నెల 27 వ తేదీ మంగళవారం నాడు జరగనున్న దండకారణ్య విమోచన సమితి 28వ ఆవిర్బావ దినోత్సవాన్ని జయ ప్రదం చేయాలని కోరుతూ దండకారణ్య విమోచన సమితి వ్యవస్థాపకులు చెండా ఏలియా, దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మాణిక్యం, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఎల్ బి కామేశ్వరావు, డిఈఓ, డిఎల్ఓ అడ్వైజర్ చెండా కేశవ్, డిఈఓ ఫైనాన్స్ సెక్రటరీ రాజబాబు, దండకారణ్య విధ్యార్ధి సమితి రాష్ట్ర అధ్యక్షులు నన్ని జాన్ బాబు, డిఈఓ కార్యదర్శి సూర్య ప్రకాష్, భీమరాజు, దండకారణ్య విమోచన సమిచి జిల్లా ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీ ఎం రమేష్ కుమార్, దండకారణ్య విధ్యార్ధి సమితి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సీదరి అంజలి రావు తదితరులు ఆహ్వాన పత్రికను విడుదల చేసారు. ఈ మేరకు గురువారం స్థానిక గిరిజన భవనంలో జరిగిన కార్యక్రమంలో డిఎల్ఓ వ్యవస్థాపకులు చెండా ఏలియా ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. ఆదివాసుల సంపద ఆదివాసులకే దక్కాలని, సాంఘిక, ఆర్ధిక, రాజకీయ, సాంస్కృతిక దోపిడిల నుండి విముక్తి కలిగించాలన్న లక్ష్యంతో 1994 డిసెంబర్ 27వ తేదీన దండకారణ్య విమోచన సమితి (డిఎల్ఓ)ని స్థాపించడం జరిగిందన్నారు. భారతదేశంలోని ఆదివాసులందరూ ఏకమవుదామని, రాజ్యాదికారం ను సాదించుకుందామని పిలుపు నిచ్చారు. ఆదివాసీ ప్రత్యేక స్వయం పాలన కల్గిన దండకారణ్య రాష్ట్రం ప్రకటించాలని, 1958లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దండకారణ్య డెవలెప్మెంట్ అధారిటీ సంస్థ (డిడిఏ) పునరుద్ధరించి దండకారణ్య భూబాగాన్ని ఏకీకృతం చేయాలని, ఆయా రాష్ట్రాలలో అంతర్భాగంగా ప్రస్తుతం ఉన్న 5వ షెడ్యూల్ భూభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాల పెత్తనం నుండి విముక్తిని కలిగించాలని, 5వ షెడ్యూలు భూభాగంలో సాధారణ ప్రభుత్వ యంత్రాంగం పెత్తనం నుండి విముక్తిని కలిగించాలని, ఆదివాసీ ప్రత్యేక పాలన యంత్రాంగం మాత్రమే 5వ షెడ్యూల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. 5వ షెడ్యూల్ భూభాగంలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఆదివాసులతోనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిఈఓ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యం మాట్లాడుతూ సామ్రాజ్యవాద ఆదివాసేతర బానిసత్వ సంకెళ్ళు నుంచి విడుదల పొందుదామని, ఆదివాసీ ప్రజాతంత్ర ఉద్యమాల్ని నిర్మిద్దామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎల్బి కామేశ్వరావు, చెండా కేశవ్, నన్ని జాన్బాబ్, సూర్య ప్రకాష్, ఎం రమేష్లు మాట్లాడుతూ అరకులోయ మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిదిలోకి వచ్చే వైష్ణోయ్ రిసార్ట్స్ వద్ద ఈనెల 27న జరిగే దండకారణ్య విమోచన సమితి 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## విజ్ఞానాన్ని అందరికీ పంచడానికే గిరి విజ్ఞాన సంబరాలు

### ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి-జోనల్ స్థాయి గిరిజన విజ్ఞాన సంబరాలు ప్రారంభం-270 ప్రాజెక్టు విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు

పాడేరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త



గిరిజన విద్యార్థుల విజ్ఞానాన్ని అందరికీ పంచడానికే గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహిస్తున్నామని పాడేరుఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి పేర్కొన్నారు. గిరి పుత్రుల్లో అపారమైన ప్రజ్ఞాపాఠవాలు దాగి ఉన్నాయన్నారు. స్థానిక నెంబర్-1 ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలలో జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పిఓ గోపాలకృష్ణ మాట్లాడుతూ గిరి విజ్ఞాన సంబరాల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని పిఓ తెలిపారు.క్రీడలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నేర్పిస్తాయన్నారు. గత ఏడాది కంటే భిన్నంగా ఈ ఏడాది రూ/- 32 లక్షల రూపాయల వ్యయంతో గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించడం జరుగుతుందని పిఓ రోణంకి తెలిపారు. పాడేరు, అరకువేలీ, పెదబయల, చింతపల్లి మండల కేంద్రాల్లో జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించి ఈనెల 28,2 9, 30 తేదీలలో స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఎ స్థాయిలో గిరివిజ్ఞాన సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల గిరిజన విద్యార్థులను శ్రీహరి కోటకు విజ్ఞాన యాత్రకు పంపించామని ఆయన తెలిపారు. తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో క్రీడలను పిఓ ప్రారంభించారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లను పిఓ గోపాలకృష్ణ పంపిణీ చేసారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు,హుకుంపేట జెడ్పీటిసి రేగం మత్స్యలింగం,సహాయ గిరిజనసంక్షేమ శాఖ అధికారిఎల్.రజని, మండల విద్యాశాఖ అధికారిణి సిహెచ్సరస్వతీదేవి, ప్రధానోపాధ్యాయులు జివివి ప్రసాద్,రీమలి జాన్,ఉపాధ్యాయులు ఎంఎస్ ఆంజనేయులు,ముఖి శేషాద్రి,తాంగుల రంగారావు,పాంగి చిట్టిబాబు,ఆర్,ధర్మన్నపడాల్,డి.ప్రదీప్చంద్ర, ఎం.బాలరాజు, ఎస్.సింహాచలం,హెచ్ఎం మంజుల,ఎం.గంగాభవానీ,పిడిలు,పిఈటిలు ప్రభాకర్రావు, కె,వైకుంఠరావు, బాస్కర్,రేగం పూర్యనారాయణ, కుర్తాడ రామారావు,సోమెలి సింహాచలం,వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త.



రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో 75,76వార్డులలో ఎస్సీ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ఈరెండు వార్డుల్లో ఎస్సీ కాలనీ కమ్యూనిటీహాల్లో తెలుగుదేశం ప్రభుత్వంలో పెండింగులో ఉండిపోయి వర్కులు పూర్తి చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో నాయకులు గొందేశి శ్రీనివాసరెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గంగులూరి రోజారాణి, కాకినాడ పెంటారావు, కనితి శివ, మహేష్, ప్రదీప్చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యమం మరింత ఉధృతం

### అన్ని ప్రాంతాల్లో ప్రజా చైతన్య యాత్రలు-ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్

గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం సాగుతుందని దీనిని అడ్డుకోవల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు ముందుకొచ్చి ఉద్యమంలో పాల్గొని ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చేయాలని లేదంటే చరిత్రహీనులుగా మారుతారన్నారు. స్టీల్ప్లాంట్కు అప్పులు తప్పా నష్టాలు లేవన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వరంగ సంస్థలు కీలకమన్నారు. సొంతగనులు లేకపోయిన ప్లాంట్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలు, ప్లాంట్ సమస్యలను ఢిల్లీలో ఉక్కు శాఖ మంత్రి, కార్యదర్శికి విన్నవించామన్నారు. అధ్యక్షుడు నీరుకొండ నామచంద్రరావు మాట్లాడుతూ కార్మిక సమస్యలను వేతన సవరణ చేసే విషయంలో ప్రస్తుత గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, గత గుర్తింపు సంఘం సీఐటీయూ పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజా చైతన్య యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, బీఎన్ రాజు, కొవిరి అవతారం, గొందేశి ప్రభాకర్రెడ్డి, ఎల్వీ రమణయ్య, పోతారెడ్డి, మంత్రి గోపినారాయణ, వెంకటరాఉ, రాథోడ్, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విశాఖ ఎయిర్పోర్టులో విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మీ మంగళహారతి ఇచ్చి, పుష్పగుచ్చెంతో ఘనస్వాగతం పలికారు.**

**(గాజువాక, ప్రభాతవార్త)**



## ప్రజా సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన కసిపల్లి

గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును విశాఖ ఎయిర్పోర్టులో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. స్థానిక స్టీల్ప్లాంట్, ఫార్మా నిర్వాశితులు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. ముఖ్యమంగా జగనన్న ఇళ్ల పట్టాలబ్ధిదారులను 35వేల రుపాయలు కట్టాని ప్రభుత్వం ఆర్పీల ద్వారా ఒత్తిడి తీసుకువస్తున్నారని అనేకమంది పెన్షన్ దార్లును 3వందల యూనిట్లు దాటిందని, 1000స్కేర్ మీటర్ల భూమి కలిగి ఉన్నారని తప్పుడు సర్వేలతో తొలగిస్తున్నారని ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారని చంద్రాబాబు దృష్టికి కసిపల్లి తీసుకెళ్లారు. చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను బాధ్యతగా తీసుకొని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి బలంగా టీడీపీ వాయిస్ వినిపించాలని అలాగే ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను, నిర్ణయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని సూచించారు. సైకో పాలనపోవాలి సైకిల్ పాలన రావలి అని అన్నారు.

## అంగరంగ వైభవంగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

### జగన్ అంటే సేవకుడు - సేవకుడు అంటే జగన్ - 30 సంవత్సరాలు సిఎం ఆయనే - పట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే గొల్లబాబూరావు - క్రీడాకారులకు బహుమతుల పంపిణీ

నక్కపల్లి/పాయకరావుపేట/ ఎస్.రాయవరం,డిసెంబర్22,ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు కార్యక్రమాలను, ఆటల పోటీలు సేవా కార్యక్రమాలు, అన్నధానం పలు దేవాల యాల్లో పూజలు, అంగరంగ వైబవంగా శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు నాయకత్వంలో ఆ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నక్కపల్లి మండలం సారిపల్లివానిపాలెం వద్ద జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న శాసన సభ్యులు గొల్లబాబూరావు కేక్ కట్చేసి ముఖ్యమంత్రిని నిండు నూరేళ్ల ఆ దేవుడు ఆశీర్వదించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సభలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ జగన్ అంటే సేవకుడు, సేవకుడు అంటే జగన్ అనే విధంగా ఈ రాష్ట్రంలో ప్రతీ ఒక్క వైఎస్సార్ కార్యకర్త ఉండేటట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ముందుకు నడిపిస్తూ వస్తున్నారని అన్నారు. ఆయన చేస్తున్న సేవ పేద, బడుగు బలహీన వర్గాల్లో ఎన్నికటికీ చెరిగిపోదని, ఇటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి 30 సంవత్సరాలు పాటు ఉంటే అందరం బాగుంటామని ప్రజలు ఆశిస్తున్నారని, అది ఖాయమని అన్నారు.



2024 ఎన్నికల్లో 175 స్థానాలతో సింగిల్గా రెండోసారి ముఖ్యమంత్రిగా అడుగుపెడతారని, ఆయనకు దేవుడు ఆశీస్సులు, తండ్రి ఆశీస్సులు ఉన్నాయన్నారు. అన్నిటికంటే ముఖ్యం గుండెల్లో పెట్టుకొని ఆరాధించే ప్రజలు కూడా ఉన్నారని, అదే మన జగనన్న సేవకు నిదర్శనమన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి తాగునీరు అందించే బాధ్యత, అందరికీ వైద్యం అందించే బాధ్యత, అర్హత ఉన్న వారికి ఇళ్లుకంటించే బాధ్యత నాదని అన్నారు. డిగ్రీ కళాశాల మంజూరు, భవన నిర్మాణానికి నిధులు మంజూరైందంటే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చలవని, ఆయన రుణం తీర్చుకోలేనిదన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుకోవాలి, ఆర్ధికంగా స్థిరపడాలి, పేద బడుగు బలహీన వర్గాల ముఖాల్లో చిరునవ్వు కనిపించాలి, ఇదే జగనన్న లక్ష్యమని, అది అడ్డుకొనేందుకు ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా జగన్కు ప్రజల బలం ఉన్నంత సేపు గాలికి కొట్టుకుపోతాయని అన్నారు. మండల వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి నాయకత్వంలో ఎమ్మెల్యే బాబూరావును ఘనంగా సత్కరించారు. 2024కి మీరే మా ఎమ్మెల్యే అంటూ నాయకులు ప్రసంగించారు. సిఎం జన్మదినం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ముగ్గుల పోటీల విజేతలకు సిఎం కప్తో పాటు నగదు బహుమతిని అందజేశారు. కబడ్డీ పోటీల్లో ఉపమాక శివారు సారలిపల్లివానిపాలెంకు చెందిన క్రీడాకారులు ప్రధమ స్థానంలో విజేతలుగా నిలవడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు, సింహాచలం దేవస్థానం బోర్డు ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నంలతో పాటు పార్టీ నాయకులు పోలీశెట్టి పెద ఈశ్వర రావు, బొల్లం బాబ్జీ, యలమంచిలి తాతబాబు, గొర్లబాబూరావు, నాగరాజు, చేకూరి శ్రీరామచంద్రరాజు, గొర్ల నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, దేముళ్లు, ఎరిపల్లి నగేష్, శ్రీపతిరాజు, అల్లు రమణ, గొర్ల నాగ అప్పలరాజు, ప్రకాష్లతో పాటు జంబోరాజు, కర్రి చినబ్బాయి, బచ్చల రాజు, కురందాసు నానాజీ, పలువురు పార్టీ నాయకులు, వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

09th page:Layout 1 23/12/22 11:35 PM Page 1



## అర్హతే ప్రామాణికంగా పక్షపాతం లేకుండా చేస్తున్న పరిపాలన



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్‌తో కలిసి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె



రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి చదువుకోవాలని తపన తాపత్రయం ఉన్న ప్రతి విద్యార్థి కూడా వారి కోరిక మేరకు ఉన్నత విద్య వరకు కూడా ప్రభుత్వమే చేయుతనివ్వాలి ప్రభుత్వమే ఆ కుటుంబాలకు అండగా నిలబడాలి తద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి అక్క చెల్లమ్మల కుటుంబంలో సుఖ సంతోషాలు నింపాలని ఏకైక సంకల్పంతో విద్యావ్యవస్థ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మార్పులు తీసుకువచ్చారని అన్నారు. గురువారం కడుపులో పడ్డ పిల్లలు దగ్గర నుంచి వృద్ధాప్యంలో ఉన్న అవ్వా తాతల వరకు కూడా నవరత్నాలు ద్వారా కులాలకు మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా నా కుటుంబంతో సమానం సంక్షేమం విషయంలో గాని అభివృద్ధి విషయంలో గాని పక్షపాతం లేకుండా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శాంతికుమారి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేముడుబాబు, బోగవల్లి గోవింద్ సారిపల్లి, సంతోష్, సమ్మెట్ల వెంకటేశ్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు తదతరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలన్నదే జగన్ ఆశయం

### విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి విడదల రజని



ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని జిల్లా ఇంచార్జ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజనీ అన్నారు. ఈమేరకు గురువారం స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లాపరిషత్ పాఠశాలలో 800 మంది విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి విడదల రజనీ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ



పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే జగన్ ఆశయమని, ఏ ఒక్క విద్యార్థి చదువుకు పేదరికం అడ్డురాకుడదనే ఆలోచనలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకనుక పథకాలు అందించి, నాడు-నేడు పథకం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేసే దిశగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలకు కోటి రూపాయలు అందించి పాఠశాలలను అభివృద్ధి చేశారని అన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జున, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, జిల్లా విద్యాశాఖధికారిణి చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస్ రామానుజన్ 135వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వకళాపరిషత్ గణిత విభాగాధిపతి డాక్టర్ జి.నానాజీరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఐ.విజయబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని గణితంలో ప్రావీణ్యం సంపాదిస్తే జీవితంలో అత్యున్నతమైన స్థానానికి చేరుకుంటారని గణితంలో పరిశోధనలు చేసే విధంగా ప్రతి విద్యార్థి ప్రయత్నించాలని కోరుతూ శ్రీనివాస్ రామానుజన్ గణితంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ జి.నానాజీ రావు మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని పరీక్షలలో ఎక్కువ మార్కులు పొందాలని అన్నారు. గణితాన్ని విశ్లేషణాత్మకంగా విషయాన్ని అవగాహన చేసుకుంటూ నేర్చుకోవాలని గణితంలో ఉండే ప్రాథమిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో అన్నివిభాగాధిపతులు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి, డా.వి సుధీర్, డా.భగవాన్, డా.పి ఉమామహేశ్వరరావు, డా.రమేష్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, అకడమిక్ కోఆర్డినేటర్ డా సిహెచ్.లలిత, అధ్యాపకులు, విశేషంగా విద్యార్థులు పాల్గొన్నారు.

## అదగొట్టిన కెల్ల టీమ్

### సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన కెల్ల విక్టరీ బాయ్స్



ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఎంవీపీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈస్ట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆరిలోవ 13వ వార్డుకు చెందిన కెల్ల విక్టరీ బాయ్స్ టీమ్ విజేతలుగా నిలిచారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 17వ వార్డు గెడల లావణ్య టీంపై కెల్ల విక్టరీ బాయ్స్ టీం విజయం సాధించింది. దీంతో ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అక్కరమాని విజయనిర్మల చేతుల మీదుగా కెల్ల టీం క్రీడాకారులు రూ. 50 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫిని అందుకున్నారు. మొత్తం 32 టీమ్‌లు సీఎం కప్ పోటీల్లో పాల్గొన్నారు.

## బైజూస్ అవకతవకలపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలి

### టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దివాలా తీసిన సంస్థ బైజూస్ కు మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్ తక్షణమే విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంటెంట్ విషయంలో ఎవరు అభిప్రాయాలు తీసుకోలేదని నిపుణులతో సంప్రదించలేదని ఒకవేళ సంప్రదించి ఉంటే అది బయట పెట్టాలని నాగజగదీష్ అన్నారు. ఎవరితో సంప్రదించకుండా ప్రభుత్వంలో ఉండే వారే దానిని నిర్ణయిస్తే అది వ్యాపార సంబంధం రావాదేవీలపై విద్యాపరమైన సంబంధం కాదని నాగజగదీష్ అన్నారు. ప్రభుత్వం విద్యపై బైజూస్ పెత్తనాన్ని అంగీకరించ రాదన్నారు. వందల కోట్ల రూపాయల అమ్ముడై నిపుణుల బైజూస్ కట్టబెట్టడం సరి కాదని తక్షణం దీన్ని రద్దు చేయాలని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం నాడు కూడా ట్యాబ్‌ల పంపిణీ మునుగుల్లో తనకున్నా భారీ బర్త్ డే గిఫ్ట్ ఇచ్చుకున్నారు కంసు మామ జగన్ రెడ్డి, ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మరో 420కంపెనీ బైజూస్‌తో చేతుల కలిపి చేపట్టిన ట్యాబ్‌ల పంపిణీకి అందుకు నిదర్శనమని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 4,59,564మంది 8వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకోసం చేపట్టిన 5,18,740 ట్యాబ్‌ల పంపిణీ అసాంతం కుంభకోణమయమేనని ట్యాబ్‌ల కొనుగోళ్లలో కంసమామ రూ. 221కోట్ల స్వాహాచేశారని తెలిపారు. రూ.9వేలకు రూ. 13,262కి కొని ఏకంగా ఎకరా 221కోట్ల విలువైన భారీ బర్త్ డే గిఫ్ట్ కొట్టేశారని మండిపడ్డారు. పాఠ్య పుస్తకాల భోధనకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు భోధన పేరుతో వేధిస్తున్నబైజూస్ సంస్థ తప్ప మరే సంస్థ జగన్ రెడ్డికి దొరకలేదా అని ప్రశ్నించారు. బైజూస్ వేధింపులపై నేషనల్ కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్‌కు ఫిర్యాదులు అందింది నిజంకాదా, అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కింతాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



కోటపాడు (అల్లిపురం), డిసెంబర్ 22, ప్రభాతవార్త

మాడుగుల నియోజకరవర్గం కోటపాడు మండలం కింతాడ గ్రామ సచివాలమం పరిధిలోని గొల్లలపాలెం, జోగన్నపాలెం, మేరకు రామచంద్రపురం, రాములమ్మపాలెం, బత్తివానిపాలెం, గొంపవానిపాలెం, గ్రామాలలో గడప



గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గడప గడపకు పర్యటనలో భాగంఘా తొలుత శ్రీకృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహాజంచి అధికారాలను వెంటబెట్టుకుని ప్రతి గడపగడపకు వెళ్ళి పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రేనేజీ వ్యవస్థ విద్యుత్ స్తంభాలను మంత్రి స్వయంగా వెళ్ళి పరిశీలన చేశారు. ఎక్కడ ఏ అవసరం ఉందనేది స్వతహాగా గ్రహించి వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలను చేశారు. గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకునివచ్చిన పలు సమస్యలను సత్వరమే పరిష్కరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుకు పలకలను అందజేశారు. కింతాడ సచివాలయం పరిధిలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటివరకూ 16.18 కోట్ల రూపాయలతో వివిధ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేశామని జల్ జీవన్ మిషన్ ద్వారా 2.34 కోట్ల ఖర్చుతో ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేశామని అరకొరా ఉన్న వాటిని కూడా త్వరలో పూర్తి చేయనున్నట్టు మంత్రి తెలిపారు. తదుపరి గొంపవానిపాలెం మండలం పరిషత్ ఆదర్శప్రాథమికోన్నత పాఠశాలలో 13.94 కోట్ల రూపాయలతో నవీకరించిన నాడు-నేడు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## నాగావరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

### భాగంగా పేదరికంతో బాధపడుతున్న వృద్ధునికి ఆర్థిక సహాయం - వలంటీర్లలకు వాటర్ ప్రూఫ్ బ్యాగ్‌ల అందజేత





అనకాపల్లి (అల్లిపురం), డిసెంబర్ 22, ప్రభాతవార్త

మునగపాక మండలం నాగవరం సచివాలయం నాగావరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) నిర్వహించడమైదని జగనన్న మూడేళ్ళపాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పధకాలు అందలేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం తక్షణమే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమం నాగవరం గ్రామంలో కడు పేదరికంలో వుండి అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడికి 5వేల రూపాయలు ఎమ్మెల్యే తేజ తమ సొంత నిధులనుంచి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలుచేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను యువ నాయకుడు తేజ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మండలాలు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఎంవీవీకి వినతి



గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త.

హిందూస్తాన్ షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ నాయకులు ఢిల్లీలో గురువారం విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎల్ఎం సీరిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని చర్చలు జరిపి, డిఫెన్స్ మినిస్టర్‌తో కలిసి తమ సమస్య పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని కోరారు.

## అవినీతి నిర్మూలన వారోత్సవాలు



గాజువాక, డిసెంబర్22, ప్రభాతవార్త.

అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కిరెడ్డిపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు పోస్టర్ , వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. అనంతరం విజేతలైన విద్యార్థినీ, విద్యార్దులకు గెయిల్ కంపినీ ప్రతినిధులు, పాఠశాల హెచ్ఎం కాంతం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్దులను వ్యాయామ ఉపాధ్యాయులు ఇస్మాయిల్ అభినందించారు. కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్దులు పాల్గొన్నారు.

## 25న విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం పిక్నిక్ విజయవంతం చేయండి

### విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఈనెల 25వ తేదీన విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే పిక్నిక్ ను విజయవంతం చేయాలని కోరుతూ సంక్షేమ సంఘ పెద్దలతో వైసీపీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. యాదవ్ కుల వనభోజన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు మధురవాడ జాతర వద్ద హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణం



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

అత్యంత వైభవంగా శ్రీనివాస్ కళ్యాణం ఎంవిపి కాలనీ టిటిడీ కళ్యాణ మండపంలో శ్రీహరి సేవ వాలంటీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లోకకళ్యాణార్ధం మంగళ ధ్వని వేద మంత్రాలులతో పాంచరాత్ర సాంప్రదాయంలో జి శేషాచార్య స్వామి బృందం 15వ శ్రీనివాస్ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భక్తజనులను ఉద్దేశించి ప్రసంగిస్తు తల్లిదండ్రులు తమ పిల్లలకు హైందవ సంస్కృతి సాంప్రదాయల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పిల్లలను చక్కగా చదివించి అత్యున్నతులుగా తీర్చిదిద్దడమే కాకుండా ఆలయాలలో అధ్యాత్మిక సేవ చేసే భాగ్యాన్నికూడా కల్పించాలని పేర్కొన్నారు. ఫలితాల్ని ఆశించకుండా ఈ సృష్టిలో ఆధ్యాత్మిక నిలయాలుగా బాసిల్లుతున్న ఆలయాలకు శ్రీహరి సేవకులు సేవ చేయడం ప్రశంసనీయం అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీహరి సేవ అధ్యక్షులు ఎన్ అప్పారావు, వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్ హిమాంసుప్రసాద్ సూరిశెట్టి శ్రీనివాస్ వివిధ ప్రాంతాల నుంచి శ్రీహరి సేవకులు 1500 మందికి పైగా పాల్గొన్నారు.

## ఎన్నేళ్లకో 'హరిదాసు'.. పులకరించె 'మనస్సు'

### సంక్రాంతి కళ వచ్చిందంటూ గ్రామాల్లో హర్షాతిరేకాలు



కొయ్యూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

'ఎన్నేళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు..హరిదాసు కనిపించె మాకళ్లకు' అంటూ మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఈ గ్రామాల్లో సంక్రాంతిపండగకు ముందు సరిగ్గా నెలరోజుల నుండి హరిదాసు సాంప్రదాయబద్ధంగా సంచరిస్తూ పాటలుపాడేతూ భజనచేసేవారు అయితే గత పదిసంవత్సరాలుగా హరిదాసు కానరాలేదు. దీనితో గ్రామాల్లో పండగకళే లోపించిందంటూ సాంప్రదాయ పండగప్రియులు విచారం వ్యక్తంచేసేవారు. అయితే ఎట్టకేలకు ఇన్నేళ్లతరువాత హఠాత్తుగా ఈ సంక్రాంతికి హరిదాసు పాటలుపాడుతూ గ్రామాల్లో సంచరించడంపై గ్రామస్థులు ఆనందంతోపాటు సంబ్రమాశ్చర్యాలను వ్యక్తంచేస్తున్నారు. కొంతమంది భక్తులు హరిదాసును మొక్కుతూ తమ భక్తిభావాన్ని అనందాన్ని చాటుకుంటున్నారు.

## మునగపాక హైస్కూల్‌లో బైజుస్ కంటెంట్‌తో ట్యాబ్లు పంపిణీ

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు



అల్లిపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మునగపాక మండలం మునగపాక హైస్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 8వ తరగతి విద్యార్థిని



విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్లు పంపిణీ కార్యక్రమంలో గురువారం యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ)లు పాల్గొన్నారు. అనంతరం తేజ చేతుల మీదుగా ట్యాబ్లు పంపిణీ చేయడం అయినది అనంతరం పాఠశాల నందు విద్యార్థులకు అందిస్తున్న భోజనం బాగుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే, తేజలు మండల నాయకులు కూడా అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో విద్యార్థులు టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి(అల్లిపురం) డిసెంబర్ 22, ప్రభాతవార్త

పేద విద్యార్థులకు డిజిటల్ విద్య విధానంలతో కూడిన పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా మెరుగైన చదువుల ఉన్నత చదువులు ప్రతి పేద విద్యార్థి అందుకునేలా ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా విధానానికి నాంది పలికిన మనసున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తరగతిలో చెప్పే పాఠాలు ఇళ్లకు వెళ్ళకు వెళ్ళక మరింత క్షుణంగా సులభంగా నేర్చుకునే వెసులుబాటును బైజ్యూస్ పాఠ్యాంశంతో కూడిన ట్యాబ్‌లను అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులు మరింత ప్రతిభావంతంగా రాణించేందుకు మాతృభాషతో ఆంగ్లం భాషనను అనర్గళంగా మాట్లాడే స్థాయిలో నేటి విద్యార్థుల సిద్ధం అయ్యారు అని అన్నారు. దేవరాపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలాలకి చెందిన నాలుగు పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను మంత్రి అందజేశారు. సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు సందర ్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్, అధ్యక్షులు కీలపర్తి రాజేశ్వరి భాస్కర్ జడ్పిటిసీ కర్రి సత్యం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 79వ వార్డులో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం



లంకెలపాలెం, డిసెంబర్22, ప్రభాతవార్త

ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం 79వ వార్డు లంకెలపాలెంలో గురువారం మరిడిమాంభ కాలనీలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హైస్కూల్ వైస్ చైర్మన్ కాటకోటి వసంత, ఎర్ర కోటేశ్వరరావు, దాసరి రామారావు, కర్రి జువ్వలు, తురసాల శ్రీనివాసరావు, దనకొండ చంద్రరావు, చిట్టిబోయిన అప్పారావు, పీవీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కశింకోటలో గడప గడపకు మంత్రి అమర్‌నాథ్



కశింకోట డిసెంబర్ 22,ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గురువారం పాల్గొన్నారు. ముందుగా కశింకోట సెంటర్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కశింకోట పురవీధులలో మంత్రి అమర్‌నాథ్ పర్యటించి ప్రతి ఒక్కరినీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పంపిణీ తీరును వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కశింకోట గ్రామాభివృద్ధికి మండలంలో ఏ గ్రామానికి ఇవ్వలేదని తెలిపారు. కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు బురవజల్లే కార్యక్రమం చేపడుతున్నారన్నారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు ఆద్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి అర్హులైన వారికి వైఎస్సార్ హౌసింగ్ ఇంటి పట్టాలను అందజేశారు. విద్యార్దులకు పంపిణీ చేశారు. అనంతరం గవరపేటలో గల కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంత్రి జయరజని, ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యానాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, అనకాపల్లిఎంపీపీ గొర్లి సూరిబాబు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతిశ్రీనివాసరావు,పీటర్ వైజ్‌మేన్ పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై గీతం పరిశోధనలు అత్యుత్తమం

### అమెరికన్ వైద్య నిపుణుల ప్రశంసలు



రుషికొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కేన్సర్ పై జరుగుతున్న పరిశోధనలు అత్యుత్తమంగా ఉన్నాయని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ హెల్త్ సైన్స్ సెంటర్ నిపుణులు ప్రొఫెసర్ జె కె విశ్వనాథ్, ప్రొఫెసర్ లావణ్య ప్రశంసించారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయాన్ని గురువారం సందర్శించి. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన ్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ పరిశోధకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె విశ్వనాథ మాట్లాడుతూ అమెరికాలోని వైద్య సమాచార నిర్వహణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ కన్సోర్టియం (ఎయిమ్) తరుపున ఎలక్ట్రానిక్ హెల్ రికార్డు డేటా సమీకరణ పరిశోధనల వివరాలను తెలియజేశారు. గీతంలో జరుగుతున్న కేన్సర్ పరిశోధనలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయని పరిశోధకులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ గీతంలో 1500 మంది పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై అధ్యయనాలు చేస్తున్నారని 122 పేటెంట్‌లకు గీతం పరిశోధకులు దరఖాస్తు చేశారని 22 పరిశోధనా కేంద్రాలు 271 పరిశోధన ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని తెలిపారు. దాదాపు రూ.50 కోట్ల రూపాయలతో పరిశోధనా విభాగాలను ఆధునికీకరిస్తున్నామని వెల్లడించారు. గీతంలో కొత్తగా బయోనెస్ట్ పరిశోధన కేంద్రం అటల్ ఇన్నోవేషన్ సెంటర్ డిఎస్టిఇ సతి కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. బోధనతో పాటు పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎమ్ బాలాకుమార్ స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ రామారావు కేన్సర్ పై పరిశోధనలు జరుపుతున్న ప్రొఫెసర్ మళ్ళ రామారావు, డాక్టర్ జి వి శిరీష,డాక్టర్ పి శాంతిలత, డా.ఎ కృష్ణచైతన్య, డా.గ్రీష్మ, డా.శ్రీనివాస్, డా.అనికేసేన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రామనికి రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వి గణపతి సంధాన కర్తగా వ్యవహరించారు.

## పాఠశాలలో గీతం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం




రుషికొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గీతం డీమ్డ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక అక్కాయ్యపాలెం ప్రాథమిక పాఠశాలలో గురువారం ఇలవ్ మై స్కూల్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో 45 మందివాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు క్రాఫ్ట్ మేకింగ్ గణితంలో మెలకువలు, సత్ప్రవర్తన , కేరీర్ గైడెన్స్‌తో పాటు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రతిరోజు క్రమంతప్పక పాఠశాలకు హాజరువుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞా చేయించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర అభినందించారు.

## యు.చీడిపాలెం 'ఆశ్రమ'లో గణిత శాస్త్ర దినం



కొయ్యూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలలో గురువారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి సంధర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గణితశాస్త్రంలో రామానుజన్ సాధించిన విజయాలను నెమరువేసుకుని, గణితశాస్త్రంలో రామానుజన్ ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల రాజుబాబు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

మాధవధార, డిసెంబర్ 22 ప్రభాతవార్త

గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజుల పుట్టినరోజు శుభ సందర్భంగా బాల భావన విద్యాలయంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు రామానుజులు గురించి మాట్లాడారు. 7వ తరగతి విద్యార్థులు సరయు, లోహితాదేవి లక్ష్మీప్రియ లాస్య, ప్రసన్నలక్ష్మి ప్రిన్సిపల్ శుభశ్రీ వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి ఉపాధ్యాయులు సిహెచ్ ప్రవీణ ఎం.లక్ష్మి రోహిణి పద్మజ రమణారావు సిహెచ్ బాలభాను విద్యాలయం విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

మాధవధార, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సత్యా కళాశాలలో సర్ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటిగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘననివాళి అర్పించారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు మాట్లాడుతూ రామానుజన్ వంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా క్యాంపస్ ప్లేస్మెంట్ ట్రైనర్ కె శ్రీనివాస దయాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆప్టిట్యూడ్పై పట్టు సాధించాలని అప్పుడే ఏ ఉద్యోగానికైనా పోటీ పరీక్షలకైనా వెళ్లేటప్పుడు విజయం సాధించగలరని అన్నారు. ఈ అర్థమెటిక్ రీజనింగ్ విద్యార్థులకు మెలకువలను నేర్పించారు. అనంతరం శ్రీనివాస దయాసాగర్కి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి సాయిదేవమణి గణిత శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఏడవ రోజు గురువారం ఉదయం రాజాధిరాజా వాహనంలో స్వామివారి తిరువీధి సేవా కార్యక్రమం జరిగింది. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనంలోనూ గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింప చేసి తిరువీధి కార్యక్రమంనిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావైలోని కీశు కీశ్లైన్నుమ్ అనైచ్చాత్తన్ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు ప్రసాద్ నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు. తరువాత భక్తులందరికీ ప్రసాదం వినియోగం నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది నవీన్ మహేష్ సురేష్ విజిలెన్స్కి చెందిన కుమార్ గ్రామానికి చెందిన సిద్ధబత్తుల కృష్ణ పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతతో ఆకట్టుకున్న గణిత మేళా.. వేంపాడు విద్యార్థుల ప్రతిభ

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ప్రపంచ గణిత మేధావి, శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజున జరుపుకొనే గణిత దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడులో నిర్వహించిన గణిత మేళాలో విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పలు పజిల్స్, గణిత సూత్రాలు, నమూనాలు, ప్రాజెక్టులు పలువురిని ఆలోచింపజేశాయి. నిత్యజీవితంలో గణితంయొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాడిన పాటలు విద్యార్థులలో గణితమంటే సహజంగా భయాన్ని తొలగించేలా ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముందుగా రామానుజన్ అంజలి ఘటించి దేశానికి, గణితమునకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు పలు నమూనాలు తయారు చేసి ఇటువంటి చక్కని ప్రదర్శనకు సహకరించిన ప్రధానోపాధ్యాయులను, గణిత ఉపాధ్యాయులు క.వి.గోవిందరావు, బి.సుజాత, వి.రాజ్యలక్ష్మి, ఎన్.ఖెజియారాణి, జి.వి.నారాయణరావు అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.శ్రీను ఉన్నారు.



## వేంపాడు విద్యార్థులకు కంటి పరీక్ష

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి నిపుణులు గణపతిరావు, సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తరగతి గదిలో చదవడంలో ఇబ్బందులు పడుచున్న, దృష్టి దోషం ఉన్న పలువురు విద్యార్థులను గుర్తించారు. వీరికి జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ వారు కళ్లజోళ్ళు అందజేస్తారని నేత్ర అధికారి గణపతిరావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఆరోగ్య పర్యవేక్షకులు బి.సత్యనారాయణ, ఎం. పార్వతి, పి.హెచ్.సి. సిబ్బంది ఎం.నాగమణి, కె. వెంకటలక్ష్మి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశాఖకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖ ఎయిర్పోర్టుకు రావడంతో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు స్వాగతం పలికేందుకు పెద్దఎత్తున తరలివెళ్లారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులైన కాశీ నాయుడు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గం ఇన్చార్జి, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో తరలివెళ్లి స్వాగతం పలికారు. వారితోపాటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, జిల్లా టీడీపీ సెల్ అధ్యక్షులు మైలిపల్లి వెంకటరమణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మైలిపల్లి వెంకటరమణ, రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, గుర్రం రామకృష్ణ, ఎలిసెట్టి వెంకటేశ్వరరావు, గింజాల శ్రీను, దార్ల కృష్ణ, రాపు పులు, మత్స్యకార జిల్లా నాయకులు గోసల శ్రీకాంత్, రమకుమారి తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న శ్రీనివాస్ రామానుజన్ చిత్రం

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత పితామహులు శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా నక్కపల్లి మండల కేంద్రంలో ఉన్న బాలిక హైస్కూల్లో పలు కార్యక్రమాలు, ప్రయోగాలను చేశారు. హెచ్ఎం బి.ప్రసూనాగం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ మేరకు 9వ తరగతికి చెందిన మాధవి సత్యరామానుజన్ చిత్రపటాన్ని గీయడంతో పలువురుని విశేషంగా ఆకట్టుకుంది. చైర్మన్ అమలకంటి అప్పారావు, పద్మలు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## రైతులకు మేలు కలిగే విధంగా సొసైటీని అభివృద్ధి చేద్దాం : సూరకాసుల రామలక్ష్మి





నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

సొసైటీ పరిధిలో ఉన్న రైతులందరికి మేలు జరిగే విధంగా అందరం కలిసి కట్టుగా అభివృద్ధి పథంలో నడిపించే విధంగా రైతులు సహకరించాలని పిఏసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల రామలక్ష్మి కోరారు. గురువారం మండలంలోని వేంపాడు పిఏసిఎస్ నందు అర్హత కలిగిన రైతులకు వ్యవసాయ రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ వేంపాడు సొసైటీకి మంచి పేరు ఉందని ఆ పేరును రానున్న కాలంలో కొనసాగించేటట్లు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని కోరారు. అందరు సహకరిస్తే లాభాలబాటలోకి నడిపించగలమని రామలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, డైరెక్టర్లు లొడగల సత్యనారాయణ, వైకాపా నాయకులు సూరకాసుల గోవిందు, వంకా కృష్ణ, కార్యదర్శి టీవీఎస్ సత్యనారాయణ, మొల్లి శ్రీనులు ఉన్నారు.

## వేంపాడు సబ్స్టేషన్ పరిధిలో నేడు పవర్కట్

నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పవర్కట్ ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించాలని ట్రాన్స్కో ఏఇ కృష్ణ గురువారం తెలిపారు. ఉదయం 8గం. నుంచి మధ్యాహ్నం 2గం.వరకు కొన్ని హోట్ల మరమ్మత్తుల నిమిత్తం ఈ పవర్కట్ వేంపాడు, నెల్లిపూడి, డి.ఎల్.పురం, బోదాడ, ఉద్దండపురం, చినదొడ్డిగల్లు, రేబాక, జి.కొత్తూరు, డి.కొత్తూరు, జి.జగన్నాథపురం, వి.కొత్తూరు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నాం

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

ఎస్.రాయవరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పాయక రావు పేట శాసన సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని భీమవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కుల మతాలకు తావులేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, విద్య, వైద్య రంగంలో ఒక ఒరవడి సృష్టించామని ఆయన అన్నారు. గ్రామ ప్రజలను కలుసుకుని వారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ వృద్ధుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. గ్రామంలో గల మౌళిక వసతులపై అధికారులతో చర్చించారు. మాతా గురునాధరావు, మల్లె లోవరాజు, రాజా రమేష్, బాబ్జి, శ్రీను, స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొక్కలు పంపిణి చేసిన సిఐ

ఎస్.రాయవరం. డిసెంబర్ 22ప్రభాతవార్త

సర్వ మానవాళి మనుగడకు ముఖ్యమైన స్వచ్ఛమైన గాలిని ప్రసాదించే చెట్లను కాపాడటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని నక్కపల్లి సిఐ నారాయణరావు అన్నారు. మండలంలోని అడ్డురోడ్డు కూడలిలో గల జెడి కలెక్షన్స్ బట్టల దుకాణం నిర్వాహకులు ఉచితంగా మొక్కల పంపిణి కార్యక్రమం చేపట్టారు. సిఐ నారాయణ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, మొక్కలు నాటి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నేటినుండి సంక్రాతి వరకు ఉచితంగా మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టిన జెడి కలెక్షన్స్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్చకులు దేవుడికి భక్తులకు అనుసంధానంగా ఉండాలి

పాడేరు, డిసెంబర్22,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవాదాయ శాఖ ధర్మదాయ శాఖ అధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు ఏజన్సీ గిరిజన ప్రాంతంలో సంస్కృతి సంప్రదాయ అర్చకులు సమావేశం పాడేరు పీఎమ్ ఆర్.సి భవనం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్న అర్చకులు దేవుడికి భక్తులకు అనుసంధానంగా ఉండి రోజు ఆలయాల్లో ధూప నైవేద్యాలు పెట్టాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవునికి సేవలందించాలని సూచించారు. దేవాదాయశాఖ సూపరింటెండెంట్ విజయకుమార్, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస రాజు, శ్రీధర్ జూనియర్ అసిస్టెంట్, చంద్రతేజ, మురళీ మోహన్, సంఘ అధ్యక్షులు కూడ రామకృష్ణ పరమహంస, గిరిజన అర్చకులు 200 మంది సమావేశానికి హాజరయ్యారు.

## డిజిటల్ బిల్లింగ్ మిషన్ పంపిణీ చేసిన పిఓ



పాడేరు డిసెంబర్22,ప్రభాతవార్త

మండలంలోని వంజంగి మేఘల కొండలను సందర్శించే పర్యటకులు ప్రవేశ బిల్లులు చెల్లించడానికి అనువుగా డిజిటల్ బిల్లింగ్ మిషన్ను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ నిర్వాహకులకు అందజేశారు. గురువారం వంజంగి కొండ టోల్గేటును ఆయన సందర్శించారు. అదనంగా మరో రెండు బిల్లింగ్ యంత్రాలను సరఫరా చేయాలని నిర్వాహకులు కోరగా స్పందించారు. వంజంగి కొండకు నెట్ సదుపాయం కల్పించాలని ఎంపీడీవో నాదేశించారు. గ్రావిటీ పథకాన్ని నిర్మించడానికి సాధ్య సాధ్యాలను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో సాయి నవీన్, ఎస్సై లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులకు జువాలాజికల్ టూర్

పాడేరు, డిసెంబర్22,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం విభాగం ఆధ్వర్యంలో బుధవారం జువాలాజికల్ టూర్కు విశాఖపట్నానికి తీసుకు వెళ్లారు. దీనిలో భాగంగా ఈ టూర్ను కళాశాల ప్రిన్సిపల్ డా.వనుము చిట్టబ్బాయి జెండా ఊపి ప్రారంభించారు. బి.ఎస్.సి 2వ, 3వసం. విద్యార్థులు, విశాఖపట్నంలో గల ఫిషింగ్ హార్బర్, ఆంధ్రయూనివ్సిటీలోని జంతుశాస్త్ర విభాగం నందు గల మ్యూజియం, డా.వి.ఎస్. క్రిష్ణ సెంట్రల్ లైబ్రరీ, ఇందిరా గాంధీ జువాలాజికల్ పార్క్ను సందర్శించారు. ఈ టూర్ వలన స్టూడెంట్స్ శాస్త్ర విజ్ఞానం పెంపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.చిట్టబ్బాయి తెలియజేశారు. జువాలజి విభాగాధిపతి పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ టూర్ వలన స్టూడెంట్స్లో ఆచరణాత్మక పరిశీలన, ప్రత్యక్ష వీక్షణ, వాటి మూల, బాహ్య లక్ష ణాల పరిశీలన, ప్రవర్తనన, మానసిక ఉల్లాసాన్ని, వాటి జీవ వైవిధ్యం, వాటి మనుగడ అవసరం గురించిన అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. జువాలజి విభాగం అధిపతి పి.రమేష్కుమార్, డా.టి.శశికళ, ఎన్ఎస్ఎస్. పిఓ. జి.గౌరీ శంకర్, కె.అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

పాడేరు, డిసెంబర్22,ప్రభాతవార్త



సిఐటియు అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నిక, అధ్యక్షులుగా బోనంగి చిన్నయ్యపడాల్, ప్రధాన కార్యదర్శిగా వి. ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా శెట్టి నాగరాజు, ఉపాధ్యక్షులుగా, పి.బాలదేవ్, వై.అప్పలనాయుడు, ఎస్బి పోతురాజు, కె భాగ్యలక్ష్మి, కేశవ్, మోస్య, బి.సన్నీబాబు, సహాయ కార్యదర్శులుగా, వి రామకృష్ణ, జి సత్యనారాయణ, అప్పలకొండ పడాల్, దీనబంధు, కె శంకర్రావు, ఇద్దరు మహిళ కో ఆప్షన్ సభ్యులతో సహా 57మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా మహాసభ పర్యవేక్షకులు జి బేబీరాణి సమక్షంలో ఎన్నిక జరిగింది. ఎన్నికైన సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, చిన్నయ్యపడాల్, ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరు జిల్లాలో సిఐటియు బలోపేతం కోసం యావత్ కార్మిక వర్గాన్ని ఒక తాటిమీద తీసుకు వచ్చేందుకు పనిచేస్తామని అన్నారు. అల్లూరు జిల్లాలో చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 4వరోజు దీక్షలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

### పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సాగనంపాల్సిందే

పాడేరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త



పాడేరు ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు నాలుగు రోజుకు చేరుకుంది. గిరిజన వ్యతిరేకైనా, పాడేరు ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణను తక్షణమే సరెండర్ చేయాలని, పాడేరు ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు నాలుగో రోజుకు వినూత్న పద్ధతిలో అర్ధనగ్నంగా నిరాహార దీక్షలు చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ కిల్లో ప్రభుదాసు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి, గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పీవోను సరెండర్ చేయాలని, పీవో నిర్లక్ష్యం వల్లనే గిరిజన విద్యార్థులు వరస మరణాలు జరుగుతున్నాయని, గిరిజన ఉద్యోగులు, గిరిజన ప్రజా ప్రతినిధులు అంటే గిరిజనులు అంటే, పీవో చులకనగా చూస్తున్నారని, గిరిజనులకు, గిరిజన ప్రజా ప్రతినిధులకు, కించపరిచే వ్యాఖ్యలు మాట్లాడుతున్నారని, ఇలాంటి పాడేరు ఐటీడీఏ పీవో ను ప్రభుత్వం స్పందించి, తక్షణమే సరెండర్ చేయాలని, పెద బయలు తహసీల్దార్ ఆత్మహత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, అమాయక ఉద్యోగాలను సస్పెండ్ చేయడం తగదని, వాళ్ళ సస్పెన్షన్ను వెనక్కు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, ఈ దీక్ష శిబిరం నుండే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కో-కన్వీనర్లు ముచ్చాళ లక్ష్మణరావు, బత్తిరి నరేష్, కదేలి చంటిబాబు, చిన్నారావ్ కంబిడి లతకుమారి, మాణిక్యం, రావణ్ తదితరులు పాల్గొన్నారు.





మండలంలోని డిఎల్ పురంలో గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్కు ఘనంగా నివాళ్లు అర్పించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారితోపాటు ఎగ్జిబిషన్ను సర్పంచ్ కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీలు కొండ్రకాసులు, లొడగల చంద్రరావులు, హెచ్ఎం వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో ప్రారంభించిన దృశ్యం. చైర్మన్ ప్రసాదుల శ్రీను ఉన్నారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)

## ఆదివాసీ రైతు కోడాచిన్నాలమ్మకు ప్రోత్సాహక అవార్డు జ్ఞాపిక ప్రధానం

పాడేరు, డిసెంబర్22,ప్రభాతవార్త



విశాఖపట్నం శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ 5వ వార్షికోత్సవం సందర్భంగా సామాజికంగా వివిధ రంగాల్లో విశేషకృషి చేసిన తెలుగు రాష్ట్రాలకు చెందిన సామాజిక సేవకులను గుర్తించిన శ్రీదేవి ట్రస్ట్ ప్రతినిధులు అనాధులకు, అభాగ్యులకు అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న మాతృమూర్తులకు ప్రోత్సాహక ప్రదానోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సాటి రైతుల కోసం తన స్వంత నిధులతో చెక్ డ్యామ్ నిర్మించి ఆదర్శంగా నిలిచిన అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం కిముడు పల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు కోడా చిన్నాలమ్మ (80)కు ప్రోత్సాహక అవార్డు జ్ఞాపికను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా చిన్నాలమ్మకు కుటుంబ సభ్యులు కుమారుడు కోడా సింహాద్రి, సుహాసిని, బోడసెట్టు సత్యవతి, పెద్దింటి లక్ష్మి, కిముడు చిన్ని, కిముడు రవికాంత్ నాయుడు, మట్టిచెట్టు చెంచమ్మ జయ చరిష్మ, హరిచందన సమక్షంలో శ్రీదేవి ట్రస్ట్ ప్రతినిధులు శ్రీదేవి ప్రోత్సాహక అవార్డు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కోడా చిన్నాలమ్మ వ్యవసాయ అభివృద్ధికి చేస్తున్న సేవలను చాగంటి కోటేశ్వరరావు కొనియాడారు. ఈమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఆధార్ సీడింగ్కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి : ఐటిడిఏ పీఓ



పాడేరు డిసెంబరు 22 ప్రభాతవార్త

ఉపాధిహామీ వేతనదారుల జాబ్కార్డులకు ఆధార్ సీడింగ్ చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశించారు. జాబ్ కార్డులతో ఆధార్ కార్డులను అనుసంధానం చేయాలని ఇంకా 13 వేల మందికి ఆధార్ సీడింగ్ చేయాల్సి ఉందన్నారు. ఐటిడిఏ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని చెప్పారు. గురువారం ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమాధికారులు, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఉపాధిహామీ, గృహ నిర్మాణ శాఖ, పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జామిగుడ, దేవాపురం, గూడెం నుండి గొందిపల్లి, చింతపల్లి నుండి సీలేరు, జాజులపాలెం నుండి అంజలి శనివారం, గుల్లేలి నుండి కొండ్రుం రోడ్ల నిర్మాణాలు, అంగన్వాడీ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. క్లాప్ మిత్రలకు సకాలంలో వేతనాలు పెంచాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ ఎం.రాజు, పంచాయితీ పిఐయు ఇఇలు కె.లావణ్యకుమార్, టి.కొండయ్య పడాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, రహదారులు భవనాలశాఖ ఇఇ బాల సుందరబాబు, డ్వామా పిడి రమేష్ రామన్, ఉపాధిహామీ ఎపిడి జె.గిరిబాబు, ఎటిడబ్ల్యూఓ ఓ.ఎల్.రజని, ఎంఇఓ సరస్వతి పాల్గొన్నారు.

## జగనన్న పాలనలోనే గిరిజనాభివృద్ధి : మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరసాని రామదాసు

### జననేత జగనన్న పుట్టినరోజు పురస్కరించుకొని కిరసాని శ్యామ సుందరం సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు సిహెచ్లో రోగులకు పాలు పండ్లు, ఎనర్జీ డ్రింకుల పంపిణీ

ముంచంగిపుట్టు డిసెంబర్ 22 ప్రభాతవార్త



జగనన్న పాలనలోనే గిరిజనాభివృద్ధి జరుగుతోందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిరసాని రామ దాసు అన్నారు. జననేత జగనన్న జన్మదినం పురస్కరించుకొని కిరసాని శ్యామ్సుందర్ సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కిరసాని రామదాసు, స్థానిక వైసీపీ నేతలు ముంచంగిపుట్టు సీహెచ్సీలో రోగులకు పాలు రొట్టెలతోపాటు ఎనర్జీ డ్రింకులను పంపిణీ చేశారు. డైరెక్టర్ రామదాసు మాట్లాడుతూ జననేత జగనన్న పాలనలోనే పూర్తిస్థాయి గిరిజన అభివృద్ధి సాధ్యపడుతుందని గిరిజనాభివృద్ధి కోసం జగనన్న కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ మారుమూల గ్రామాలకు త్రాగునీరు పక్క రహదారులు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలను గిరిజనుల చెంతకి చేరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు అందరూ అండగా నిలవాలని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి ప్రజలు మద్దతు పలకాలని 2024 ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకు ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. అదే విధంగా కార్యకర్తలు సైతం సైనికుల్లా పనిచేసి వైసీపీ పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ వైసీపీ నాయకులు జగబంధు సమరెడ్డి మోదకొండ తిరుపతి కించాయపుట్టి పంచాయితీ సర్పంచ్ సుభాష్ చంద్ర పెద్దకూడా సర్పంచ్ బాబురావు బీబీ దామోదరం వైసిపి సీనియర్ నాయకులు కూడా మత్స్య తదితరులు పాల్గొన్నారు.

## బేతని ఆధ్వర్యంలో మొదలైన క్రిస్మస్ వేడుకలు



మధురవాడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

పిఎం పాలెం బెతనీ ప్రాంగణంలో లవ్ ఎన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఏసుపాదం ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన అతిధులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 500 మంది పేద మహిళలకు చీరలు పంచారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్ఎల్ఏ ముత్తం శెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు.

## అరకులోయలో ఘనంగా గిరి విజ్ఞాన సంబరాలు

అరకులోయ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



అరకులోయలోని రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలుర)లో గురువారం గిరి విజ్ఞాన సంబరాలు ఘనంగా జరిగాయి. అరకు జోన్ పరిధిలోని అరకువేలి, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాలకు చెందిన 28 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక అయిన విద్యార్థులు పాల్గొన్న ఈ సంబరాలను స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. గిరివిజ్ఞాన సంబరాలు సందర్భంగా శాసనసభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించడం వల్ల గిరిజన విద్యార్థుల్లో శాస్త్రీ యత, పరిజ్ఞానం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుందన్నారు. గిరి విజ్ఞాన సంబరాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్పీ కెందు అధ్యక్షత వహించారు. గిరి విజ్ఞాన సంబరాలు ప్రారంభోత్సవంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అరకు సహాయక గిరిజన సంక్షేమ అధికారి ఎం.మల్లికార్జునరావు, అరకువేలి మండల విద్యాశాఖ అధికారి ప్రధాని భారతీరత్నం, అరకువేలి మండల ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి అరకు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్ పెదలబుడు పంచాయితీ ఎంపీటీసీలు లబుడు బారికి భీమరాజు సమార్ది శత్రుఘున్ స్థానిక పానిరంగని గ్రామ వార్డు సభ్యులు లబుడు బారికి కిరణ్ కుమార్, అల్లూరి సీతారామ రాజు జిల్లా వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ మొశ్య రంజిత్ కుమార్, వైఎస్సార్సీపి సీనియర్ నాయ కులు పెట్టెలీ శుక్ర, జన్ని నరసింహమూర్తి, స్వాభి రామ్మూర్తి, పాంగి నాగేశ్వరరావు, అరకు జోన్ పరిధిలోని గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం



భీమునిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గురువారం విశాఖపట్నం విమానాశ్రయంలో పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలుకుతున్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబులు ఉన్నారు.

## ప్రజలు ఇంటి వద్దకే వైద్యం అందించిన ఘనత జగనన్నదే

భీమునిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద ప్రజలు ఇంటికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని చెప్పారు. గురువారం రాత్రి భీమిలి మండలం చేపల ఉప్పాడలో కోటి రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం మంత్రి ప్రారంభించారు. నాలుగో వార్డ్ కార్పొరేటర్ కొండబాబు అధ్యక్షతన జరిగిన సభలో భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రి రజిని మాట్లాడుతూ వైద్యరంగంలో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు, తెచ్చారన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్గా ఒక వైద్యుడు ఇంటింటికి వెళ్తారన్నారు. భీమిలి మత్స్యకారులు 314లో స్థలాలు కేటాయించినకు కృషి చేస్తానని చెప్పారు. భీమిలి శాసనసభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకు స్థలాలు 314లో కేటాయించాలని కోరారు. పింఛన్ కోత ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని దాని విషయంలో పరిశీలించాలని చెప్పారు. ఏ ఒక్క పింఛను రద్దు చేయకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, దూడ అచ్చారావు, జె.అప్పారావు చెన్నా దాసు, ఎలమంచిలి సూర్యనారాయణ, పాల రమణ, నాగోతి సింగన్న, మజ్జి వెంకటరావు, అల్లిపల్లి నర్సింగరావు, అక్కరమాన్ని రాముసాయుడు, యేరుసు అప్పలకొండ, నల్ల కొండబాబు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, జోనల్ కమీషనర్ వెంకట రమణ, తాసిల్దార్ వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి హాస్పిటల్లో పలు విభాగాలు ప్రారంభించారు.

# దళితులకు విద్యుత్ బిల్లుల షాక్

## - బిల్లులు కట్టలేమంటున్న దళితులు - కట్టాల్సిందే అంటున్న విద్యుత్‌శాఖ

పాయకరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

దళితులపై విద్యుత్‌శాఖ అధికారులు అధికసంఖ్యలో బిల్లుల మోత మోగించారు. అధికారులు ఇచ్చిన బిల్లులకు దళితులు విద్యుత్ షాక్‌తో బిల్లులు కట్టలేమని చేతులెత్తేస్తున్నారు. విద్యుత్ బిల్లుత్ తమ తప్పిదాలు ఏమైనా ఉంటే సరిదిద్దుతామని లేకపోతే ఎన్నివేలు వచ్చినా బిల్లుకట్టాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పేస్తున్నారు. దీంతో వేలసంఖ్యలో వచ్చిన బిల్లులు కట్టలేని దళితులు బిక్కమొఖాలు వేస్తున్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు వేలసంఖ్యలో బిల్లులు వచ్చాయని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. వివరాలలోనికి వెళితే 2019లో అధికారంలోనికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళితులకు 200 యూనిట్లు వరకూ విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నట్టు ప్రకటించింది. అంతకు ముందు టిడిపి ప్రభుత్వం 2014లో కేవలం 100 యూనిట్లు మాత్రమే దళితులకు సబ్సిడీ ఇచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత సబ్సిడీ 200 యూనిట్లు వరకూ పెంచింది. ప్రభుత్వం నిభందనల ప్రకారం 200 యూనిట్లు లోపు విద్యుత్ సరఫరా వినియోగించుకున్న పేదలకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది. 200 యూనిట్లు దాటి కరెంట్ వినియోగించుకున్న వారికి సబ్సిడీ ఉండదు సరికదా కాల్చిన కరెంటు అంతటికీ బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. అలా కొంతమంది దళితులకు కరెంటు బిల్లులు అధికంగా వచ్చినట్లు తెలిసింది. వాస్తవానికి కరెంటు బిల్లు కట్టకపోతే కేవలం నెల రోజుల్లో మాత్రమే గడువు ఇచ్చి అధికారులు విద్యుత్ కనెక్షన్ తీసేస్తారు. ఇవి పైఅధికారుల నుంచి వచ్చిన ఆదేశాలు అయితే దళితుల విషయంలో 200 యూనిట్లు దాటితే మొత్తం బిల్లువేసిన వారికి బిల్లుకట్టకపోతే నిబంధనల ప్రకారం కనెక్షన్ తొలగించాలి. అలా కనెక్షన్ తొలగించేందుకుఅధికారులు ముందుకు వస్తే ఏనెల బిల్లు ఆనెల క్లియర్ అయ్యేది. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒకేసారి మూడున్నర సంవత్సరాల బిల్లు కట్టమని దళితులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. లేకపోతే విద్యుత్ కనెక్షన్ తీసేస్తామని అంటున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది భయపడి బిల్లులు కడుతుండగా మరికొంతమంది ఆర్ధికస్తోమతు లేక బిల్లులు చెల్లించలేకపోతున్నారు. అదేవిధంగా ఆధార్‌కార్డు ఫోన్‌లింక్‌లేని కొంతమంది దళితులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వకుండా యధావిదిగా బిల్లులు వేసేస్తున్నారు. ఎందుకు విద్యుత్ సబ్సిడీ రాలేదనే విషయం ఎప్పుడూ విద్యుత్‌శాఖ అధికారులు దళితులకు చెప్పలేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యానికి దళితులు బలైపోయారు. ఈ బిల్లులు కూడా కట్టమని అధికారులు ఎప్పుడూ అడగలేదు. వీరికి కూడా మూడున్నర సంవత్సరాలు బిల్లు ఒకేసారి కట్టమని అధికారులు ఆదేశాలు జారీచేశారు. బిల్లులు చెల్లించకపోతే కనెక్షన్ తొలగించమని జిల్లాస్థాయి అధికారులనుంచి ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తర్వులు జారీచేశారు. దళితుల్లో సబ్సిడీమీటర్ ఉన్న వ్యక్తి చనిపోతే ఆమీటర్‌మీద ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పోతుందని ఒకవేళ సబ్సిడీ కావాలంటే చనిపోయిన వ్యక్తికి సంభందించిన డెత్ సర్టిఫికెట్

తమకు అందిస్తే ఆకుటుంభంలో ఉన్న వేరేవ్యక్తికి సబ్సిడీ ఉండేవిధంగా చేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ అన్నారు. మృతిచెందిన చాలామంది దళితులు డెత్‌సర్టిఫికేట్ సమర్పించకపోవడం వల్ల వారికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రద్దు అయ్యిందని అలాకూడా చాలామందికి బిల్లులు ఎక్కువగా వచ్చాయని అన్నారు. ఒక్కొక్క దళితుడి ఇంటికి 10వేల నుంచి 36వేల వరకూ బిల్లుకట్టమని పాతబకాయిలు కలుపుతూ విద్యుత్ బిల్లులు వచ్చాయి. దీంతో వీరంతా ఒకేసారి బిల్లుకట్టలేక అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ విద్యుత్‌శాఖ అదికారులను నిలదీస్తున్నారు. బిల్లులు ఎక్కువగా రావడం వల్ల ప్రభుత్వం ఇచ్చే పథకాలు కూడా రద్దు చేస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అండగా నిలిచి అక్రమ విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా దళితులతో కలసి పాయకరావుపేటలో ర్యాలీ నిర్వహించి విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రం అందిస్తూ బిల్లులు చెల్లించమని దళితుల ఇళ్ళకు వస్తే మర్యాదగా ఉండదని వార్నింగ్ ఇచ్చివెళ్లారు.

### విద్యుత్‌శాఖ సుబ్రహ్మణ్యం వివరణ

విద్యుత్‌శాఖ ఇంచార్జి ఏఈసుబ్రహ్మణ్యంను వివరణ కోరగా కొంతమంది 200 యూనిట్లు దాటిన వారు నిబంధనల ప్రకారం అటువంటి వారికి సబ్సిడీ వర్తించదని మొత్తం విద్యుత్‌బిల్లు చెల్లించాలని వారు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల బకాయిలు పెరిగిపోయాయన్నారు. అటువంటివారు ఖచ్చితంగా బిల్లులు చెల్లించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ బిల్లుల్లో ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దుతామన్నారు.

# ముక్కోటి ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

## 70వేల మంది భక్తులకు సదుపాయాలు - 100, 300, 500 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు - తెల్లవారుజామున 4.30 నుంచి ఉదయం 10 గంటల వరకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలితో ఇవో సమీక్ష

సింహాచలం ప్రభాతవార్త



నూతన సంవత్సరం జనవరి 2న సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి. ఈ ఉత్సవాన్ని భక్తులంతా వైకుంఠ ఏకాదశి గా కూడా పిలవడం జరుగుతుంది ఉత్తర ద్వారంలో కొలువున్న సింహాద్రినాధుని దర్శించుకుంటే భక్తుల సర్వపాపాలు హరించుకుపోయి, వారి కుటుంబాలు సుఖసంతోషాలు భోగభాగ్యాలతో కలకాలం చల్లగా ఉంటారన్నది అప్పన్న భక్తకోటి ప్రగాఢ విశ్వాసం అంతేకాకుండాముక్కోటి దేవతామూర్తులను దర్శించుకున్నంత పుణ్యఫలం కలుగుతుంది అన్నది ఐక్యుల నమ్మకం. ఈ ఉత్సవానికి సంబంధించి ఆలయ ఇఓ త్రినాథరావు గురువారం ఉదయం ఆలయ ఆస్థాన కళ్యాణ మండపంలో వివిధ విభాగాల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ముక్కోటి ఏకాదశి పర్వదినానికి సంబంధించి ఆలయ అధికారులు చేస్తున్న ఏర్పాట్లను ఇవో సమీక్షించారు. వివిధ విభాగాల అధికారులతో మాటా_డారు.సమిష్టిగా సమన్వయంగా ఉత్సవాన్ని విజయవంతం చేద్దామని ఇఓ పిలుపునిచ్చారు. ఇందుకు ధర్మకర్తలమండలి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఆరోజు ఉదయం తెల్లవారుజామున ఒంటిగంటకు సుప్రభాతసేవ తోముక్కోటి పర్వదిన ప్రారంభం కానుందని ప్రధాన అర్చకులు గోడవర్తి. శ్రీనివాసాచార్యులు తెలిపారు.తర్వాత ఆరాధన నిర్వహించి తెల్లవారుజామున 3.30 గంటలకు వయ్యారి నడకలతో ఉత్తరద్వారంలోకి వేంచేపుచేసి ఘనంగా జరుపుతామన్నారు. 4.15నుంచి నాలుగున్నర వరకు ప్రధాన ఆలయ ఉత్తరద్వారంలో స్వామిని ఆసీన్నులు చేస్తారని చెప్పారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, ధర్మకర్తల మండలి సభ్యులు ,ఇతర ప్రముఖుల దర్శనం అనంతరం 5 గంటలకు స్వామిని ఉత్తర రాజగోపురంలో ఆసీనులను చేసి క్యూలైన్లపై ఉన్న భక్తులకు స్వామి దర్శనం కల్పించడం జరుగుతుందని అని చెప్పారు.

### 70,000 మంది భక్తులకు ఏర్పాట్లు

ముక్కోటి ఏకాదశి పర్వదినము పురస్కరించుకొని సుమారు 70000 మంది భక్తులకు తగ్గ ఏర్పాట్లు చేయడాని ఇవో వివిధ విభాగాల అధికారులను కోరారు.100, 300, 500 టిక్కెట్ల పై భక్తులు స్వామిని దర్శించుకొవచ్చు అన్నారు. సర్వ దర్శనకు భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ముక్కోటి సందర్భంగా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని, సిసిటీవీలు, సిసి కెమెరాలు ద్వారా ఉత్సవాన్ని పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆరోజు ప్రోటోకాల్ ప్రముఖులు ,వివిఐపిలు మాత్రమే గర్భాలయ దర్శనం ఉంటుందన్నారు. ఇతర భక్తులకు నీలాద్రి గుమ్మం నుంచి స్వామి దర్శనాలు కల్పిస్తారన్నారు. భక్తులకు నిరసమయాతం కల్పించేందుకు పందిళ్లు ,శామియానాలు ఏర్పాట్లు చేస్తున్నామని, వివిధ ప్రాంతాల్లో విద్యుత్ దీపాలంకరణ ఘనంగా పూర్తి చేస్తున్నమన్నారు.భక్తులకు మంచినీటి సరఫరా, ముఖ్య అతిథులు దర్శనాలు ,పాదాలమ్మ గుడి వద్ద భక్తులకు పొంగలి, పులుసు ప్రసాదం ఉచితముగా అందజేస్తామన్నారు.ఉత్తర రాజగోపురం ద్వారానే భక్తులు స్వామిని దర్శించుకోవాలని ,కోవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని ఆయన ఇక్ చెప్పారు. ఉత్సవముముగిసినతరువాత వేసేందుకు వివిధ ఆలయాల నుంచి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిప్యూటేషన్ పై 40 నుంచి 50మంది అధికారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. వీరితో పాటు ఉద్యోగులు,గార్డులకు ప్రత్యేక విధులు కేటాయిస్తామన్నారు. సేవా వాలంటీర్ల,ను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. పారిశుద్యం సమస్య లేకుండా జివిఎంసి అధికారుల సహకారం అందించాలని కోరారు. 70,000 మంది భక్తులకు ఇబ్బందులు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఇఓ కోరారు. ట్రాఫిక్ సమస్య లేకుండా కొండపైన ట్రాఫిక్ విభాగం సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. జివిఎంసి వైద్య ఆరోగ్యశాఖ,అధికారులు ,ఎస్ ఈపిడిసిఎల్ ,ఫైర్ సర్వీసు, ఆర్టిసి, ప్రొటోకోల్ నుండి ఎక్కి జ్,108 విభాగాల అధికారులు తమ సేవలు అందించాలని ఆయా విభాగాల అధికారులను ఇఓ కోరారు.సమావేశంలో ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా వచ్చే భక్తులు కు ఆలయ అధికారులు చేస్తున్న ఏర్పాట్లు బాగున్నాయని, ఐతే ఉదయం 11గంటల వరకు స్వామి దర్శనం కల్పిస్తే బాగుంటుం దని ఆయన కోరారు. గతంలో మాదిరిగా ఉదయము 10వరకు మాత్రమే స్వామి దర్శనం కల్పించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు గోడవర్తి .శ్రీనివాసాచార్యులు స్పష్టం చేశారు. ఉదయము 10 తరువాత స్వామి తిరువీధి ఉత్సవము ఘనముగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మద్యాహ్నం 2నుంచి4 వరకు మహానివేదన ఉంటుందని భక్తులకు స్వామి దర్శనాలు అభించవన్నారు. సాయంత్రం 7వరకు మాత్రమే స్వామి దర్శనాలు లభిస్తాయని తరువాత ఆరాధన జరుగుతుందన్నారు. ఆరోజు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇఓ ధర్మకర్తలమండలి సభ్యులు ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ రూట్ మ్యాప్ ను ఆవిష్కరించారు. ఈ ఈ శ్రీనివాసారాజు, ఏఈఓలు దర్మకర్తమండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్, దోడ్డి. రమణ, సంపంగి శ్రీనివాసారావు, పాత్రుడు పాల్గోన్నారు.

# పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్ ఆకస్మిక పర్యటన

## ఎన్‌హెచ్ 516ఇ రోడ్డు నిర్మాణతీరు, రామరాజుపాలెం పాఠశాల తనిఖీ

కొయ్యూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పాడేరుసబ్‌కలెక్టర్ అభిషేక్ గురువారం మండలంలోని భీమవరం, వలసంపేట, రామరాజు పాలెం గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సంధర్భంగా మండలంలోని ఈ గ్రామాల మీదుగా నిర్మాణంసాగుతున్న ఎన్‌హెచ్ 516ఇ రోడ్డునిర్మాణపనులను తనిఖీచేసారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉండకూడదని సూచించారు. ఈ రోడ్డునిర్మాణంవలన భూములు కోల్పోతున్న రైతుల వివరాలను సేకరించి, వారికి ప్రభుత్వం ద్వారా అందే నష్టపరిహార విషయమై చర్చించారు. అటుపై రామరాజుపాలెం ప్రాధమికపాఠశాలను తనిఖీచేసి విద్యార్ధులను పలుప్రశ్నలు అడిగి, వారికి అందుతున్న విద్యాబోధనతీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటితహశీల్దార్ సీతారామ్, ఆర్ఐ బంటు బాలరాజు, మండలసర్వేయర్ సత్యనారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు దిశల్లో ఈ సారైనా దశ తిరిగేనా

7వపేజీ తరువాయి

చిక్కుల్లో ఇరుక్కోవడంతో గత ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభకు టీడీపీ అభ్యర్ధిగా ఓటమి పాలై వైసీపీలోకి చేరిన ఆడారి ఆనంద్‌ను సమన్వయకర్తగా నియమించారు. మూడుసార్లు టీడీపీ తరపున గెలిచిన పిజివిఆర్ నాయుడు (గణబాబు)కు అదే సామాజిక వర్గానికి చెందిన ఆనంద్ గట్టి పోటీ ఇవ్వడానికి నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతున్నారు. డెయిరీ చైర్మన్‌గా ఆనంద్ తండ్రీ తులసీనావుకు తమ సమాజిక వర్గంలో ఉన్న పట్టు తనకు కలిసి వస్తుందని ఆనంద్ ధీమాగా ఉన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టత వైపు దృష్టి సారించారు. ఇంట గెలవలేక దక్షిణంలో సతమతం దక్షిణం నుంచి టీడీపీ తరపున గెలిచి వైసీపీ కండువా వేసుకున్న వాసుపల్లి గణేష్‌కుమార్ ఈసారి వైసీపీ టికెట్ ఆశిస్తున్నారు వైసీపీ నుంచి కూడా గణేష్ కంటే బలమైన అభ్యర్ధి కనిపించనప్పటికీ ఆయన అభ్యార్ధిత్వాన్ని ఎక్కువమంది కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించనున్న కార్పొరేటర్లు మద్దతు లేకపోవడం దక్షిణంలో గణేష్ కుమార్‌కు ప్రతికూలాంశం. గత ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన దివంగత నేత ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఈ టికెట్ ఆశిస్తున్నారు. అంతర్గత సర్వేల్లో వెలుగు చూస్తున్న లోటు పాట్లు సరిచేసుకుంటూ ఈదఫా ఎలగైనా విశాఖ నగరంలోని అన్ని నియోజకవర్గాలు కైవసం చేసుకోవాని వైసీపీ క్షేత్ర స్థాయిలో వ్యూహాలు రచించుకుంటూ ముందుకు వెళ్తోంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

7వపేజీ తరువాయి

మారిందని తెలిపారుఏ. ఈ వాయుగుండం పశ్చిమ నైరుతి దిశగా కదులుతూ శ్రీలంక మీదుగా కొమిరిన్ ప్రాంతం వైపు పయనించే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో తమళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఈ ద్రోణి ప్రభావం నామమాత్రంగా ఉంటుందని వెల్లడించింది. ఈనెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెప్పారు. ఈశాన్య గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చలి ప్రభావం పెరుగుతుందని రాష్ట్ర మంతటా దట్టమైన పొగమంచు అలుముకుంటుందని వివరించారు.

# 14వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు

7వపేజీ తరువాయి

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కుల మతాలకు, రాజకీయలకు అతీతంగా నిష్పక్షపాతంగా అందాలనే ఉద్ధేశంతో పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ ఫలాలు గడప గడపకు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారుల వద్ద నుంచి ప్రజా ప్రతినిధులు నేరుగా అడిగి తెలుసుకునేందుకు వారి సమస్యలను వినతుల రూపంలో తీసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, కిరణ్‌రాజు, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, దిడ్డి రమేష్, ప్రవీణ్, కె సుశీల, లంక భాస్కర్ బల్ల శ్రీను, కె వి బాబా, షేక్ బాబ్జి చిన్న, శేషు, ఆదిరెడ్డి అప్పారావు, సమ్మెట్ల వెంకటేష్ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల సమావేశం

7వపేజీ తరువాయి

ఇంచార్జి తేజ ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

ముంత్తంశెట్టికి అడుగడుగునా స్థానికులు సాదరస్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొత్తపేట వాణీ కాలనీ పిట్టవారి గట్టు, రంగూరి వీధిలలో సచివాలయం 1లో 135 సచివాలయం -2లో 502 ఇళ్లు గడప గడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్తకంఠంతో చెప్పడం జరిగింది. వార్డులో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అవంగి అడగ్గా బొగ్గరోడ్డు సచివాలయం-1 పరిధిలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు రంగూరి వారి వీధి నుంచి జగన్నాథ్ వారి వీధి వరకూ ఉన్న డ్రైనేజీలో లెవెల్‌లో ఉండడం వలన నీరు వెనుకకు వస్తుంది. 1.60 మీటర్ల ఉన్న కాలువను ఎత్తు పెంచవలసిందిగా కోరడం జరిగింది. వాణి స్కూల్ పరిధిలో ఉన్న చిన్న చిన్న రోడ్లు పాడైపోయి ఉన్నాయి మరమ్మత్తులు చేయాలని, విద్యుత్ లైట్స్ వేయాలని, సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, చిట్టివలసలో ఉన్న స్మశాన వాటికలో మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని, సమస్యలని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు ముత్తంశెట్టి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జులు, వార్డు ప్రెసిడెంట్లు, ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

# 28న సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన

7వపేజీ తరువాయి

కాలేజీ నిర్మానానికి ముఖ్యమంత్రి 28వ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. 475 కోట్ల రూపాయలతో తాండవ ఇరిగేషన్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని వివరించారు. మొత్తంమీద ముఖ్యమంత్రి ఈ పర్యటనలో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అమర్నాథ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను తనతో పాటు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం కలెక ్టర్, ఎస్పీ పరిశీలించామని ముఖ్యమంత్రి సభా ప్రాంగణం ఎక్కడ ఉండాలి అలాగే హెలిపాడ్‌కి అవసరమైన స్థలాలను పరిశీలించామని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి సభకు కార్యకర్తలు నాయకులు, జగన్మోహన్‌రెడ్డి అభిమానులు, భారీగా తరలివస్తున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

# రుషికొండకు మేమే కమిటీని నియమిస్తాం : ఏపీ హైకోర్టు

7వపేజీ తరువాయి

జారీ చేసింది. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్రప్రభుత్వ అధికారులును సభ్యులుగా చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా కమిటీ సభ్యుల నియామకాన్ని సమర్ధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం, పిటిషన్‌పై విచారణ జరిపి కమిటీని తామే నియమిస్తామని స్పష్టం చేసింది. రేపటికి వాయిదా వేసింది.

# సింహాద్రి కుటుంబాన్ని పరామర్శించిన దామా

7వపేజీ తరువాయి

ఆర్థిక సహాయము అందించి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, చేటొండి శ్రీను, శ్రీనివాస్ పట్నాయక్, మేస్త్రి, శ్రీను, ప్రసాద్, ఆర్మీరాజు, మూర్తి యోహాను, సుదర్శన్ కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పరీక్షలతో విశాఖ విమానాశ్రయం ఎలర్ట్

7వపేజీ తరువాయి

నమూనాలు సేకరిస్తున్నారు. విమానంలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. కరోనా కొత్త వేరియంట్‌తో భయపడాల్సిన పనిలేదని కరోనా జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. విమానాశ్రయంలో ప్రతివారం కరోనా సమీక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితిని నిశతంగా గమనిస్తామని పేర్కొంది. సామాజిక దూరం కూడా పాటించాలని కోరారు. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో కరోనా పరీక్షలు నిర్వహిస్తుందని, బెంగళూరు సహ దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టులోని ప్రమాణికులకు మాస్కులు తప్పనిసరి అని తెలిపారు. కొత్త వేరియంట్ వెలుగు చూసినప్పటికి దేశంలో గురువారం 185 కరోనా కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు.

# చంద్రబాబుకు ఘనస్వాగతం

7వపేజీ తరువాయి

జయ జయ నినాదాలతో స్వాగతించారు. ఈ సంధర్భంగా విశాఖ విమానాశ్రయ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ చేపట్టిన కార్యక్రమంలో చంద్రబాబు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేసారు. అనంతరం ఆయన విజయనగరం జిల్లా రాజాం సమీపంలోని పొగరి ప్రాంతానికి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వెళ్ళారు. పార్టీ శ్రేణులకు చంద్రబాబు అభివాదం తెలుపుతూ ముందుగా సాగారు.

# సర్పంచ్ కావడమే మా పాపమా.. మూడేళ్ళగా ఆగిన రేషన్

గొలుగొండ డిసెంబర్ 22,ప్రభాతవార్త

చోద్యం సర్పంచ్‌గా రిజర్వేషన్ ప్రాధికన గెలిచి ఐదేళ్ళు ప్రజలకు చేసినందకు నేటి ప్రభుత్వం రేషన్ కార్డు తోలగించిదని మాజీ సర్పంచ్ కోప్పోజు లక్ష్మీ అన్నారు. తాము పూర్తిగా పేదకుటుంబం కావడంతో అప్పటిలో రిజర్వేన్‌లో అవకాశాన్ని బట్టి తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపించారన్నారు. అయితే పదవీ కాలం ముగిసి వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే రేషన్‌కార్డు తోలగించారని అవేదన వ్యక్తం చేసారు. అలాగే అప్పటిలో పంచాయితీ కరెంటు బిల్లులు తమ పేరుపై ఉందటంలో కార్డు తోలగించారని అధికారులు తెలిపారుని అన్నారు. విధ్యుత్ శాఖ ఉన్నాతాధికారుల వద్దకు వెళ్ళి వాటిని తోలగించినప్పుటి నేటికి తమకు రేషన్ కార్డు పునరుద్దరణ కాలేదన్నారు. రోజు కూలీకి వెళితేగాని పూటగడవని స్థితిలో ఉన్న తమకు అధికారుల న్యాయం చేయాలని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. అయితే తాను సర్పంచ్‌గా పనిచేయమే తమ కుటుంబాని శాపంగా మారిందా అన్నారు. ఇప్పటికైనా తమకు రేషన్ వచ్చేలే అధికారులు చూడాలని లక్ష్మీ వేడుకుటుంది.

# హద్దు మీరితే .. కఠిన చర్యలే..!

***న్యూఇయర్ వచ్చేస్తోంది. విశాఖ నగరంలో యువత కొత్త సంవత్సరానికి ఫుల్ జోష్‌లో వెల్‌కమ్ చెప్పడానికి సిద్ధమవుతున్నారు. దీనికి అనుగుణంగానే ప్రైవేట్ ఈవెంట్లు, పబ్బులు, క్లబ్బులు కొత్త సంవత్సరం వేడుకలకు వేదికలు అవుతున్నాయి. ఈ సందర్భంలో రోడ్డు ప్రమాదాలు, దుర్ఘటనలు లేకుండా న్యూ ఇయర్ పార్టీలను నిర్వహించేందుకు విశాఖ నగర పోలీసులు పలు నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించారు. ఈ నిబంధనలను ఈవెంట్స్ నిర్వహకులు, హెూటల్స్, పబ్ యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు. అలాగే న్యూ ఇయర్ పేరిట హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరిస్తున్నారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మరో తొమ్మిది రోజుల్లో నూతన సంవత్సరం రానున్న నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరుగనున్న సందర్భంగా కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 31, జనవరి 1వ తేదీలలో జరిగే నూతన సంవత్సర వేడుకల కోసం త్రీ స్టార్ హెూటల్స్, అంతకంటే ఎక్కువ స్థాయి కలిగిన హెూటళ్లు, క్లబ్‌లు, పబ్‌లకు పక్కా నిబంధనలు విధించారు. ఆ రెండు రోజులు ఈ మార్గదర్శ కాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీపీ సిహెచ్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు ప్రకారం..

నగరంలో డిసెంబర్ 31, జనవరి 1న తెల్లవారుజామున ఒంటి గంట వరకు ప్రోగ్రామ్ ప్లాన్‌లను కలిగి ఉన్న అన్ని సంస్థలు అనుమతి మంజూరు కోసం కనీసం 10 రోజుల ముందుగా పోలీస్ కమిషనర్‌కి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుదారులు, రాష్ట్ర పబ్లిక్ సేఫ్టీ అమలు చట్టం, 2013 ప్రకారం ఆయా ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు, తగిన భద్రత పాటించడంతో పాటు అసభ్య, అశ్లీలత వంటి చర్యలను చేపట్టరాదు. అలాగే డీజే, మ్యూజిక్ సిస్టంలతోపాటు పటాకుల శబ్దాలు వంటివి 45 డెసిబుల్‌లకు మించకుండా ధ్వని స్థాయిలను నిర్వహించాలి. హెూటల్స్, ఈవెంట్ ఆర్గనైజర్లు పార్టీలలో డ్రగ్స్ లేదా ఎలాంటి ఇతర మత్తు పదార్థాలు వినియోగించరాదు. ఇక ఎక్సైజ్‌శాఖ అనుమతించిన సమయం తర్వాత మద్యం సరఫరా చేయరాదని సూచించిన సీపీ, న్యూ ఇయర్ రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఆ రోజున ఎవరైనా మద్యం తాగి వాహనం నడుపుతూ చిక్కితే రూ.పదివేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్షతోపాటు మూడు నెలలపాటు లేదా దీర్ఘకాలికంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నారు. మద్యం మత్తులో ఉన్న కస్టమర్‌లు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి డ్రైవర్లు, క్యాబ్‌లను అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం పబ్‌లు, బార్‌ల నిర్వహణ బాధ్యత, నిర్వాహకులు, మేనేజ్‌మెంట్‌లు వారి స్థాపనకు ట్రాఫిక్ నిర్వహణ, భద్రతల యాక్సెస్ కోసం తగిన సెక్యూరిటీ గార్డులను అందించాలి. దుస్తులు, నృత్య చర్యలు, సంజ్ఞల పదాల మర్యాదను నిర్వాహకులు నిర్ధారించాలి. ఏ ప్రదర్శనలోనైనా అశ్లీలత, నగ్నత్వం ఉండకూడదు. వేదిక వద్ద ఎటువంటి కాల్పుల ఆయుధాలను అనుమతించవద్దని నిర్వాహకులకు హెచ్చరిక సామర్థ్యానికి మించి పాస్‌లు, టికెట్లు,కూపన్‌లు మంజూరు చేయరాదని నిర్వాహకులకు తెలియజేశారు. ఇది శాంతిభద్రతల సమస్యకు దారితీయవచ్చు. ఆర్గనైజర్లు ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలి. నగర ట్రాఫిక్‌కు ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండా పార్కింగ్‌లు ఉండాలి. వేదిక లోపల నిర్వాహకులు క్రమబద్ధతను నిర్వహించాలి. జంటల కోసం నిర్వహించే కార్యక్రమాలలో పబ్‌లు, బార్‌లలో మైనర్‌లను అనుమతించకూడదు. ఎవరూ డ్రగ్స్ లేదా నార్కోటిక్స్, సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించకూడదని ప్రోగ్రామ్‌ల నిర్వాహకులకు ఖచ్చితంగా పోలీసుల హెచ్చరిక, మేనేజ్‌మెంట్‌లు దానిని నిరోధించడంలో విఫలమైతే అది నిర్వహణ యొక్క అపరాధానికి దారి తీస్తుంది. చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. డ్రగ్స్ రహస్యంగా విక్రయించే పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిర్వాహకులు తమ ప్రాంగణంలో క్రమబద్ధమైన పార్కింగ్‌ను చూసుకోవడానికి, అలాగే ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను నియమించాలి. బాణాసంచా ప్రదర్శన లేదా వినియోగం ఉండకూడదు. జిల్లా అగ్నిమాపక అధికారి, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి సూచనలకు నిర్వాహకులు కట్టుబడి ఉండాలి. స్థాపన పనితీరుకు కొనసాగింపుగా వాటికీ ఏదైనా నష్టం జరిగినా, పాడైనా, న్యూసెన్స్ అయినా వాటి బాధ్యత దరఖాస్తుదారునిపై ఉంటుంది.

### స్టార్ హెూటల్స్, పబ్లు, క్లబ్‌లు, బార్‌లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు పోలీసుల సలహాలు, సూచనలు

తాగి డ్రైవింగ్ చేయడం యుఎస్185 ఎంవి యాక్ట్ చట్టం క్రింద నేరం. అనుమతించదగిన ఆల్కాహాల్ పరిమితి 30 ఎంజి, 100 ఎంఎల్‌రక్తం వరకూ, అంతకంటే తక్కువ, అంటే 30 మైక్రోగ్రాములు, 100 ఎంఎల్ రక్తం. బ్రీత్ ఎనలైజర్ ద్వారా రికార్డ్ చేయబడిన దాని కంటే ఎక్కువ ఏదైనా ఉల్లంఘనే. తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, మీపై పోలీసులు కేసు నమోదు చేస్తారు. అటువంటి సందర్భంలో డ్రైవింగ్ లైసెన్స్ గల వ్యక్తి మీతో పాటు ఉంటే, అతను బ్రీత్ టెస్ట్ చేయించుకోవాలి. మద్యం సేవించలేదని తేలితే, వాహనం అతనికి ఇవ్వబడుతుంది. లేకుంటే వాహనాన్ని తాత్కాలిక కస్టడీ కోసం పోలీసు స్టేషన్‌కు తరలిస్తారు. కస్టమర్‌లు (ప్రతివాది) వాహనం యొక్క ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో పాటు మరుసటి పని దినం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాహనాన్ని వెనక్కి తీసుకోవాలి. పోలీసులు సమన్లు పంపిన పుడల్లా, మీరు కోర్టుకు హాజరు కావాలి, పోలీసులు మీపై ఛార్జ్ షీట్ దాఖలు చేస్తారు.

### ఈ విధమైన శిక్ష విధించబడవచ్చు

డ్రంకెన్ డ్రైవింగ్ కోసం జరిమానా రూ.10,000, లేదా 6 నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు, అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా నిలిపివేయబడుతుంది. మైనర్లు వాహనం నడపకూడదు. నడిపితే వాటి యజమానులు బాధ్యత వహిస్తారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్‌లను తొలగించకూడదు. శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. కస్టమర్‌లు తమ వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి వాటి వలన ఎంవి చట్టంలోని సెక్షన్లు 183, 184 ప్రకారం శిక్షార్హులవుతారు. అలాగే పరిమితికి మించి మద్యం సేవించకుండా సహ-ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లగల ఒక రోజు కోసం నియమించబడిన డ్రైవర్‌లను కస్టమర్‌లకు వివరించాలి. అలాగే వారి భద్రత కోసం ప్రముఖ ప్రదేశాలలో పై విషయాన్నీ ప్రదర్శించాలి.

### నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించండి..

మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వారిపై ఆల్కో మీటర్లతో 130 పైబడి ప్లేస్‌లలో ప్రత్యేక డ్రైవ్ తే.31వ రాత్రి 8 గంటల నుండి 1వ తేదీ తెల్లవారు ఝామున 5 గం. వరకు నిర్వ హించబడును. క్రితం సంవత్సరం మద్యం త్రాగి డ్రైవ్ చేసిన వారికి ఒకటి నుండి పదిహేను దినముల వరకు జైలు శిక్షను న్యాయస్థానం విధించింది. ఆకతాయిలను, మితిమీరి ప్రవర్తించే వారిని, రోడ్లపై చిందులు తొక్కే మందుబాబులను ఇష్టానుసారంగాను మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని చిత్రీకరించేందుకు బాడీవార్న్ కెమెరాలను, వీడియో కెమెరాలను ఉపయోగించి, అట్టి వారిపై తగుచర్యలు తీసుకొనబడును. వాహనాలను అతి వేగంగా నడపడం, సైలెన్సర్ తీసి, హారన్స్ అదేపనిగా మ్రోగించి శబ్ద కాలుష్యం చేసే వాహనాలను, రాంగ్ రూటులలో డ్రైవ్ చేయడం, వాహనంపై విన్యాసాలు చేయడం, జిగ్ జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసే లాంటి చర్యలను నిరోధించడానికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి అటువంటి వారి వాహనాలను సీజ్ చేసి, అట్టి వారిపై తగుచర్యలు తీసుకొనబడును. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇచ్చిన యెడల పిల్లల పైన వాహన యజమానుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిళ్ళపై ప్రయాణించడం ప్రమాదం, నేరము. కావున అటువంటి వారిపై కేసులను నమోదుచేయబడును. వాహనాలను అనుమతి లేని చోట పార్కింగ్ చేయరాదు. అట్లు చేసిన యెడల అట్ట వాహనాలను టోయింగు చేసి కేసు నమోదు చేయబడును. ప్రభుత్వ వైన్ షాపులు, బార్లు, క్లబ్‌లు, ఇతర హెూటళ్ళు నిర్ణీత సమయం దాటి తెరిచి వుంచితే వారిపై కఠిన చర్యలు తీసుకొబడును. ఫైర్ క్రాకర్స్‌ను (బాణాసంచా) కాల్చరాదు. నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకులు బీచ్‌లో సముద్ర స్నానానికి దిగరాదు. శుభాకాంక్షలు తెలిపే నెపంతో మహిళల చేతులను పట్టుకొని వేధించడం, అసభ్యకర పదజాలం ఉపయోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. డ్రోన్ కెమెరాలతో బీచ్ పరిసర ప్రాంతాలలో నిఘా పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. కావున విశాఖ నగరాన్ని రోడ్డు ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దటానికి సహకరించి నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

# మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారథ్యంలో కశింకోట అభివృద్ధి

కశింకోట, డిసెంబరు 22, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారథ్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి జరిగిందని ఇఐసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు.గురువారం కశింకోటలో గల వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో బుల్లిబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరోనా విపత్తు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి పట్టుదలతో పేద ప్రజల సంక్షేమ పథకాలను కానీ,వైద్య సదుపాయాలు కానీ ఉక్కడా కొతర లేకుండా రాష్ట్రాన్ని కాపాడరన్నారు.కశింకోట విషయికొస్తే మంత్రి గుడివాడ అమర్‌నాధ్ సారథ్యంలో ఎన్నడూ లేని విదంగా కశింకోటలో 745 ఇళ్ల పట్టాలు పంపిణీ చేసామని తెలిపారు. వైఎస్సార్ కాలనీ ఇప్పటికి 80 శాతం నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలలో భాగంగా కశింకోటలకు గుడివాడ అమర్‌నాధ్ ఇచ్చిన హామీల మేరకు 4 వేల నుంచి 5 వేల వరకు డ్రైనేజిలు,సిసి రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. 1కోటి 50 లక్షల రూపాలయ కొత్త అభివృద్ధి పనులు శ్రీకారం చడతామని తెలిపారు. శ్మశాన వాటికను 1కోటి 30 లక్షతో అభివృద్ధి చేసామని మళ్ళ బుల్లిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో యల్లపు శ్రీను పాల్గోన్నారు.

# జోగంపేట హైస్కూల్లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

గొలగొండ డిసెంబర్ 22,ప్రభాతవార్త

జాతీయగణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా జోగంపేట హైస్కూల్లో విద్యార్దుకు ప్రత్యేక పోటీలను నిర్వహించారు. జాతీమగణితశాస్త్ర శ్రీనివాసరామానుజన్ భారతీయ గణితశాస్త్రజ్ఞుడు అని తెలిపారు. అయన యెక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. రుంగులతో అద్దిన గణిత మూలాలను తయారుచేసారు. గణితంలో ఏటువంటి అనుభం లేకుండా గణిత విశ్లేషణ సంఖ్య సిద్దాంతం,అనంత శ్రేణి,నిరంతర భిన్నాలకు గణనీయమైన కృషి చేసారని అన్నారు. గణిత సమస్యలు పరిష్కారాలతో సహా సరిష్కరించలేనివిగా గుర్తించారని తెలిపారు. అనతరం గణితనామాలను తెలియజేస్తన్న సిహ్నాలను వ్రాసారు. గణితశాస్త్ర పితాహుడు సి రామానుజం జన్మదినం సందర్భంగా గణిత దినోత్సవం జపుకుటున్నామని తెలిపారు. అందిచిన గణిత విలువల గురించి విద్యార్దులకు వివరించారు. జీవితంలో ఉన్నతమైన శిఖరానలు ఏలా అందుకోవాలో రామాజుజుం చేసిన కృషే నిదర్సనంగా చెప్పారు. అలాగే గణితం ప్రతీ ఒక్కరికి అవసంగా గుర్తించి చిన్నపాటి లెక్కల నుండి భారీ అంచనాలకు గణితమే మూలమని అన్నారు అటువంటి మహనీయులు మూలాలను ప్రతీఒక్క విద్యార్ధి అవగాహన చేసుకోవాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాధాన ఉపాధ్యాయులు సరోజిని,పిఇటి లోవరాజు.ఉపాద్యాయులు పోటీల్లో గెలుపొందిన విధ్యార్ధులకు బహుమతులు ప్రాధానం చేసారు.

# నూతన విద్యా విధానం జగనన్నతోనే సాధ్యం



గంట్యాడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త : నూతన విద్యా విధానం జగనన్నతోనే సాధ్యమని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలలో అంటే కనీస సౌకర్యాలు ఉండేవి కావని ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్వాంగ సుందరంగా నిర్మాణాలు చేపట్టారని బైజ్యూస్ సంస్థ ద్వారా పూర్తి సాంకేతి కథతో ట్యాబ్లు రూపొందించడం జరిగిందని ప్రతిదినము విద్యార్థి ఏ సబ్జెక్టు చదువుతున్నాడో వారి యొక్క క్లాస్ టీచర్ లాగిన్‌లో తెలిసిపోతుందని విద్యార్థులు మరే ఇతర ప్రైవేట్ యాపాలను గాని యూట్యూబ్ వంటి ప్రైవేట్ మాధ్యమాలు గానీ చూసేందుకు వీలుకాదని అన్నారు. ప్రతి విద్యార్థిచదువుకునే స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమని ఎంపీపీ హైమావతి అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే విప్లవాత్మకమైన మార్పులను విద్యారంగంలో తీసుకుని వస్తున్నారని జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని వృద్ధి రావాలని కనీ విని ఎరుగని రీతిలో జగనన్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, రాజు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, ఇంచార్జి స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు మరో జన్మ : ఎమ్మెల్సీ ఇందుకూరి



శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త : కనుచూపు పొందడమంటే మరోజన్మ ఎత్తినట్లేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం మండలంలోని భర్తా పురం గ్రామంలో డా.వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద అంధత్వ నివారణ లక్ష్యంగా 'విశాఖ శంకర్‌ఐ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భర్తాపురం,పెధఖండేపల్లి గ్రామాలలో విశాఖపట్నంకు చెందిన 'కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పేద గిరిజనులుకు ఎమ్మెల్సీ రఘురాజు చేతులు మీదుగా దుప్పట్లు, క్లాత్ బ్యాగ్‌లు అలాగే భర్తాపురం గ్రామానికి చెందిన వికలాంగురాలికి వీల్ చైర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత ధృక్పదంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పేదలకు సహాయం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ పికె జోష్, శంకర్ ఐ ఫౌండేషన్ వైద్యిదికారులు, సిబ్బంది, ఎంపిపీ సోమేశ్వర రావు, వైస్ ఎంపిపీ సుధారాజు, కిల్తంపాలెం, పెధఖండేపల్లి సర్పంచ్‌లు సుంకర ఈశ్వరావు, యాళ్ళ రమణ, మాజీ ఎంపిపీ ఒంటి అప్పారావు, ఎంపిటిసి బొదల దేముడు, ఉప సర్పంచ్ కండెల రాము, వైసీపీ నేతలు సుంకర బుల్లి, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సికి పూర్తిస్థాయిలో
# హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి
### – ప్రజా సంఘాలు డిమాండ్



పాచిపెంట, డిసెంబర్ 22 ప్రభాతవార్త : పాచిపెంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హెల్త్ అసిస్టెంట్లు నియామకాలను చేపట్టే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో విలేకరులతో సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైనప్పటికీ సంబంధిత అధికారులు ఉన్న హెల్త్ అసిస్టెంట్లు నీ వేరే చోటకి బదిలీ చేయడం వల్ల కనీస వైద్యం అందించలేక పోతున్నారని చింత పోలిరాజు కోరాడ ఈశ్వరరావు ల ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కనీసం రెండు సచివాలయాలకు ఒక హెల్త్ అసిస్టెంట్ ఉండాలి కానీ నలుగురు ఉన్న హెల్త్ అసిస్టెంట్‌లో ఇద్దరినీ వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం అనేది జరిగింది. ప్రస్తుతం ఆరు మంది హెల్త్ అసిస్టెంట్లు ఉంటే తప్ప ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందవు అందువలన ప్రభుత్వం అధికారులు ఏజెన్సీ ప్రాంతం ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి పాచిపెంట మండలంలో హెల్త్ అసిస్టెంట్లు పోస్టులను భర్తీ చేసే యుద్ధ ప్రాతిపదికన మరో నలుగురు హెల్త్ అసిస్టెంట్లు నియామకాలు చేపట్టాలనీ కోరారు. ఐటీడీఏ పరిధిలో ఎంతో ప్రాధాన్యత కలిగినటువంటి ఈ ప్రాంతాల్లో ఉన్నటువంటి పోస్టులను మైదాన ప్రాంతాలకు బదిలీ చేయడం సరైనది కాదని ఇప్పటికైనా హెల్త్ అసిస్టెంట్లు నియమాలను చేపట్టి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్ని దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యము అందించే విధంగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి.వెంకటేష్ లంక గౌడు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన గణిత అవధానం



బాడంగి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా బాడంగి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో ప్రముఖ గణిత అవధాని బొమ్మరిల్లు నాగేశ్వరరావు నిర్వహించిన గణిత అవధానం పృచ్ఛకులను, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది పృచ్ఛకులు అడిగిన గణిత ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ లెక్కలు అంటే భయపడేవాళ్లకు ఈ అవధానం చూస్తే తేలికగా లెక్కలు నేర్చుకోగలం అనిపిస్తుంది అది అవధానం మహిమ, ప్రజ్ఞా పాటవం, ధారణ, మననం,సంక్షిప్తత,తేలికగా మాట్లాడటం, సరస సంభాషణతో మెప్పు పొందడమే అవధాన కళ అని మన పాఠశాలలో అవధాని చేయటం గొప్పవిషయం అని తెలిపారు విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులు, దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో రామానుజ గణితక్లబ్ సభ్యులు సత్యన్నారాయణ, మోహన్, సింహాచలం ఇతర ఉపాధ్యాయులు గణితాభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజయనగరం రోడ్ షోకు తరలిరావాలి
### – టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



నెల్లిమర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త : విజయనగరం కోట జంక్షన్‌లో ఈ నెల 24వ తేదీ సాయంత్రం జరుగునున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రోడ్‌షోకు, బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సూచించారు. నెల్లిమర్లలో గురువారం జరిగిన పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో రవిశేఖర్ మాట్లాడారు. చంద్రబాబు రోడ్ షో,బహిరంగ సభలను విజయవంతం చేయడంలో నెల్లిమర్ల మండల పార్టీ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ విషయాన్ని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ప్రతిష్టగా భావించి కార్యకర్తలను తరలించాలని అన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని, ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్రంలోని వైసిపి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రవిశేఖర్ పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో అప్రజాస్వామ్యం రాజ్యమేలుతున్నదని, అరాచకాలు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ కరువయిందని విమర్శించారు. విద్యుత్,ఆర్‌టిసి చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అయినప్పటికి పాలకుల్లో ఎలాంటి స్పందన కానరాక పోవడం దురదృష్టకరమని రవిశేఖర్ అన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగరపంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి నగర పంచాయితీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు హాజరయ్యారు.

# సచివాలయం సేవలపై కలెక్టర్ అసంతృప్తి
### – గృహనిర్మాణ పనులపై అసహనం
### – నారాయణపురంలో కలెక్టర్ పర్యటన




విజయనగరం రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త: విజయనగరం మండలం జమ్ము నారాయణపురం సచివాలయ కలెక్టర్ ఎం.సూర్య కుమారి అసంతృప్తి వ్యక్తం చేశారు.అదే విధంగా జగనన్న గృహనిర్మాణాల ప్రగతీపై కూడా ఆమె అసహనం వ్యక్తం చేశారు గురువారం కలెక్టర్ జమ్ము నారాయణపురం గ్రామ సచివాలయాన్ని, రేషన్ డిపోను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకం క్రింద లబ్దిదారులకు అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీని పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది హాజరును, రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, మెనూ అమలు, వేక్సినేషన్, ఆరోగ్య తనిఖీలపై ఆరా తీశారు. జలజీవన్ మిషన్ పనులు, నాడునేడు పనులపై ప్రశ్నించారు. గ్రామంలో జరుగుతున్న జగనన్న గృహ నిర్మాణాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గుండాల నరేష్ కోరిక మేరకు, కాలనీలో గ్రావెల్ రోడ్లు నిర్మాణానికి రూ.5లక్షలను కేటాయించారు. వెంటనే రహదారులు వేయాలని సర్పంచ్‌ను కోరారు. రహదారులు పూర్తయినవెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని, ఎస్‌డబ్ల్యూపిసి ని వినియోగంలోకి తేవాలని కోరారు. రబీ సీజనుకు ముందు పచ్చిరొట్ట వేయాలని, దీనివల్ల ఎరువుల వాడకం తగ్గుతుందని సూచించారు. అర్హులందరికీ వైఎస్ఆర్ బీమా వర్తింపజేయాలన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు సేవలను విస్తృతం చేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని కోరారు.

# పేదకుటుంబాల్లో విజ్ఞాన కుసుమాలు విరభూయాలన్నదే సర్కార్ ధ్యేయం



గరివిడి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకుందని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జిశ్రీనివాసరావు అన్నారు. మెరికల్లా విద్యార్థులను తీర్చి దిద్దడమే సర్కార్ ధ్యేయమని అందులో భాగమే ట్యాబ్‌లు ద్వారా బోధన అని ఆయన పేర్కొన్నారు. మండలంలోని కొండపాలెం (గరివిడి) ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. మండలంలో 597 మంది విద్యార్థులకు 68 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. అందులో భాగంగా 260 ట్యాబ్‌లు గురువారం పంపిణీ కార్యక్రమం రిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. ఆంగ్ల మాద్యమంలో బోదన ట్యాబ్‌లతో మరింత మెరుగైన విద్యాబోదన ఒక్క జగన్ సర్కార్ హయాంలోనే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు ట్యాబ్‌లు సద్వినియోగం ద్వారా ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను పొందాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఏ ప్రభుత్వం అందివ్వని విద్య, విద్యా ప్రమాణాలు, ఆధునాతన భవనాలు, సరికొత్త సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రతీ పేద కుటుంబంలోనూ విజ్ఞాన సుమాలు విరభూయడమే లక్ష్యంగా, ఉత్తమ విలువలతో కూడిన విద్యనందించేందుకు జగన్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు అందండలు అందివ్వాలని ఆయన కోరారు. కాగా 39 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచిత బస్సుపాసులను ఈ సందర్భంగా ఆయన అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇతర అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, తహశీల్దార గోవింద్, ఎంఇఒ పి.రామారావు, ఎంఆర్‌టి జి.వి.రమణరావు, వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వరరావు, కొణిశికృష్ణంనాయుడు, బమ్మిడి అప్పలస్వామి, పి.ప్రమీల కుమార్, శివుకు కాంతారావు, గేదెల ఆదినారాయణ, వలిరెడ్డి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : వాలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని మండలపరిషత్ అభివృద్ధి అధికారిని జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం చినగుడబ,పెద్దూరు, లఖనాపురం, గ్రామాల పరిధిలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. అదేవిధంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరుకి సంబంధించి దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం సీనియర్ సహాయకులు ఎన్.అర్జునరావు, జూనియర్ సహాయకులు ప్రసూనకుమారి, ఆఫీస్ సిబ్బంది అలజంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్‌యార్డ్ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరణ



బొబ్బిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : బొబ్బిలి మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతులు స్వీకరించారు. గురువారం మార్కెట్ యార్డు నూతన కార్యవర్గం చైర్మన్‌గా బొమ్మి శ్రీనివాసరావు పదవీ బాధ్యతులు స్వీకరించారు. వీరితో పాటు తెంటు పార్వతి ఉపాధ్యక్షులుగా , మరో కొంతమంది డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. వీరంతా ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆద్వర్యంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా పాల్గొన్న మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి మంచిరోజులు వస్తాయన్నారు. శ్రీనివాసరావుకు మరి కొంతమందికి పదవి అలాగే వచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులు పక్షపాతి ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంత చెరుకు రైతులకు బకాయి పడ్డ 40 కోట్లు ప్యాక్టరీ ఆస్తులు అమ్మి రైతులకు కట్టించామని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాంత ప్రజలకు క్షమాపన చెప్పాలన్నారు. తన హయాంలో 40 కోట్లు బకాయులతో మూతకు గురైనా కనీసం పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే వెంకటచినప్పలనాయుడు చొరవతో రైతులకు 40 కోట్లు రికవరీ చేసారన్నారు. తోటపల్లి, అంకలాం సాగునీటి పనులు పూర్తి చేసామన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సుజయ్ బొబ్బిలి నియోజకవర్గం అభివృద్ధికి ఏం చేసారో చూపెట్టాలని పని చేసారని చూపెట్టాని సవాల్ విసిరారు. ధాన్యం కొనుగొలుచేసి 15 రోజుల్లో అకౌంట్‌కు జమచేయగం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణ చేయలేక విడిచిపెట్టారన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే నష్టానికి వెనుకాడకుండా పూర్తిచేస్తున్నారని ప్రశంసించారు. 94 కోట్లుతో పట్టణానికి తాగునీరు పనులు చేపట్టామన్నారు. 1000 కోట్లు రూపాయులతో ఇంటికి కుళాయిలు జలజీవన మిషన్‌తో పనులు జరుగుతున్నా యన్నారు. బొబ్బిలికి రెవిన్యూ డివిజన్ తెచ్చింది మేమేనన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు శంకుస్థాపన చేసి విడిచి పెట్టారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహనరావు ప్రభుత్వానికి ఓటువేసి గెలిపించవలసిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. బారీ ఊరేగింపుతో శ్రీనివాసరావు పదవీ బాధ్యతలకు వచ్చిన ప్రజలను అభినందించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకొన్ని రైతులు కష్టసుఖాల్లో పాలు పంచుకొంటా నన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీలు, ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.నిబంధనలు ఉల్లంఘనపై 719 కేసులు
### – ఇసుక అక్రమ రవాణాలపై దాడులు



విజయనగరం క్రైం డిసెంబర్, 21 ప్రభాతవార్త : మోటారు వెహికల్ నిబంధనలు ఉల్లంఘన, ఇసుక అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎస్పీ ఎం. దీపిక ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు బుధవారం దాడులు, తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నెల్లిమర్ల, భోగాపురం, గుర్ల పోలీసు స్టేషన్ల పరిధిలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని, ఒక ట్రాక్టరు, 2 లారీలు, 28.5 టన్నుల ఇసుక స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 46 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 18 కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 719 కేసులు నమోదు చేసి, ఈచలానాగా రూ. 1,68,715లను విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 60 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటి వరకు 7,86,256 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 4,57,685 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 23 డిసెంబర్ 2022

# సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి
### – టీడీపీ అధినేత చంద్రబాబు





విజయనగరం (ప్రభాత వార్త) : ఏపీలో సైకో జగన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు విజయనగరం పర్యటనలో భాగంగా రాజాం రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త మీద పన్ను వేసిన చెత్త సీఎం.. జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ సిద్ధమని ప్రకటించారు. వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పన్నులమీద పన్నులు వేస్తూ ప్రజలను దొచుకుంటున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రపై జగన్‌ది సవతి ప్రేమ అని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమను తీసుకురాలేదని విమర్శించారు. జగన్ ఉత్తరాంధ్రనే కాదని, రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీని కాపాడే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## 'పండు' చూపు పడిందంటే
# 'దారి' పడాల్సిందే!!
### – నగరంలో 'రామ'లీలలు








విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : నగరంలో ఆయనొక ప్రముఖ వ్యక్తి. ఒకవైపు వ్యాపారవేత్తగా.. మరోవైపు రాజకీయవేత్తగా ఆయనకు ఎంతోమంది 'పెద్ద'ల అండదండలు ఉన్నాయి. ఆయన అనుకుంటే ఏ పన్నైనా అఘమేఘాల మీద చేయగలరు. ఆయన ఏది పట్టుకున్నా 'పండు' పండ వల్సిందే. ఆయన చేస్తున్న 'రామ'లీలలు అన్నీఇన్నీ కావు. ఆయన నిర్మించే బహుళ అంతుస్తులకు, షాపింగ్‌మాల్స్‌కు మున్సిపల్ నిధులతో రోడ్లు వేయించుకుంటారు. ఆయనకు నిబంధనలు అడ్డురావు. ఒక పెద్దనేత అండదండలు పెద్దఎత్తున ఉండటంతో అధికారులు కూడా ఎదురు చెప్పరు. నిబంధనలకు విరుద్దంగా జరిగే పనులను చూసీచూడనట్లుగా మౌనం వహిస్తారు. ఇందుకు ఉదాహరణగా సిఎంఆర్ రోడ్డులో కొద్దిరోజుల క్రితం ప్రారంభించిన షాపింగ్‌మాల్‌కు వెళ్ళడానికి అఘమేఘాలమీద బి.టి రోడ్డు వేయించారనే ప్రచారం జరగ్గా, నగరంలో కొత్తగా ప్రారంభించిన మరో షాపింగ్ కాంప్లెక్స్‌కు ఏకంగా పార్కు మధ్య నుంచే రోడ్డు నిర్మించారనే ప్రచారం తాజాగా తెరపైకి వచ్చింది. స్థానికంగా ఉన్న ఆ ప్రముఖ వ్యాపారవేత్తకు పెద్దఎత్తున లబ్ధి (అద్దె) చేకూర్చేందుకు నగరం నడిబొడ్డులో ఉన్న అత్యంత ప్రాధాన్యత కలిగిన నెహ్రూపార్కు మధ్య నుంచి ప్రముఖ షాపింగ్‌మాల్‌కు రోడ్డు నిర్మించారనే ప్రచారం నగరంలో షికార్లు చేస్తున్నాయి. ఒకప్పుడు నగరంలో ఎంతో ప్రాచుర్యం పొందిన సిటీక్లబ్, కోడిరామ్మూర్తి వ్యాయామశాల రోడ్లు శిథిలావస్థలో ఉండగా, ఆ రోడ్లు గురించి పట్టించుకోకుండా అదిత్య సినిమాహాల్ నుంచి ఫైర్ ఆఫీస్ జంక్షన్ వరకు బి.టి రోడ్డును నిర్మించారనే ఆరోపణలు నగరప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే పార్కు మధ్యలో నుంచి కొత్తగా ప్రారంభించిన షాపింగ్‌మాల్‌కు ప్రయోజనం చేకూర్చడం కోసమే ఈ రోడ్డు నిర్మించారని చర్చ జరుగుతోంది. మరో అత్యంత కీలకమైన నాయకుడుకి బహుళ అంతస్తు భవనంలో కొంతమేరకు వాటాలు ఉండటంతో బట్టల వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన ఉల్లివీధి నుంచి ఫైర్‌ఆఫీస్, నెహ్రూపార్కు మీదుగా నేరుగా షాపింగ్‌మాల్‌కు వెళ్ళేందుకు వీలుగా రోడ్డు నిర్మించారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉల్లి వీధిలో బట్టలు కొనుగోలు చేసేందుకు వెళ్ళిన ప్రజలు షాపింగ్‌మాల్‌కు వెళ్ళేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల రాకపోకలకు ఆంటకం లేకుండా చేసేందుకు ముందు చూపుగా ఈ రోడ్డు నిర్మించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు నగరంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నెహ్రూ పార్కును రెండు ముక్కలు చేసి రోడ్డును నిర్మించడంతో కళాహీనంగా మారింది. ఈ పార్కును ఆనుకుని ఉన్న కోడిరామ్మూర్తి రోడ్డులో రాకపోకలు నిలిపివేసి నెహ్రూపార్కు మధ్య నుంచి రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం నెహ్రూపార్కు మలమూత్రాలకు, సంచార జాతులవారికి నిలయంగా మారింది.

# అంగరంగ వైభవంగా ఫోర్ట్‌సిటీలో రామానుజన్ వారోత్సవాలు



విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : ఫోర్ట్‌సిటీ పాఠశాలలో ఈ నెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రామానుజన్ పుట్టిన రోజు పురస్కరించుకుని గణిత వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ గణిత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, గణిత పజిల్స్ గణిత విషయానికి సంబంధించి వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, గణితంనకు సంబంధించిన సెమినార్స్ జరిగాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు గణితం మీద భయం పోగొట్టడానికి సులువైన పద్దతులను వివరించారు. షార్ట్‌కట్ మేథోడ్స్‌ను విద్యార్థులకు వివరించారు. తద్వారా విద్యార్థులకు గణితం సబ్జెక్టు అంటే భయంపోయి మక్కువ ఏర్పడే విధంగా అవగాహన కల్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, అడకమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, గణిత సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

# గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు



విజయనగరం క్రైం డిసెంబర్ 22 ప్రభాత వార్త : విజయనగరం పట్టణంలో గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులను వన్ టౌన్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వినియోగం పై పోలీసులుదృష్టి సారించారు రైల్వేస్టేషన్ పార్కింగ్ వెనుక భాగంలో గంజాయి సేవిస్తున్న పట్టణంలో గంజిపేకు చెందిన ఆక్కివరపు లక్ష్మణ్, కొప్పిలి పవన్ కుమార్ అరెస్టు చేసి వారి నుంచి 350 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బి.వెంకట్రావు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు జెడ్పీటీసీ ప్రశంసలు



**విజయనగరం రూరల్, డిసెంబర్ 22 ప్రభాత వార్త :** రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విజయ నగరం మండలం జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనువాసరావు ప్రశంసించారు. ఈ నెల 17వ తేదీ నుండి 19 వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా కుతుకులూరు గ్రామంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న విజయనగరం జిల్లా జట్టుకు జొన్నవలస విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు.ఈ మేరకు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఈపు విజయకుమార్, పాఠశాల సిబ్బందిని జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనువాసరావు కెల్ల శ్రీనివాసరావు అభినందించారు.

## ఫ్లెక్సీల తొలగింపు!

### - వార్తకు స్పందన



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నగరంలోని ప్రధానమైన జంక్షన్‌లలో ఉన్న ఫెక్సీలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గురువారం తొలగించారు. ఈ నెల 20వ తేదీన విచ్చలవిడిగా ఫ్లెక్సీలు అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించారు. ఈ మేరకు యుద్ద ప్రాతిపదికన తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సిటీప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు గురువారం సాయంత్రం 'ప్రభాతవార్త'కు తెలియజేశారు.

## సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలి



**వేపాడ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర భూసర్వేకు రైతులు సహకరించాలని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరాముునాయుడు సూచించారు.మండలంలోని నీలకంఠరాజపురం రెవెన్యూలో శుక్రవారం నుంచి జరగనున్న సమగ్ర భూసర్వేకు సంబంధించి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూలో సుమారు 373ఎకరాల భూమికి సంబంధించి జరపనున్నసర్వేకు రైతులు సహకరించాలన్నారు. ఇందుకు సంబంధించి రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు, ఇతరత్రా వివరాలుతో కూడిన పత్రాలు కలిగి ఉంటే సర్వే అధికారులకు చూపాలన్నారు . ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్, పిఏసిఎస్ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ గొటివాడ దేవి, ఉప సర్పంచ్ కండిపల్లినాయుడు,మిల్క్ సొసైటీ అధ్యక్షులు పోతల వెంకటరమణ , చినగుడిపాల సర్పంచ్ రాము నాయుడు, రైతులుపాల్గొన్నారు.

## నవరత్నాలే జగనన్నను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నవరత్నాలే జగనన్నను గెలిపిస్తాయని మల్లి సీఎంగా జగన్ పగ్గాలు చేపడతారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. గురువారం మండలంలోని తిమిడి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి లబ్ది గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.రాజకీయాలకతీతంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.ఇక వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి నేరుగా ప్రజలవద్దకే పరిపాలన అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. ప్రస్తుతం ఏగ్రామానికి వెళ్లినా మల్లి సీఎంగా జగనన్నే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకడ రాంబాబు, సర్పంచ్ ఒబ్బిన త్రినాధమ్మ ,ఎంపిటిసి ధర్మారావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ యూనిట్లు స్థాపించాలి

### - డిఆర్‌డిఎ పిడి కళ్యాణ్ చక్రవర్తి



**బాడంగి డిసెంబర్ 22 ప్రభాతవార్త :** శిక్షణ పొందిన ప్రతి మహిళ యూనిట్లు స్థాపించినందుకు ప్రోత్సహించడం జరుగుతుందని డిఆర్‌డిఏ పిడి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. గురువారం స్థానిక ఎత్తుకనా సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో నాబార్డ్ సకారంతో 15 రోజులు పుట్టగొడుగులపై శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేసే సమయంలో డిఎడిఎపిడి మాట్లాడుతూ శిక్షణ అనంతరము ప్రతి ఒక్కరూ పుట్టగొడుగులు యూనిట్లు స్థాపించి వారి కుటుంబానికి చేదోడు వదలడుగా నిలవాలని మహిళలను కోరారు. నాబార్డ్ ఏజీఎం నాగార్జున మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో మహిళలకు ఇలాంటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణను మహిళలు సద్వినియోగపరచుకోవాలని ఆయన అన్నారు. ప్రతి మహిళ పుట్టగొడుగు యూనిట్లు స్థాపించి వ్యాపారంలో మెలకువలు తెలుసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమయంలో మహిళలు కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండాలంటే వ్యాపారాలు చేసి కుటుంబాన్ని సహకారం అందించాలని కోరారు.దీక్ష మహిళవెల్ఫేర్ సొసైటీ సీఈవో ఎల్ శాంతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు మా మహిళలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరారు. తీసుకున్న మహిళలకు యూనిట్లు స్థాపించేందుకు వెలుగు వారు సహకారాలు అందిం చాలని శాంతి కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏసీ లక్ష్మీనాయుడు పలువురు జిల్లా అధికారులు మరియు వెలుగు ఎపిఎం భాగ్యలక్ష్మి సీసీలు మహిళలు దీక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిపేటలో గడపగడపకు



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నగరంలోని 36వ డివిజన్ మజ్జిపేటలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కోలగట్లను గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డి దేనన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ బాలిపద్మావతి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్ సిపి నాయకులు బాలి కృష్ణారావు, మొయిద ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్‌కు సిరిపురం విద్యార్థులు



**సంతకవిటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ఈనెల 23,24 తేదీలలో ప్రకాశం జిల్లా కడవ కోడూరులో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిరిపురం క్రీడాకారులు ఈ నెల 14వ తేదీన ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ శ్రీకాకుళంలో జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలలో ఆర్ఎల్ఎ సిరిపురం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు,అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. వజ్జ.వెంకటరావు తెలిపారు, వీరు అండర్ 16 వయో విభాగంలో 2 కిలోమీటర్లు రన్నింగ్‌కు 1.పాలవలస రాజ్ కుమార్, 2.పాండ్రంకి శ్రీలతలు, అండర్ 18 విభాగంలో బోర వెంకటలక్ష్మి కిలో మీటర్లు రన్‌కు ఎంపిక అయ్యారు. వీరికి శ్రీ.బుడ్డేపు. సన్యాసిరావు రిటైర్డ్ రైల్వే డిపార్ట్‌మెంటు 1000లు, గ్రామ సర్పంచ్ డోల తిరుపతిరావు 1500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు మహాలక్షుమయ్య, వెంకటరావు, ఆదినారాయణ, ఈశ్వరమ్మ, నారాయణబాబు, సత్తిరాజు, మురళి కృష్ణ పాల్గొన్నారు.

## జనవరి 12న వాజీ రంగోలీ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగువారి సంస్కృతిలో ముగ్గు ఒక భాగమని విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. గురువారం ఉదయం భగవాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాజీ రంగోలి పోటీల వాల్ పోస్టర్లను శ్రావణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆడవారికి ఎంతో ఇష్టమైన ముగ్గులకు సంబంధించి ప్రతీ ఏటా రంగోలి పేరుతో వాజీ ఛానల్ పోటీలను నిర్వహిస్తోందన్నారు. గత 26 ఏళ్లుగా వాజీ ఛానెల్ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందచేయడమే లక్ష్యంగా సంక్రాంతి పండుగకు ముందుగా రంగోలీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది జనవరి 12వ తేదీన విజయనగరం ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే వాజీ రంగోలీ పోటీలలో మహిళలు, బాలికలు పాల్గొని విలువైన బహుమతులు గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాజీ ప్రతినిధులు సముద్రాల గురుప్రసాద్, సూరంపూడి రమేష్, కె.ఆర్.కె.రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రైవేటు విధానాలను మానుకోవాలి

### ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు డిమాండ్



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే విధానాలను మానుకోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ విధానాలను మానుకోవాలని డిపో కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అద్దెబస్సులను దశలవారీగా రద్దు చేసి వాటి స్థానంలో ఆర్టీసీ బస్సులను వేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీయే ప్రభుత్వ ఆధ్వర్యంలో నేరుగా నడపాలని కోరారు. డిపో కార్యదర్శి ఎ.చంద్రయ్య మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. డిపో అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో డిపో గౌరవాధ్యక్షుడు కె.ఆర్.కుమార్, ఉపాధ్యక్షుడు జి.ఎస్.అప్పడు, సహయకార్యదర్శులు ఎస్.ఆర్.బాబు, బి.ఎస్.రావు, కోశాధికారి పి.వి.రావు తదితరులు పాల్గొన్నారు.

## కూలి రేట్లు ఒప్పందం ప్రకారం అమలు చేయాలి

### మక్కువ కళాసీల సంఘం డిమాండ్



**మక్కువ, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బక్కువలో మక్కువలో వివిధ వాణిజ్య సంస్థల్లో కూలీలుగా పని చేస్తున్న కళాసీల రేటను ఒప్పందం ప్రకారంగా పెంచాలని కళాశీల సంఘం డిమాండ్ చేసింది. మక్కువలో గురువారం కళాశీల సంఘం అధ్యక్షుడు బి.గౌరునాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మక్కువలో పనిచేస్తున్న కళాసీ లు హాజరు అయ్యారు. వీరి సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 26న నిరసన కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు కళాసి కలస పన్నే అమ్ముకొని నమ్ముకొని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని ప్రస్తుత రేట్లు అనుగుణంగా కలాసి కూళ్ల పెంచాలని వారు డిమాండ్ చేశారు. కళాసిలకు ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు అందడ ము లేదని వారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కళాసీల ఏజ్ బోర్డు ప్రకారం కళాసీల కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.

## అన్నవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఇస్రో శాస్త్రవేత్త



**పాలకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పాలకొండ మండలం అన్నవరం ప్రాథమిక పాఠశాలను ఇస్రో శాస్త్రవేత్త పి.రాజీవ్ సందర్శించారు. గురువారం మొట్టమొదటి సారిగా పాలకొండ వచ్చిన సందర్భంగా చిన్నారులతో తన అనుభవాలను పంచుకునేందుకు రావడంతో అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బివిరమణ, ఉపాధ్యాయులు అనురాధ, వై ఉమాకుమారిలతో కలసి విద్యార్థులతో మమేకం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా ఎదగాలంటే ఓపిక, కృషి, పట్టుదల వుండాలన్నారు. పిల్లలు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు అందించారు అకాశంలో రాకెట్లు ఎలా వెల్లాయి, ఏ గ్రహంలోనైనా మనం జీవించవచ్చా, తదితర ప్రశ్నలకు బదులిచ్చారు.

## ఉద్దవోలు పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**విజయనగరం, డిసెంబరు 22 ప్రభాతవార్త :** తెర్లాం మండలం ఉద్దవోలు ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు డివి సంగమేశ్వరరావు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిష్టాత్మక 1729 అంకె రూపాన్ని తీర్చిదిద్దారు. వేడుకల్లో భాగంగా హెచ్ఎం సంగమేశ్వరరావు '1729' అంకె ఆవశ్యకతను వివరించారు.శ్రీనివాస రామానుజన్ తన మేధోసంపత్తితో రెండు వేర్వేరు మార్గాల్లో రెండు ఘనాల మొత్తంగా వ్యక్తీకరించదగిన అతి చిన్న సంఖ్య 1729 అని ప్రయోగాత్మకంగా నిరూపించి అందర్నీ ఆశ్చర్యపరిచారని విద్యార్థులకు వివరించారు. ప్రపంచ గణిత మేధావిగా శ్రీనివాస రామానుజన్ కీర్తించబడ్డారని ఆయన వివరించారు. ఆయన రూపొందించిన ఎన్నో సిద్ధాంతాలను అధ్యయనం చేసి ప్రపంచ మేధావులు సైతం ఆశ్చర్య పోయారని హెచ్ఎం సంగమేశ్వరరావు వివరించారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ఎవిద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులో అంకిత భావం,పట్టుదలతో లక్ష్య సాధనకు కృషిచేయాలని అన్నారు.జీవితానికి పాఠశాల విద్య తొలిమెట్టు అని సంగమేశ్వరరావు పేర్కొన్నారు. ఉత్తమ విద్యార్థులకు, విజేతలకు మాత్రమే సమాజంలో ఆదరణ,గుర్తింపు ఉంటాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుంకరి కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులతో 1729 ఆకృతిని నిర్మించారు.గణిత దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత పులి పీవీ రావుకి ఘన నివాళులు




**విజయనగరం (ప్రభాత వార్త) :** షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ వాదుల పాలిట సింహస్వప్నం, దళిత పులి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలమహానాడు వ్యవ స్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీరావుకి అంబే ద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) విజయ నగరం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏఐఎం సభ్యులు ఎస్సీల ఐక్యత కోసం పీవీ రావు చేసిన సేవలను, పోరాటాన్ని శ్లాఘించారు. ఎస్సీలందరూ కలిసే ఉండాలని పీవీ రావు చేసే ప్రయత్నంలో ఆయన తన ఉద్యో గాన్ని, ప్రాణాలను సైతం కోల్పోయారని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ రావు అమర్ రహే అంటూ ఈ సందర్భంగా వారంతా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జోనల్ ఇన్‌ఛార్జి ఎం.అప్పారావు, రాష్ట్ర నాయకులు బి.వి.రమణ, ప్రధాన కార్యదర్శి దాన రాంబాబు జిల్లా కోకన్వీనర్ దండాసి జగదీష్, లోపింటి రామనాథం, మామిడి రవిశంకర్, అర్బన్ కన్వీనర్ సొంఠ్యాన అప్పారావు, కోకన్వీనర్లు గుల్లపాటి మోహన్ కుమార్, మల్లవరపు రవి, నేతల చక్రవర్తి, గుడివాడ శ్రీనివాసరావు, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెలగాన దేవదాసు, జిల్లా మాలమహానాడు నాయకులు గండిపిల్లి సింహాచలం, తెలుగు రాంబాబు, వి.సూర్య నారాయణ, చందక నూకరాజు, సమతా సైనిక్ దళ్ నాయకులు డాక్టర్ ఎస్.అంబేద్కర్ అశోక్, అదపాక సూరిబాబు, సీనియర్ దళిత నాయకులు గంటాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంగాంలో సర్పంచ్ ఆధ్వర్యంలో వేడుకలు

**వంగర, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** వంగర మండలం సంగాం గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడులను బుధవారం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఇందులో భాగంగా సంగాం గ్రామ సర్పంచ్ గేదెల వెంకటినాయుడు ,విజయనగరం జిల్లా ఆర్.ఎం.పి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఉగిరి ముత్యాలరావు కేక్ కట్ చేసి అందరకీ స్వీట్స్ పంచడం జరిగింది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### బాబు పర్యటన కోసం ఏర్పాటు చేసిన

## ఫ్లెక్సీలను చించేసిన దుండగులు



**బొబ్బిలి (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నుంచి మూడు రోజుల పాటు విజయనగరం జిల్లాలో పర్యటించను న్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్య క్రమంలో భాగంగా మొదటి రోజు రాజాం నియోజకవర్గానికి ఆయన రానున్నారు. రెండో రోజు బొబ్బిలి, మూడో రోజు విజయనగరం నియోజకవర్గంలో పర్యటిస్తారు. కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున తరల వచ్చేలా టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రబాబు ఈనెల 23న బొబ్బిలి పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి చించివేశారు. ప్రస్తుతం ఈ ఘటన వివాదాస్పదంగా మారింది. బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి బైపాస్ రోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. దీనిపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సీసీటీవీ ఫుటేజీలను సేకరించి పరిశీలిస్తున్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వాడి వేడిగా మండల సర్వ సభ్య సమావేశం

### పలు శాఖల అధికారుల పనితీరుపై మండిపడిన ఎంపీపీ



**కురుపాం (ప్రభాతవర్త) :** మండలంలో పలు శాఖల అధికారులు పనితీరు బాగుగా లేదని ఇప్పటికైనా మరక పోతే జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేయవలసి వస్తుందని మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. గురువారం కురుపాం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పద్మా వతి ఆధ్వర్యంలో వెలుగుకార్యాలయం సమావేశ హాల్ లో జరిగింది.ముఖ్యంగా సభ్యులు వైద్య విద్య, వ్యవసాయ శాఖల పై చర్చ జరిగినప్పుడు అధికారులు పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారిపని తీరుపై మండి పడ్డారు. అవసరం వచ్చినప్పుడు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తారు ప్రజా ప్రతినిధి లేక్ సమాధానం చెప్పారు. మరి రైతుల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇప్పటి వరకు టర్బన్ లేవు, గోనె సంచులు లేవు ఎలా ధాన్యం కొనుగోలు చేస్తారు. ఇలానే పరిస్థితి ఉంటే కలెక్టర్‌కు పిర్యాదు చేస్తానన్నారు. ఎఎంసి చైర్మన్ వెంకటరావు మాట్లాడుతూ మీ పని తీరు బాగుగా లేదు ఇప్పటికైనా మారండి అని వ్యవసాయ అధికారికి అన్నారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచు లఆయన పనితీరును ఎండకట్టేరు. అలాగే మొండెంకళ్ల నీలకంఠపురం, కురుపాం, పిహెచ్‌సిల ప్రతిచిన్న రోగంతో రోగివస్తే రెఫర్ చేస్తున్నారని, పలువురు సభ్యుల తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివరమయ్యా, తశీల్దార్ రమేష్, జడ్పీటీసీ గొర్లి సుజాత, జిల్లా పరిషత్ కోఅప్షన్ సభ్యులు, వైస్ ఎంపీపీ అన్నాజీరావు, రంగారావు ఎఎంసి చైర్మన్ వెంకటరావు, పలుసేకల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## శంబర ఉత్సవ ఏర్పాట్లు పక్కాగా చేయాలి



**పార్వతీపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** శంబర ఉత్సవ ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జనవరి 23 నుండి 25వ తేదీ వరకూ మక్కువ మండలం శంబర గ్రామంలో పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవాలు జరుగుతాయన్నారు. మారు జాతర 31వ తేదీన జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. క్యూ లైనులలో వచ్చు భక్తులకు త్రాగునీరు, చంటి పిల్లలకు పాలు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. గుడి ఎదురుగా ఉన్న కాలువను మరమ్మతులు చేసి, దానిపై పలకలు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు శుభ్ర పరచి, బ్లీచింగ్ వేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఆదేశించారు. లైటింగ్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాత్కాలిక ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు కోసం దేవాదాయశాఖ నుండి రూ.30 వేల డి.డిని విద్యుత్ శాఖకు చెల్లించాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. 5 కె.వి. కెపాసిటీ గల 5 జనరేటర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. రెండు జనరేటర్లు చదురుగుడి వద్ద, ఒకటి వనం గుడి వద్ద, ఒకటి బస్ స్టాప్ వద్ద, ఒకటి హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ దీపాలు, సీరి పార్వతీపురం, సాలూరు అగ్నిమాపక కేంద్రాల నుండి అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. దేవస్థానం నుండి షామియానాలు, మైకులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో ప్రధానమైన సిరిమానోత్సవమునకు వాహనంను స్థానికముగా ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు తెలిపారు. ఆర్.టి.సి.బస్సులను నిరంతరాయంగా నడపాలని ఆర్.టి.సి. డిపో మేనేజర్ కు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఎ.సుభాష్, జిల్లా దేవా దాయశాఖ అధికారి కె.ఎల్.సుధారాణి, శంబర ఉత్సవ కమిటీ చైర్మన్ పి.దాలినాయుడు, కార్య నిర్వాహణ అధికారి వి.రాధాకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ జిడిఎస్ సమస్యలు పరిష్కరించాలి

### - ఢిల్లీ కేంద్రమంత్రిని కలిసిన యూనియన్ నాయకులు



**వీరఘట్టం, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పోస్టల్ శాఖలో పనిచేస్తున్న జిడిఎస్‌ల సుదీర్ఘమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఢిల్లీలోని రైల్ భవన్‌లో కమ్యూనికేషన్ మరియు రైల్వే కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిడిఎస్‌లకు 8 గంటలు పని గంటలు కల్పించాలని, మెడికల్ సదుపాయం కల్పించాలని, వీరికి పోస్టల్ అసిస్టెంట్స్, సార్టింగ్ అసిస్టెంట్ పరీక్షలలో ఖచ్చితమైన కోటా కల్పించాలని జిడిఎస్‌లకు గ్రాట్యూటీ గరిష్టపరిమితని 5 లక్షలకు పెంచాలని వారు కోరుతూ మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే 8 గంటలు మించి పని చేస్తున్నారు అలా కాకుండా అందరికీ 8 గంటలే పని ఉండేలా చూడాలని, మూడు లక్షలు జిడిఎస్‌లకు తక్షణమే ఖచ్చితమైన హెల్త్ స్కీంను అమలు చేయాలని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి స్పందిస్తూ పార్లమెంట్ సెషన్ పూర్తి అయిన తర్వాత జిడిఎస్‌లకు చేయవల్సిన సహాయ సహకారాలన్నీ తప్పకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీ పివిఎస్ మాధవర్ తమకు గుర్తించి మంత్రిని కలిసే అవకాశం ఇప్పించారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో రణస్థలం శ్రీనివాసరావుతో పాటు వారి టీం వాసిరెడ్డి శివాజీ, సిహెచ్ లక్ష్మీనారాయణ, వై.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. మెమోరాండం రూపకల్పన గావించిన డి.కిషన్‌రావు, ఎం.బి.గురుదాస్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓజెటి జాబ్ ట్రైనింగ్




**వీరఘట్టం, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓజెటి జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం కళాశాలలో వృత్తివిద్యా కోర్సులలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా గ్రూపుల అధ్యాపకులు వివిధ విభాగాలకు తీసుకు వెళ్లి స్వయంగా తర్ఫీదు ఇస్తున్నారు. సిజిటి, ఓఎస్ ఇడబ్ల్యుసి గ్రూపులలో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వారికి శిక్షణను అందిస్తున్నారు. దీని కారణంగా ఆయా వృత్తి విద్యా కోర్సులలో రాణించి భవిష్యత్తులో వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ జాబ్ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ప్రిన్సిపాల్ పి.శంకరరావు సూచనలతో అధ్యాపకులు ఎం.కమలకుమారి, వి.ఈశ్వర రావు, ఎ.శ్రీనివాసరావులు ప్రత్యేకంగా వారికి శిక్షణ అందిస్తున్నారు.

మాస్ మహారాజా రవితేజ,కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట సహనిర్మాత.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో రవితేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తా



**ధమాకా ప్రమోషన్స్‌లో కొత్తగా కన్పిస్తున్నారు. ఫ్యాన్ మీట్ జరిగింది కదా?**
ఫ్యాన్స్‌తో కలవటం జరుగుతూనే ఉంటుంది.. ఫ్యాన్ మీట్‌ని చాలా ఎంజాయ్ చేశాను. అన్నిచోట్లా పాజిటివ్‌గా ఉంది.. ఆ పాజిటివిటీనే మనల్ని ముందుకు తీసుకెళ్తుంది.

**ఏసినిమా ప్రమోషన్లలోనూ సినిమా గురించి పెద్దగా మాట్లాడరు. హైప్ ఇవ్వరు కదా?**
ఇపుడే కాదండీ.. మొదటి నుంచి నేనింతే.. మనం మాట్లాడకూడదు.. సినిమానే మాట్లాడుతుంది.. సినిమా విడుదలైన తర్వాత ఆటోమేటిక్‌గా సినిమానే మాట్లాడుతుంది కదా..

**ధమాకా ఎలాంటి సినిమా?**
ధమాకా మంచి ఎంటర్‌టైనరన..రాజాది గ్రేట్ తర్వాత అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేయలేదు.. ధమాకా ఫుల్ ఎంటర్‌టైనర్.. జనాలు బాగా ఎంజాయ్ చేస్తారు.

**ఈ మధ్య మీనుంచి సీరియస్ సినిమాలు వచ్చాయి కదా. అటువైపు వెళ్లటానికి కారణం?**
అన్నీ ప్రయత్నించాలి కదా.. ఫలితం మాకు పక్కన పెడితే ప్రయత్నం జరుగుతూనే ఉండాలి

**ధమాకా..సినిమాను రౌడీ అల్లుడుతో పోలుస్తున్నారు?**
మా రచయిత ఈ మాట చెప్పే ఉంటారు. తెలుగులో ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు మొదలుపెట్టింది చిరంజీవిగారు తర్వాత మేమంతా ఫాలో అయ్యాం.. ధమాకా, రౌడీ అల్లుడు లాంటి ఎంటర్‌టైనర్‌మెంట్ సినిమాలే.అందులో ఎలాంటి సందేహం లేదు.



నాకు ఊహ తెలిసినప్పటి నుండీ ఇలానే ఉన్నాను. నెగిటివిటీ పక్కన పెట్టేసి ఆనందంగా పాజిటివ్‌గా ఉండటమే తెలుసు.. నా స్ట్రగుల్‌ను కూడ ఎంజాయ్ చేశాను.. నా లైఫ్‌లో ఎలాంటి రిగ్రెట్ లేదు.. నేను ఎలాంటి ఒత్తిడి తీసుకోను

**ఈ మధ్య కొత్త రచయితలతో ఎక్కువ పనిచేస్తున్నారు కదా?**
ఈ మధ్య కాదు. ఎప్పటి నుంచో ఉంది.. నాకు కొత్త దర్శకులతో పనిచేయటం ఇష్టం. వాళ్లలో ఒక ఆకలి, తపన ఉంటుంది.. నేను అలా వచ్చినవాడినే కదా..

**మీ ఎనర్జీ భీమ్స్‌కి ఇచ్చినట్టు ఉన్నారు?**
రెచ్చిపోతున్నాడు (నవ్వుతూ).. ధమాకా ఆల్బమ్ ఇరగదీశాడు.. తను చాలా మంచి ట్యూన్ మేకర్.. ధమాకా సౌండ్ అదిరిపోయింది.. అన్నిపాటలూ అద్భుతంగా చేశాడు..

**దర్శకుడు త్రినాధరావు నక్కిన గురించి?**
త్రినాధరావునక్కినతో చాలా సరదా సరదాగా ఉంటుంది. తనతోపనిచేయటం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది.

**రచయిత ప్రసన్న గురించి?**
ప్రసన్న అద్భుతంగా రాశాడు.. ఈసినిమాలో డైలాగులు చాలా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న, త్రినాధరావు కాంబో చక్కగా కుదిరింది.. వాళ్ల కాంబినేషన్‌లో అన్నీ వర్కవుట్ అయ్యాయి. ఇదీ అలాగే ఉంటుంది.

**శ్రీలీల పెద్దస్టార్ అవుతుందని చెప్పారు కదా?**
కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుంది. అందం, ప్రతిభ రెండూ ఉన్నాయి.. మంచి డ్యాన్సర్,వాయిస్, ఎనర్జీ అన్నీ ఉన్నాయి. పైగా తెలుగమ్మాయి. తప్పకుండా పెద్దస్టార్ అవుతుంది..

**కథల ఎంపికలో మీ జడ్జిమెంట్ ఎలా ఉంటుంది?**
కత నచ్చితే ఓకే చేస్తాను. ఇంకాస్త పక్కాగా చేసుకుని రమ్మంటాను.. ముందు కథ నచ్చాలి. కథ నచ్చకుండా కాంబినేషన్ గురించి చేసే ప్రసక్తే లేదు. నేనేకాదు ఎవరూ కథ నచ్చకుండా చేయరు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో మళ్లీ మళ్లీ పనిచేస్తానని చెప్పారు?**
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు అద్భుతం.. నాకు చాలా నచ్చారు. వ్యక్తిగతంగా కూడ చాలా ఇష్టం.. చాలా పాజిటివ్‌గా ఉంటారు. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది.. అలాంటి వారికి హిట్లు రావాలి.. వారితో ఎన్నిసార్లయినా పనిచేస్తాను.

**ఓటిటి మీ ఆలోచనా ధోరణిని మార్చిందా?**
లేదు. ఓటిటి వేరు, థియేటర్‌వేరు. ఓటిటికి నేను ప్రభావితం కాను.

**మీ బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నారు కదా.. కథలు వింటారా?**
తప్పకుండా వింటాను. నిర్మాతకు కథ తెలియాలి.. పెట్టుబడి పెడుతున్నాం. గుడ్ బ్యాడ్ అగ్లీ అన్నీ తెలుసుకుంటాం.. మా బ్యానర్‌లో వచ్చేసినిమాలు గురించి త్వరలో చెబుతాం..

**మీ అబ్బాయినిహీరోగా ఎపుడు లాంచ్ చేస్తున్నారు?**
దానికి చాలా టైమ్ ఉంది.. ప్రస్తుతానికి ఆలోచనే లేదు.. చదువుకుంటున్నాడు.

**'వాల్తేరు వీరయ్య' గురించి ?**
పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. పండక్కి చూసి మీరు చెప్పండి.. చిరంజీవిగారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయటం గొప్ప అనుభవం.. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి.. పైగా బాబీ దర్శకుడు.

**పాన్ ఇండియా సినిమాల గురించి?**
కథలో పాన్‌ఇండియా కంటెంట్ ఉండాలి. ప్రస్తుతం పాన్‌ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నాను. అది చాలా బాగుంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.

**వరుగా సినిమాలు చేస్తున్నారు కదా.. ఈ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్నారా?**
నేను జీవితంలో ప్రతి క్షణాన్నిఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజు బోర్ కొట్టదు.. బోర్ అనే పదం నా డిక్షనరీలో లేదు.

**మీ ప్లానింగ్స్ ఏంటి?**
నేను పెద్దగా ప్లాన్‌చేసుకోను.. ఫ్యూచర్ గురించి పెద్దగా ఆలోచించను, ప్రజంట్‌ను ఎంజాయ్ చేస్తాను.

# సంక్రాంతి బరిలోకి అజిత్ 'తెగింపు'



కోలీవుడ్, టాలీవుడ్‌లో స్టార్ హీరోగా అజిత్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.. అజిత్ నటించే సినిమాలు తెలుగులో డబ్ అవుతూ ఉన్నాయనే సంగతి తెలిసిందే.. డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు వారికి దగ్గరైన అజిత్ తన కొత్త సినిమాతో సందడి చేసేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి బరిలోకి అజిత్‌కుమార్ 'తెగింపు' అంటూ రాబోతున్నారు. తునివు అంటూ తమిళంలో సందడి చేయనున్న అజిత్, రెండు తెలుగు రాష్ట్రాల్లో తెగింపు అనే టైటిల్‌తో రాబోతున్నారు. తలా అంటూ ముద్దుగా పిలుచుకునే అజిత్‌కుమార్ సినిమాలకు కోలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.. తెలుగులోనూ అజిత్ సినిమాకు ఫుల్‌క్రేజ్ ఉంటుంది.. ఇపుడు సంక్రాంతి బరిలోకి తెగింపు అంటూ అజిత్ రాబోతున్నాడని తెలియటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసినిమాను బోనీ కపూర్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హెచ్ వినోద్ తెరకెక్కిం చారు.. ఈ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. రాధాకృష్ణ ఎంటర్‌టైన్ మెంట్స్, ఐవీఐ ప్రొడక్షన్ సంయుక్తంగా తెగింపు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. సంక్రాతి బరిలోకి రాబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈచిత్రంలో మంజు వారియర్, జాన్ కొక్కెన్, సముద్రఖని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# అందరూ ఫ్రెష్ ఫీల్ అవుతారు

కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత యంగ్‌హీరో నిఖిల్ సిద్దార్థ నటించిన చిత్రం '18 పేజెస్'.. జీఏ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు బన్నీ వాసు నిర్మాత. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..



కార్తికేయ వంటి అడ్వెంచర్ సినిమా తర్వాత చేస్తున్న 18 పేజెస్ సినిమా చాలా ఇంటెన్సివ్ క్రేజీ లవ్‌స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నాకు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అయితే నేను మొదటిసారి ఎమోషనల్ ఫిలిం చేశాను. సుకుమార్ గారి రైటింగ్స్ కాబట్టి బాగా ఇన్వాల్వ్ అయ్యి నా క్యారెక్టర్‌నుచాలా బాగా డిజైన్ చేశారు. అలాగే సినిమా కూడచాలా బాగా వచ్చింది.. ఈ సినిమాలో ఉన్న నా క్యారెక్టర్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా ఉన్నందున పేరెం ట్స్ కూడ కనెక్ట్ అవుతారని అనుకుం టు న్నాను.. ఈ సినిమా చేసేటపుడు మొదట తెలుగు మాత్రమే చేద్దామనుకున్నాం. కానీ పాన్‌ఇండియా సిని మా చేద్దాం అనుకోలేదు.. ఇపుడు ఈ రషెస్ చూసిన తర్వాత హిందీకి వెళ్లాలా? లేదా? అనేది ప్రొడ్యూసర్స్ డిసైడ్ చేస్తారు.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. 18పేజెస్ చిత్రం ప్యూర్ లవ్‌స్టోరీ.. స్టూడెంట్స్‌కు యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. బ్రేకప్ అయినా సరే, మళ్లీ కలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఎందుకు బ్రేకప్ ఎందుకు అయ్యారు ఎలా అయ్యారు. వారు రీ కనెక్ట్‌ఎలా అయ్యారు అనే విధంగా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.. ఇది సోషల్ మెసేజ్ కాదు కానీ ఇపుడున్న స్టూడెంట్స్ అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఒక్క యూత్ మాత్రమే కాకుండా ఫ్యామిలీ అందరూ కూడ కనెక్ట్ అవుతారు.. సుకుమార్‌గారు మార్క్ లవ్‌స్టోరీ కాబట్టి ఆయన మార్క్‌కు తగ్గట్టే రాసిన లవ్‌స్టోరీ ఉంటుంది. అనుపమతో కార్తికేయ సినిమా చేసే టైమ్‌లో ఆ సినిమాకు చాలా రోడ్ జర్నీ చేశాం.. అపుడే తనతోమంచి బాండింగ్ ఏర్పడింది.. మళ్లీ తనతో రెండో సినిమా చేయటం చాలా హ్యాపీగా ఉంది.ఈసినిమాలో ఎమోషన్స్ బాగా ఉంటాయి.. తనునందిని క్యారెక్టర్ కోసం చాలా కష్టపడింది.. నెక్స్ట్ వచ్చే సినిమాల్లో కూడ కార్తికేయ2 తర్వాత నాకు ఐడియా వచ్చింది.. దాని ప్రకారంగా ఇక ముందు సెలక్షన్ చేసే ప్రతి కథలో నేషనల్ వైడ్‌కు టచ్ ఉండేలా చూసుకుంటూ అన్ని భాషలకు ఉపయోగాపడేలా జాగ్రత్త లు తీసుకుంటాం.. నెక్స్ట్ చేసే సినిమాలు కూలా అలాగే చేస్తాను. ఈసినిమా తర్వాత వచ్చే స్పై తర్వాత వచ్చే రెండు సినిమాలు కూడ అన్ని భాషలకు ఉపయోగపడేలా ఉంటాయి.

# 'టాప్ గేర్' 30న రిలీజ్




విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న హీరో ఆది సాయికుమార్. 2011లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి వైవిధ్యమైన కథలతో అలరిస్తున్నారాయన.. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారాయన.. అంచెలంచెలుగా ఎదుగుతూ, క్లాస్, మాస్ ఆడియెన్స్ మెప్పు పొందుతున్నారు.ఇదిలా ఉండగా 2022 మొత్తం కూడ బాక్సాఫీసు వద్ద ఆది సాయికుమార్‌ట్రెండ్ కన్పించింది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుననఆనరు. టాలీవుడ్‌లో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగులో టాప్‌గేర్ చేస్తున్నారాయన.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారధ్యంలో రూపొందుతున్న ఈసినిమాకు నంబంధించి ఇప్పటి వరకు వదిలిన అన్ని అప్‌డేట్స్ విశేష స్పందన తెచ్చుకోవటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. డిసెంబర్ 30న ఈసినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు బైఎ సర్టిఫికెట్ అందుకుంది. గ్రిప్పింగ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ బోర్డు సభ్యుల అభినందనలు వచ్చాయని మేకర్స్ తెలిపారు. కాగా డిసెంబర్23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్..




## ఘనంగా సంతోషం ఓటిటి అవార్డులు

ప్రముఖ నిర్మాత, సంతోషం అధినేత సురేష్ కొండేటి.. 21 ఏళ్లుగా సంతోషం సౌత్ ఇండియన్‌ఫిల్మ్‌య అవార్డులను అందిస్తూ వస్తున్నారు. తొలిసారిగా సంతోషం ఓటిటి అవార్డుల ఒకటో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే సంతోషం 21వ సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డుల కర్టెర్ రైజన్‌ను కూడ ఘనంగా నిర్వహించారు. ప్రముఖుల సమక్షంలో సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ద్వారా 2021-22 ఏడాదులకు ప్రేక్షకులను అలరించిన నటీనటులు, టెక్నీషియన్లను సంతోషం అవార్డులతో సత్కరించారు.. ఈసందర్భంగా ఈనెల 26న జరగనున్న సంతోషం గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్‌ను ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శ్రీలీల విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, శ్రీలీల, విజయేంద్రప్రసాద్, ప్రముఖ నటుడు సాయికుమార్, అచ్చిరెడ్డి, తుమ్మల రామసత్య నారాయణ, బెక్కెంవేణుగోపాల్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు.



## 'ఎస్ 5 నో ఎగ్జిట్' ట్రైలర్

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నో ఎగ్జిట్... భరత్ కోమలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్, షైక్ రెహీమ్, మొల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కాబోతోంది ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..



## హర్షవర్ధన్‌చే 'కవితా చిత్రమ్' ఆవిష్కరణ

నటుడు, రచయిత బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్కకావిష్కరణ, బాసంగి సురేష్ ప్రధానపాత్రలో నటించిన మట్టి మనిషి చిత్రం ప్రివ్యూను రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా నటుడు, రచయిత,దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు.. ఈ కవితా చిత్రమ్ పుస్తకావిష్కరణ , మట్టి మనిషి చిత్రం ప్రివ్యూ లో నటుడు, రచయిత హర్షవర్ధన్ చేతులమీదుగా జరిగింది.. సినీ గీత రచయిత తుంబలి శివాజీ, సినీ దర్శకడు ఎస్‌ఎస్ పట్నాయక్, కర్రి బాలాజీ, కాళీచరణ్, మధుసూదనరావు, సంగీత దర్శకుడు సాహిణి శ్రీనివాస్, మట్టి మనిషి చిత్రం దర్శకుడు విరాజ్ పద్మ, నటులు నవీన్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



హెల్మెట్ ధరించకుండా ప్రధాన రహదారి మార్గాల్లో వాహనాలు నడిపితే వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్థానిక ఎస్పై మురపాక గోవింద అన్నారు. గురువారం అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ వద్ద ఉదయం నుంచే కొత్తూరు ఎస్పై ఎం.గోవింద తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన రహదారి మార్గాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలతో రోడ్లపై కనిపిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. మహిళలు కూడా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమన్న సంగతిని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. హెల్మెట్ వాహన పత్రాలు లేకుండా ప్రయాణాలు చేయకూడదన్నారు. ప్రధానంగా నిషేధిత సరుకులు అక్రమ రవాణా చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అలాగే వాహనాలపై పెనాల్టీ బకాయిలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన మహిళలకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పై వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కొత్తూరు వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ'

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఇటీవల మండలంలో మరణించిన పలువురి కుటుంబాలను స్థానిక మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు గురువారం సందర్శించారు. ఈ మేరకు ఆయన కొత్తూరు మండలం ఉప్పరపేట గ్రామ వాస్తవ్యులు మొగిలి అప్పన్న అల్లుడు సాసుపల్లి పకీర్నాయుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. అలాగే మండలం సోమరాజపురం గ్రామానికి చెందిన స్వర్గీయ వాన నారాయణ అప్పలనాయుడు రెండవ కుమారుడు వాన భాస్కరరావు ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. వీరితో పాటు పొన్నుటూరు గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ దోల కేశవ రెండ కుమారుడు దోల కృష్ణారావు హఠాన్మరణం చెందడంతో ఆయా కుటుంబాలను వైస్ ఎంపిపి లోతుగెడ్డ తన అనచరులతో కలిసి పరామర్శించి జరిగిన ఘటనల పట్ల చింతిస్తూ కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వైస్ ఎంపిపి తులసీ వరప్రసాదరావు వెంట కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ కొయిలాపు సంజీవరావు, మాకవరం ఎంపిటిసి చీకటి వీర్రాజు, వాన సర్వేశ్వరరావు, పొన్నుటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్, దోల గాంధీతో పాటు స్థానిక పెద్దలు, మాజీ విశ్రాంత విఆర్వో బలగ అప్పారావు, అందరపు వెంకటరమణ, దోల లోకేష్, దోల వసంతరావు, పొత్తరకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తూరు 2:

## ఘనంగా గేదెల చైతన్య జన్మదిన వేడుకలు

మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు, పాతపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ గేదెల చైతన్య జన్మదిన వేడుకలు మెళియాపుట్టి మండల జనసేన నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక శ్రీరాధాగోవిందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కీర్తి కేక్ కట్ చేసి ఈ సందర్భంగా డొక్కా బాలరాజు మాట్లాడుతూ చైతన్య సారథ్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు దుక్కబాలరాజు, సవర రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్కుమార్, పత్తి మణికంఠ, సవర ఈశ్వర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గీతం కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గీతం డిగ్రీ కళాశాలలో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.రమేష్ అధ్యక్షతన జరిగిన గణిత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు తెలిపారు. అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.లక్ష్మణరావు శ్రీనివాస రామానుజన్ బాల్యం, తన గణితంపై ఆయనకున్న ఆసక్తి, ఆయన జీవిత సంఘటనలను గురించి ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. అలాగే కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజం గురించి కవిత ద్వారా, పాటలు ద్వారా, చిత్రప్రదర్శనల ద్వారా అలరించారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం పరిధిలో గల వివిధ కళాశాలల విద్యార్థులకు గణిత దినోత్సవంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో చైతన్య కోపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థిని సిహెచ్.గంగోత్రి ప్రథమ బహుమతి (రూ.1500లు, మెమెంటో, ప్రశంసాపత్రం), ద్వితీయ బహుమతి కె.రోహిణి (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) (రూ.1000లు, మెమెంటో, ప్రశంసాపత్రం), తృతీయ బహుమతి ఎ.యమున ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) (రూ.500లు, మెమెంటో, ప్రశంసాపత్రం) కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితావధానం, గణితంపై క్విజ్, శ్రీనివాస రామానుజన్పై వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 248 విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ గణితం అన్ని సబ్జెక్టుకి మూలమని ప్రతి ఒక్కరి జీవితం గణితంపై ఆధారపడి ఉందన్నారు. గణితం విద్యార్థుల్లో వివేచనశక్తి తార్కిక భావనలను పెంపొందిస్తుందని తెలిపారు. గణితంలో రాణించిన విద్యార్థి మిగతా విషయాల్లో తప్పకుండా రాణిస్తారని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి అని, గణితంలో ఎన్నో ఆవిష్కరణలు చేశారని, మన దేశ పేరు ప్రఖ్యాతలు ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు భూమిక, గాయత్రి, శ్యామల, హేమని, దీక్షితలతో కూడిన బృందం గణిత గీతమునకు చక్కని నాట్య ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే మరువాడ, సీతానగరం పాఠశాలలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ సూరాడ దానురాజు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవానీ, లక్ష్మి చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమాకుమారి, చిన్నారావు, రాము, నాగలక్ష్మి, మార్కండేయులు, సిఆర్పి గిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టాన్ని వినియోగించుకోవాలి

హిరమండలం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



వినియోగదారుల చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షుడు అంధవరపు వెంకట సురేష్ సూచించారు. గురువారం మండల కేంద్రం స్థానిక కెజిబివిలో జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని అవగాహన చట్టంపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ మేరకు కల్తీ వస్తువల కొనుగోలు చేయవద్దని, వ్యాపారులు మోసగిస్తే తక్షణమే వినియోగదారుల చట్టాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతపట్నం నుంచి నేను సైతం పోటీలో ఉంటా

పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గత దశాబ్దాల కాలం నుంచి పాతపట్నం నియోజకవర్గం నుంచి కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు, స్థానికేతరులు, ఎమ్మెల్యేలు అవుతుండడంతో పాతపట్నం సమస్యలు పట్టకుండా నియోజకవర్గ అభివృద్ధి నిర్వీర్యమైన నేపథ్యంలో కొత్తూరు మండలం ఉపాధ్యక్షులు వైసీపీ పార్టీకి చెందిన లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు, స్థానిక బుయ్యాల చిట్టిబాబు బంగ్లా నందు గురువారం పాతపట్నం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. టిక్కెట్ రాకపోయినా రెబల్ అభ్యర్థిగా ఉంటానని స్పష్టం చేశారు. కుటుంబ వారసత్వ రాజకీయాలను స్థానికేతరులను చెక్ పెడదాం సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తిగా, న్యాయవాదిగా ప్రజలకు న్యాయం చేయడానికి నియోజకవర్గంలో అపరిష్కృతంగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, నేనున్నానని నేనుంటానని తులసి వరప్రసాదరావు తెలిపారు. ఆయనతో పాటు పాతపట్నం మండలం సీనియర్ నాయకులు గంగు వాసుదేవరావు, మాజీ సర్పంచ్ సీనియర్ నేతలు మజ్జి భుజంగరావు, రేగటి షన్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య బెల్లం తయారీ

ఆమదాలవలస, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం నిమ్మతొర్లువాడ గ్రామంలో ప్రకృతి సేద్యం చేసిన చెరుకు రైతుల బెల్లం తయారీ విధానాలను జిల్లాప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి పరిశీలించారు. పూర్తిగా బెల్లం తయారీ విధానంలో ఎటువంటి ఎరువులు అలాగే బెల్లంలో ఏ విధమైన ఇతర రసాయనాలను కలపకుండా స్వచ్ఛమైన సహజసిద్ధంగా తయారు చేసిన ఈ బెల్లాన్ని స్వయంగా శ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వాళ్లు మార్కెట్ ధర కంటే 15 శాతం అదనంగా ఇచ్చి తీసుకు వెళ్తారని ఇంకా భవిష్యత్తులో మున్ముందు చేపేనపేట మరియు నిమ్మతొర్లువాడ గ్రామాల్లో ప్రకృతి సేద్యాన్ని ఇంకా ఎక్కువ మంది రైతులతో విస్తరింప జేసి ఈ యొక్క బెల్లాన్ని మార్కెట్లో రైతులు గిట్టుబాటు ధర వస్తుందని దీని వలన రైతులకు ఆదాయం అనేది ఎక్కువగా వస్తుందని, రైతులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు జెడ్పీహెచ్ స్కూల్ పిల్లలు మరియు టీచర్స్ అలాగే కెవికె భాగ్యలక్ష్మి, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## సోచ్లో రెడ్ డాట్ సేల్ ప్రారంభం

సరుబుజ్జిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

పండుగలు సందర్భంగా సోచ్ రెడ్ డాట్సేల్ సోచ్ స్టోర్ల వద్ద, ఆన్లైన్లో అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ సేల్లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50శాతం వరకు రాయితీని విస్తృతశ్రేణిలో చీరలు, సల్వార్సూట్లు, కుర్తీలు, టునిక్స్ డ్రెస్ మెటీరియల్స్పై పొందవచ్చు. వివాహ పండుగల సీజన్ కోసం సోచ్రెడ్ డాట్ సేల్ ఇప్పుడు ప్రత్యేకమైన రాయితీలను సైతం అందిస్తుంది. విస్తృతశ్రేణి ఉత్పత్తులపై ప్రత్యేకమైన రాయితీలను అందించడంతో పాటుగా ఈ వేడుకలను మరింత అందంగా, ప్రత్యేకంగా మలుచుకునేందుకు అనువుగా అద్భుతమైన డీల్స్ను అందిస్తుంది. అత్యుత్తమ ఎథ్నిక్వేర్ను అద్భుతమైన ఆఫర్ల ధరల వల్ల పొందవచ్చు. సోచ్రెడ్ డాట్ సేల్లో విభిన్నమైన రంగులలో కాటన్ చందేరీ కుర్తీలు సైతం లభిస్తాయి. ఆకర్షణీయమైన డిజైన్లలో సల్వార్సూట్లు ఉండడంతో పాటుగా డిస్కౌంట్లో లభిస్తున్న చీరలు సైతం వైవిధ్యంగా ఉంటాయి. కాటన్, సిల్క్, జార్జెట్, టిష్యూ, నెట్శ్రేణి నుంచి మీరు ఎంచుకోవచ్చు.

## ప్రజాప్రతినిధులుతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సిఐ

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి, నౌపడ పోలీస్స్టేషన్ ఆవరణలో గురువారం టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని ప్రజాప్రతినిధులుతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు మీ సహకారం ఉండాలని సిఐ కోరారు. రానున్న సంక్రాంతిలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, పేకాట, కోడిపందాలు జరగకుండా చూడాలని వారికి సూచించారు. ఎక్కడైనా జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎటువంటి పెండింగ్ కేసులు, లాఅండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని కోరారు. అలాగే తమ తమ గ్రామాల్లో ఎక్కడైనా ప్రమాదాలు జరుగుతుంటే స్పీడ్ బ్రేకర్లు వేసేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎక్కువగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుంటామని తెలిపారు. అర్హులై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి పేర్లను గ్రామాల వారీగా సర్పంచ్లు నమోదు చేసితయారు చేసిన లిస్టును సంతబొమ్మాళి నౌపడ పోలీస్స్టేషన్ సిబ్బందికి అందిస్తే డ్రైవింగ్ లైసెన్స్ కోసం మెగా క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. త్వరలో ప్రతి గ్రామాల్లో సర్పంచ్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, నౌపడ ఎస్సైలు మధుసూదనరావు, షేక్ మహమ్మద్ ఆలీ, సర్పంచ్లు, ఎంపిటిసిలు, వైస్ సర్పంచ్లు, సంతబొమ్మాళి, నౌపడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

సోంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జింకిభద్ర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేసి అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పరిశీలించి తర్వాత గణిత ఉపాధ్యాయులైన వేణుగోపాల్ బెహరాను సాలువతో సత్కరించిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, లక్ష్మినారాయణ మాస్టారు, లక్ష్మణరావు, బత్తుల షన్ముఖరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై అవగాహన

మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

శేఖరాపురం గ్రామంలో రైతులకు ధాన్యం కొనుగోలుపైన అవగాహన కార్యక్రమంలో రైతు సోదరులు ధాన్యాన్ని 17శాతం వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని డీలర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముదుగు ధాన్యాన్ని ఫార్మర్స్ అందరూ టెస్టులు చేయించుకుని పిపిసి స్టాఫ్ రైతు కల్లాల దగ్గరికి వచ్చి టెస్టులు చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజిని, ఎంఎఓ దానకర్ణుడు, జయలక్ష్మి, ఆర్ఐ అన్నాజీ, సర్పంచ్ గణేష్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం

సోంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సోంపేట మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీ రాజాం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పరిశీలించి అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ను పంపిణీ చేసి అనంతరం తారురోడ్డు పనులను పరిశీలించిన ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు. కార్యక్రమంలో ఎంపిపితో పాటు మామిడిపల్లి ఎంపిటిసి దున్న మాధవరావు, సర్పంచ్ శేషగిరి, గొల్లగండి ఎంపిటిసి మద్దు ఈశ్వరరావు, దున్న దుర్యోధన, తాతారావు, కె.శ్రీను, నాని, సూర్యనారాయణ, మోహనరావు, ప్రిన్సిపాల్ టి.కాంతమ్మ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు

కొత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరులో ముఖ్యమంత్రి జగనన్న ప్రతి కార్యకర్తకు నేతలకు స్వచ్ఛందంగా విచ్చేసిన ప్రజానీకానికి కొత్తూరు వైకాపా మండల కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు సంయుక్తంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు పిఏసిఎస్ అధ్యక్షులు ఎఎంసి చైర్పర్సన్ ప్రతినిధి సారిపల్లి ప్రసాదరావు చింతాడ సూర్యనారాయణ, గోగుల వరప్రసాదరావునాయుడు నేతృత్వంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి పారదర్శక పాలనలో పార్టీలకతీతంగా పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. అలాగే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలన చూసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు విస్తు పోతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని, అమలు కాని పథకాలు రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయన్నారు. అటువంటి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలకు స్వచ్ఛందంగా ప్రజలు పోటెత్తడం విశేషం. పుట్టినరోజు వేడుకలకు పోటెత్తిన ప్రతి ఒక్కరికీ మీడియా సమావేశం ద్వారా మండల కమిటీ సభ్యులతో పాటు వైకాపా కీలక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో పాటు కొత్తూరులో జరిగిన జగనన్న జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు పేదలకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు పంచడంతో పాటు ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మండల వైకాపా నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, పార్టీ మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు పెదకోట సాధుబాబు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, బమ్మిడి మాజీ సర్పంచ్ బి.రామకృష్ణ, ఒండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, తోట కిరణ్కుమార్, లోతుగెడ్డ తిరుపతిరావు, పసుపురెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఫణీంద్రకుమార్కు ఘన సత్కారం

కోటబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి మరియు జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్కు సిబ్బంది శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఈయన గణిత బోధకులుగా పని చేయడం వలన ఈ సత్కారం ఈయనకు దక్కింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టు, ఓఎస్లు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనస్వాగతం





రణస్థలం, డిసెంబరు 12ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రాజాం పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు గురువారం మండల కేంద్రం రామతీర్థాలు జంక్షన్ వద్ద పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తెదేపా సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా చంద్రబాబు అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, మహిళలకు అభివాదం చేశారు.

## నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రణస్థలం, డిసెంబరు 12ప్రభాతవార్త



ఫార్మా రంగంలో యువత ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పైడిభీమవరంఅరబిందో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కార్పోరేట్ హెచ్ఆర్ యుఎన్బి రాజు తెలిపారు. అరబిందో ఫార్మా కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పైడిభీమవరం పరిసర ప్రాంతాల్లో బిఎస్సీ, ఎమ్మెస్సీ చదివిన విద్యార్థుల భవిష్యత్ను దృష్ట్యా గత ఏడేళ్ల క్రితం వరిశాం వద్ద నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇటీవల 4నెలలు శిక్షణ పొందిన అభ్యర్థులకు గురువారం ఆయన ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగానికి సంబందించిన అనేక మంది నిపుణులతోవృత్తిపరమైన శిక్షణను ఇప్పించడంతో పాటు అనేక ఇతర మౌళికాంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ఏడేళ్లుగా ఎంతో మంది యుతలకు శిక్షణ ఇచ్చి వారి అభ్యున్నతికి అరబిందో ఫార్మా దోహదపడిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 50మంది అభ్యర్థులకు అరబిందో ఫార్మాలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉన్నటువంటి అవకాశాలను పరిశీలిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ క్వాలిటీ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రమాశ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు వి మనోహర్రెడ్డి, కె కమలాకర్రెడ్డి, సుహాస్రామ్, మెట్టు శ్రీనివాసన్, పి తిరుమలరావు, వై శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త




జాతీయ గణిత దినోత్సవ వేడుకలు అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్మీడియం స్కూల్లో రాష్ట్ర ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి, స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి 125వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణిత ఉపాధ్యాయుడు పటాన శంకర్రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, కెసిపూరి, సురేఖ, సునీత, పద్మజ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్మీడియం స్కూల్లో సెక్రటరీ జోహార్ఖాన్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా 8 నుంచి 11 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ఎఓ ప్రేమ్ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా గణిత మారథన్ మరియు క్విజ్ పోటీలను ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 1729 ఆకృతిలో విద్యార్థులు కూర్చుని అవగాహన కల్పించారు. జ్ఞాపకశక్తి పోటీలు నిర్వహించారు. హెచ్ఎం వై.లత, ఉపాధ్యాయులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రోబిన్కుమార్ పాడి, అధ్యాపకులు రామకృష్ణ, గణపతి, దుర్యోధన, సంతోష్కుమార్, శివకుమార్, నాగేశ్వరరావు, దేవరాజు, ఈశ్వరరావు, బృందావనం, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన గణిత దినోత్సవ వేడుకల్లో హెచ్ఎం కె.శేషగిరిరావు, ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, రాణి బెహరా, మీనాకుమారి, మినూచంద్ర, కృష్ణారావు, దేవకి, లక్ష్మీకాంత్, వాణి, అమరేంద్ర, భర్త సావిత్రి, పాపారావు, రాణి గౌడో, ప్రశాంత్ లిమాయి, రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిరాజ్ జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ ఆవరణలో చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆదిరెడ్డి, నీలాపులక్ష్మి, టెంక లక్ష్మి, సుగ్గు ప్రేమ్కుమార్, మధుమూర్తి, నీలాపు ఢిల్లీ, లోకేశ్వరరెడ్డి, శేఖర్, లోకేష్, ప్రకాష్ పట్నాయక్, రాంజీ, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ చాట్ల సుజాత, చాట్ల లోహిదాసు, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, తదితరులు సాయిరాజ్కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలకృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్, 6వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటిరెడ్డి, కిరణ్బెహరా ఇతర కంద్రవీధి మత్స్యకారులతో వెళ్లి సాయిరాజ్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, డిసిఎంఎస్ చైర్పర్సన్ చల్ల సుగుణ, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, వజ్జ మృత్యుంజయరావు, గుమ్మడి రాందాసు, ఉప్పాడ రాజారెడ్డి, పిట్ట మామయ్య, బదకల మోహన్దాస్, పలికల జయరాం తదితరులు పాల్గొన్నారు. కేదారిపురం మండల పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్లను జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ పంపిణీ చేశారు.

## చంద్రబాబు పర్యటనకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో నిర్వహించనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు స్వాగతం పలికారు. రాజాంలో పాల్గొననున్న సభకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, సీపాన వెంకటరమణ, మణిచంద్రప్రకాష్, కాళ్ల జయదేవ్, పత్రి తవిటయ్య, లోహిదాసు, నాగరాజు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

**పురపరిపాలన శాఖ**
**పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం**
**షార్ట్ టెండర్ నోటీసు**

రేఖా నం. 1432/2017/E1. 4th call GGMP (783), 2nd call DMF 791 తే. 23/12/2022దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో జి.జి.ఎమ్.పి నిధులతో మరియు డి.ఎమ్.ఎఫ్ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 2 అంచనా విలువ సుమారు రూ. 37.00 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 23-12-2022 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 27-12-2022 | 03.00 PM |
| Bid Submission Closing Date &Time- | 27-12-2022 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 27-12-2022 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- టి. రాజగోపాలరావు,
కమీషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

23-12Pg10:Layout 1 12/23/22 12:08 AM Page 1



# నేడే ఐపిఎల్ 2023 మినీ వేలం

## కొచీకి చేరుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు

## పార్క్‌హయాత్‌లో రెండు ఫ్లోర్లు బుక్‌చేసిన బిసిసిఐ

**కోచి:** ఐపిఎల్ మినీ వేలం కోసం అంతా సిద్ధం అయింది. కేరళలోని కోచి వేదికగా జరిగే ఈ వేలం కోసం బిసిసిఐ భారీ వ్యయంచేస్తోంది. ఇక్కడి బోల్‌గటీ ఐలాండ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో ఐపిఎల్ వేలం జరుగుతుంది. ఇందుకోసం ఈహోటల్‌లోమొత్తం రెండుఫ్లోర్లను పూర్తిగా బిసిసిఐ బుక్‌చేసింది. వేలం ఏడు గంటలపాటు జరుగుతుంది. వేలానికిముందు ఫ్రాంచైజీ యజమానులు అందరూ కూడా ఐపిఎల్‌పాలకమండలిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఎవరెవరు



దూరం అయ్యారు. ఎవరు అందుబాటులోకి వచ్చారన్న అంశంపై ఫ్రాంచైజీలు పూర్తిసమాచారం సేకరించాయి. గురువారంబ్రాడ్‌కాస్ట్ భాగస్వాములు కూడా మాక్ ఆక్షన్ నిర్వహించారు. ఇప్పటికే ఐపిఎల్‌లోని పదిఫ్రాంచైజీలు 163 మంది ఆటగాళ్లను రిటైన్‌చేసుకున్నాయి. మిగిలి ఉన్న 87 స్థానాలకోసం వేలంజరుగుతోంది. వీటిలో 30స్థానాలు విదేశీ ప్లేయర్లకోసం ఉన్నాయి. ప్రస్తుతంఫ్రాంచైజీలవద్ద 206.5 కోట్ల నిధులు ఉండటంతో వేలంలో భారీగానే వ్యయంచేస్తాయని భావిస్తున్నారు. రిటైన్‌చేసుకున్న ఆటగాళ్లకోసం ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ రూ.743.5 కోట్లు ఖర్చుచేసాయి. మినీవేలంలో 991 మంది ఆటగాళ్ల రిజిస్ట్రేషన్‌చేసుకోగా వారిలో 405 మందివరకూ క్రోడీకరించినజాబితాలో చేరారు. ఈ సారి ఐపిఎల్ మినీ వేలాన్ని రెండు వేరువేరు సంస్థలు బ్రాడ్‌కాస్ట్‌చేస్తున్నాయి. ఐపిఎల్‌వేలం మొత్తం స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం జరుగుతుంది. అదేసమయంలో లైవ్‌స్ట్రీమింగ్ హక్కులను జియోసినిమా కొనుగోలుచేసింది. దీనితో వేలం నిర్వహణలో మార్పులు ఉంటాయని అంచనా. ఫ్రాంచైజీ యజమానులు, సిబ్బంది అందరూ ఇప్పటికే కోచి చేరుకున్నారు.

ఆట



# రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా ఆలౌట్

## ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులు

## జోష్‌మీదున్న భారత్ బౌలర్లు

**ఢాకా:** బంగ్లాజట్టుతో జరుగుతున్న రెండో టెస్టులో తొలిరోజు భారత్ ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఉమేష్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తలో నాలుగు వికెట్లు తీసారు. బంగ్లాదేశ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లోనే 227 పరుగులకు ఆలౌట్‌చేసారు. తర్వాతబ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌మొదటిరోజు ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టం లేకుండా 19 పరుగులుచేసింది. మొదటిరోజు ఆట చివరి ఓవర్‌లో కెఎల్‌రాహుల్ ఎల్బీగా ఔటైనట్లు అంపైర్‌ప్రకటించినప్పటికీ రివ్యూలో నాటౌట్‌గా తేలింది. టీమిండియా ఇప్పటికీ 208 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ తొలి గంటపాటు వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడింది. ఓపెనర్లు షంటో 57 బంతుల్లో 24పరుగులుచేసారు. జాకీర్ హాసన్ 34 బంతుల్లో 15 తొలివికెట్‌కు 14.5 ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ఈ జోడీ సెట్ అవుతున్న దశలో జాకీర్‌ను ఔట్‌చేసిన జయదేవ్ ఉనద్కత్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే షంటో కూడా అశ్విన్‌బౌలింగ్‌లో ఔట్ కావడంతో బంగ్లాదేశ్ 39 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది. తర్వాత మోమినుల్ 157 బంతుల్లో 84 పరుగులుచేసాడు. షకీబ్ అల్‌హసన్ 39 బంతుల్లో 16 పరుగులుచేసాడు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దీనితో లంచ్ విరామసమయానికి బంగ్లాదేశ్ 82/2తో నిలిచింది. లంచ్‌బ్రేక్ తర్వాత ఆటమొదలైన కాసేపటికే షకీబ్‌ను ఉమేష్‌యాదవ్ ఔట్‌చేసాడు. దీనితో 43 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత ముష్ఫికర్ రహీమ్26, లిట్టన్‌దాస్ 25తోకలిసిమోమినుల్‌స్కోరును ముందుకు జరిపాడు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మోమినుల్ నిలకడగా ఆడటంతో బంగ్లాదేశ్ 200 పరుగులుదాటింది. 84 పరుగులుచేసిన మోమినుల్ సెంచరీచేస్తాడని భావించినా అశ్విన్ క్యారమ్‌బాల్‌తో బోల్తాకొట్టించాడు. అదే ఓవర్‌లో ఖలీద్ అహ్మద్‌కూడా ఔట్‌కావడంతో బంగ్లాదేశ్ 73.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. ఓదశలో ఐదు వికెట్లునష్టానికి 213 పరుగులుచేసిన బంగ్లాదేశ్ ఉమేష్‌యాదవ్, అశ్విన్ దెబ్బకు 14 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల వ్యవధిలో ఐదు వికెట్లునష్టపోయి 227 పరుగులకే ఆలౌట్ అయింది. చివరిసెషన్‌లో 8 ఓవర్లు బ్యాటింగ్‌చేసిన భారత్ 19/0తో తొలిరోజు ఆటను ముగించింది. రాహుల్ 30 బంతుల్లో మూడు, గిల్ 20 బంతుల్లో 14 క్రీజ్‌లోనిలిచారు. భారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్,చవిచంద్రన్ అశ్విన్ చెరినాలుగు వికెట్లుతీసారు. 12 ఏళ్ల విరామం తర్వాత టెస్ట్‌మ్యాచ్‌లోకి వచ్చి, ఉనద్కత్‌కు రెండు వికెట్లు దక్కాయి. తొలిరోజే బంగ్లాను ఆలౌట్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లోభారీ స్కోరుసాధిస్తే ఢాకా టెస్టుపై పట్టుసాధించే అవకాశం ఉంది. తొలిటెస్టులో టీమిండియా 188 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

# వైట్‌బాల్‌కెప్టెన్సీకి హార్థిక్ పాండ్యా

## బిసిసిఐ పరిశీలనలో టైటాన్స్ కెప్టెన్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటి దారిపట్టడంతో పొట్టిఫార్మాట్‌లో జట్టునుప్రక్షాళన చేయాలని బిసిసిఐ నిర్ణయించింది. యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంతోపాటు రోహిత్‌శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యకు టి20 కెప్టెన్సీ పగ్గాలు ఇవ్వాలనే యోచనలో బోర్డు ఉందన్న ప్రచారంజరుగుతోంది. రోహిత్‌శర్మ సైతం ఇందుకు సుముఖంగా ఉన్నాడని వచ్చే ఏడాది ఆరంభంలో శ్రీలంకతో సిరీస్‌కుముందు అధికారికప్రకటన వెలువడుతుందన్న వార్తలొచ్చాయి. రోహిత్‌స్థానంలో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్దిక్‌పాండ్యకే అప్పగించాలని బిసిసిఐభావిస్తోంది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు పాండ్యకు ఈసమాచారం కూడా ఇచ్చారట ఆతడు ఓకే అంటే రోహిత్‌స్థానంలో వన్డే, టి20ల్లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్య నియామకంజరుగుతుంది. త్వరలోనే కొత్తసెలక్షన్ కమిటీ వస్తుంది. ఆ తర్వాతే బిసిసిఐ ఈ అంశం చర్చిస్తుంది. అయితే హార్ధిక్‌కు కొద్ది రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. బిసిసిఐ పెద్దలు మాత్రం వైట్ బాల్‌కెప్టెన్సీ పాండ్యాకే ఇచ్చేందుకు ఆసక్తితో ఉందని కథనం వచ్చింది. రోహిత్‌శర్మకు వయసుమీద పడుతుండటం, భావి కెప్టెన్లుగా రిషబ్ పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్‌లను తీర్చిదిద్దాలని బిసిసిఐ గతంలోనే నిర్ణయించింది. 2022 ఐపిఎల్‌సీజన్‌లో కొత్తఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా పాండ్య వ్యవహరించి జట్టుకు ట్రోఫీని కూడా తెచ్చాడు. దీనితో టీమిండియా కెప్టెన్సీ రేసులోకి వచ్చాడు.



హార్ధిక్‌కు టి20 పగ్గాలు ఇచ్చి 2023లో జరిగే ప్రపంచకప్‌వరకూ వన్డేల్లో రోహిత్‌కెప్టెన్సీని కొనసాగించాలని, టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ముగిసే వరకూ టెస్టుల్లోనూ ఆతడే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ప్రచారంజరిగింది.

కానీ హార్ధిక్‌కు వైట్‌బాల్‌కెప్టెన్సీ ఇస్తే రోహిత్‌ను పొమ్మనలేక పొగబెడుతున్నట్లే భావించాలి. విదేశాల్లోని ఒక్క టెస్టులోనూ రోహిత్ ఆడలేదు. చగాయంతో బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు దూరం అయ్యాడు. వీటన్నింటిని చూస్తే 2023లో రోమిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా ఆశ్చర్యపడాల్సిందిలేదు. అదేజరిగితే టెస్టుల్లో రాహుల్, వైట్‌బాల్‌క్రికెట్‌లో పాండ్యాలకు కెప్టెన్సీ లభించవచ్చు.



# అర్జెంటీనా కరెన్సీపై మెస్సీ ఫొటో!

**బ్యూనస్ ఏరీస్:** అర్జెంటీనా సెంట్రల్‌బ్యాంకు చరిత్రలో ఎన్నడూలేని అనూహ్యనిర్ణయం తీసుకుంది. 36 ఏళ్ల తర్వాత తమ దేశానికి ఫుట్‌బాల్‌ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడు అర్జెంటీనా కెప్టెన్ లియోనల్‌మెస్సీ ఫోటోను తమ దేశ 1000వ పెసో కరెన్సీనోట్లపై ముద్రించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఆదేశ ప్రముఖ దినపత్రిక ఎల్‌ఫినాన్సియరో ఒక ప్రత్యేకకథనం వెలువరించింది. ఫిఫా వరల్డ్‌కప్ 2022 విజయానికి గుర్తుగా అర్జెంటీనా సెంట్రల్ బ్యాంకు ఈనిర్ణయం తీసుకుంది. ఫ్రాన్స్‌తో ఫైనల్‌మ్యాచ్‌కు ముందే బ్యాంక్ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టినట్లు వివరించింది. అర్జెంటీనా 1978లో తొలిసారి ప్రపంచకప్ గెలిచినపుడు ఆదేశప్రభుత్వం నాటి ఫుట్‌బాల్ ఆటగాళ్లతోకూడిన కొన్ని స్మారక నాణేలను విడుదలచేసింది. తాజాగా సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ అర్జెంటీనా ప్రతిపాదనతో మెస్సీ ఫోటోను కూడా ఆదేశ కరెన్సీపై ముద్రించాలని ప్రపంచవ్యాప్తంగామెస్సీ ఫాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. ఒకఅర్జెంటీనా పెసో భారత్ రూపాయి తోపోలిస్తే 47 పైసలతో సమానంగా ఉంటుంది.

# ఉనద్కత్ ఎంపిక వెనుక జైషా హస్తం?

## జట్టు కూర్పుపై ఫైర్ అవుతున్న నెటిజన్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా తుదిజట్టు ఎంపికలో బిసిసిఐ కార్యదర్శి జైషా జోక్యం ఎక్కువైందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. గుజరాత్ క్రికెటర్లకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నారని ఆయనపై విమర్శలు గుప్పుమంటున్నాయి. బంగ్లాదేశ్‌తో రెండో టెస్టుకు గత మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టడమే ఈ వాదనకు బలంచేకూరుస్తోంది. బంగ్లాతో తొలిటెస్ట్‌లో ఎనిమిది వికెట్లతో భారత విజయంలోకీలకపాత్రగా ఉన్న కుల్దీప్‌యాదవ్‌ను కాదని 12 ఏళ్ల తర్వాత టెస్ట్ టీమ్‌లోకి ఎంపికైన జయదేవ్ ఉనద్కత్‌ను టీమ్‌లోకి తీసుకోవడంతో ఈఅనుమానాలు మరింతపెరిగాయి. ఉనద్కత్‌కోసం కుల్దీప్‌యాదవ్‌తోపాటు పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. పిచ్ కండిషన్లపరంగానే ఎక్స్‌ట్రా పేసర్‌కోసం కుల్దీప్‌యాదవ్‌పై వేటువేసినట్లు కెప్టెన్ కెఎల్‌రాహుల్ చెప్పాడు. అయినా ఉనద్కత్‌కు ఛాన్స్ ఇవ్వడం వెనుక బిసిసిఐ కార్యదర్శి జైషా హస్తం ఉందన్న గుసగుసలు వచ్చాయి బిసిసిఐలోకి జైషా ఎంట్రీ ఇచ్చినప్పటినుంచి గుజరాతీ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నది కాదనలేని సత్యం. రోహిత్‌శర్మకు బ్యాకప్‌గా అభిమన్యు ఈశ్వరన్ ఎంపికచేయడం, అక్షర్‌పటేల్‌నుప్రతిమ్యాచ్ ఆడించడానికి వారు గుజరాతీలు కావడమే ప్రధానమని చెవులు కొరుక్కుంటున్నారు. ఉనద్కత్‌కోసం మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై మాజీక్రికెటర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఉనద్కత్‌ను ఆడించాలనిభావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటువేయాలని, తొలిటెస్ట్‌లో అక్షర్‌రాణించలేదని కానీ అక్షర్‌పటేల్ గుజరాతీకావడంతో ఆతడిని కొనసాగించారని విమర్శలు వచ్చాయి. కుల్దీప్‌యాదవ్‌ను బెంచ్‌కేపరిమితంచేసిందని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. తెలుగు వ్యాఖ్యాత సి వెంకటేశ్ సైతం తన ట్వీట్‌లో ఇదే సందేహం వ్యక్తంచేసారు.



# రిలయన్స్ చేతికి మెట్రో ఇండియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయ రిటైల్ రంగ వ్యాపారంలో మరింత బలోపేతం అయ్యే దిశగా ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. జర్మనీ సంస్థ మెట్రో ఏజీ భారత్‌లో మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియా నిర్వహిస్తున్నట్లు టోకు వ్యాపారాన్ని ఆర్ఐఎల్ చేజిక్కించుకుంది. ఈ కొనుగోలు విలువ రూ.2,850 కోట్లు. పూర్తిగా నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆరు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరింది. మెట్రో ఇండియా 2003లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21 నగరాల్లో 31 హోల్‌సేల్ పంపిణీ కేంద్రాలున్నాయి. 3,500 మంది ఉద్యోగులు ఉన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న రిటైలర్లు వంటి బిజినెస్ కస్టమర్లతో ఈ సంస్థ వ్యాపారం నిర్వహిస్తోంది. క్యాష్-అండ్-క్యారీ వ్యాపార నమూనాతో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన తొలి కంపెనీ ఇదే. దాదాపు 3 మిలియన్ల కస్టమర్లకు సేవలందించింది. దీంట్లో ఒక మిలియన్ కస్టమర్లు తరచూ మెట్రోతో కొనుగోళ్లు చేస్తున్నారు. 2022 సెప్టెంబరుతో ముగిసిన యేడాది వ్యవధిలో ఈ కంపెనీ రూ.7,700 కోట్లు విలువ చేసే విక్రయాలు జరిపింది. భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత మెట్రోకు ఇదే మెరుగైన రికార్డు. చిరు వ్యాపారులు, సంస్థల సహకారంతో వినియోగదారులకు చేరువవ్వాలనే తమ వ్యాపార నమూనాలో భాగంగానే మెట్రో ఇండియాను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ రిటైల్ వెంచర్స్ డైరెక్టర్ ఇశా అంబానీ తెలిపారు.



# ద్రవ్యోల్బణాన్ని గమనిస్తున్నాం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అధిక స్థాయిలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వం గమనిస్తూనే ఉందని, ధరల భారత పెరగకుండా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. కరోనా మహమ్మారి రాకతో ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోకుండా, పైకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అనుసరించిన లక్షిత విధానాలు తోడ్పడినట్లు చెప్పారు. రాజ్యసభలో మధ్యంతర నిధుల బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ, టోకు ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయికి తగ్గినట్లు చెప్పారు. ఈ బిల్లు ఆమోదంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ.3.25 లక్షల కోట్లను వ్యయం చేసేందుకు అవకాశం ఉంటుంది. బిల్లును లోక్‌సభ కూడా ఆమోదించడంవిశేషం. పన్నుల వసూళ్లు బలంగా ఉన్నాయని వివరిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే రూ.3.25 లక్షల కోట్ల అదనపు వ్యయాలకు తగిన వనరులున్నాయని, ద్రవ్యలోటు లక్ష్యాన్ని మించదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి జిడిపిలో ద్రవ్యలోటు లక్ష్యాన్ని కేంద్రం 6.4శాతంగా పేర్కొనడం విశేషం. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహఖ పథకలు, ఇతర అనుకూల విధానాలతో ప్రైవేట్ మూలధన నిధుల వ్యయాలు పుంజుకుంటున్నాయని మంత్రి సీతారామన్ చెప్పారు. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు 2022 మార్చి నాటికి, ఆరేళ్ల కనిష్టస్థాయి అయిన 5.9శాతానికి తగ్గినట్లు సభకు తెలిపారు. మధ్యంతర నిధుల డిమాండ్లు అన్నవి ఆహార భద్రత, ఎరువుల సబ్సిడీల కోసం, దేశ ఆర్థికవ్యవస్థకు మద్దతు నిచ్చేందుకేనని వివరించారు.

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకుని ఇంట్రాడే కనిష్టాల్ని నమోదు చేశాయి. దిగువ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతో సూచీలు కొంత పైకి ఎగిసినప్పటికీ, నష్టాల నుంచి మాత్రం కోలుకోలేకపోయాయి. చైనాలో కొవిడ్ భయాలు మార్కెట్లను వెంటాడుతున్నాయి. చివరికి సెన్సెక్స్ 241.02 పాయింట్లు క్షీణించి 60,826.22 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 71.75 పాయింట్లు నష్టపోయి 18,127.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.75 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# 5 వారాలు పిచ్చోడిలా పనిచేశా: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 22:** ట్విట్టర్ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాను తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని ఎలాన్ మస్క్ అన్నారు. వచ్చే యేడాది నాటికి కంపెనీ ఆర్థికంగా గాడినపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. వ్యయ నియంత్రణ కోసం తాను చేపట్టిన చర్యల వల్లే ఇది సాధ్యమైందన్నారు. బుధవారం ట్విటర్ యూజర్లతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగుల తొలగింపు సహా ఇతర కఠిన నిర్ణయాలను మస్క్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు. ఈ చర్యలే తీసుకోకపోయి ఉంటే యేటా ట్విట్టర్ మూడు బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చేదన్నారు. అందుకే గత ఐదు వారాలుగా ఖర్చులు తగ్గించడంపైనే పిచ్చోడిలా గడిపానని పేర్కొన్నారు. ట్విటర్ పరిస్థితి గత తప్పి నేలకూలుతున్న విమానం వలే ఉండేదని వ్యాఖ్యానించారు. వ్యయాలను నియంత్రించడం, సబ్‌స్క్రైబర్ల ఆదాయాన్ని పెంచుకోవాలనే వ్యూహంతోనే ముందుకెళ్లినట్లు వివరించారు. ప్రకటనదారులు ట్విట్టర్‌పై ఖర్చుచేయడానికి వెనకాడుతున్న విషయం తనకు స్పష్టంగా అర్థమైందని మస్క్ అన్నారు. అయితే వారి ఆందోళనలకు కంటెంట్ పరమైన మార్పులు చేయడం కాదని తెలిపారు. కేవలం కంపెనీ ఆర్థిక పరిస్థితి ఏమైపోతోందననే వారు ఆందోళన చెందినట్లు పేర్కొన్నారు. నెలకు ఎనిమిది డాలర్లతో తీసుకొచ్చిన ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ కచ్చితంగా ఫలితాన్నిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లేదంటే బిల్లుల్ని చెల్లించడం కష్టమైపోయేదన్నారు. హార్డ్‌వేర్ కోసమే ట్విటర్ యేటా 1.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్టోబరులో ట్విట్టర్‌ను తన చేతుల్లోకి తీసుకున్న ఎలాన్ మస్క్, అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ముందుగా వ్యయ నియంత్రణలో భాగంగా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలగించారు. ట్విట్టర్ బ్లూ సేవలకు ఛార్జీ వసూలు చేయడం ప్రారంభించారు.



# నెట్‌ఫ్లిక్స్‌పై మైక్రోసాఫ్ట్ నజర్!

**ముంబై, డిసెంబరు 22:** మైక్రోసాఫ్ట్ 2023లో తన దూకుడును కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ టెక్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌ను కొనుగోలు చేయవచ్చని తెలిసింది. గతంలోనూ మైక్రోసాఫ్ట్ అనేక కంపెనీలను కొనుగోలు చేసిన విషయం విదితమే. నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేయడం వ్యూహాత్మకంగా మైక్రోసాఫ్ట్‌కు కలిసిరానుంది. పైగా దీని వల్ల నియంత్రణ అడ్డంకులు రావని తెలుస్తోంది. యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్ల విక్రయం విషయంలో మాదిరిగా అడ్డంకులు ఉండవు. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ నెట్‌ఫ్లిక్స్ బోర్డులో సీటు కలిగి ఉండడంతో రెండు కంపెనీలు ఇప్పటికే సన్నిహితంగా ఉన్నాయి. అడ్వర్టైజింగ్ సపోర్ట్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ కోసం టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో నెట్‌ఫ్లిక్స్ ఒక కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ బహుళ పరికరాల్లో వీడియో-గేమ్ స్ట్రీమింగ్ సేవను అందించాలరకుంటోంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే తన గేమింగ్ సర్వీస్ ద్వారా దీన్ని నిర్వహిస్తోంది. మైక్రోసాఫ్ట్ గేమ్ పాస్ నెట్‌ఫ్లిక్స్ ఆఫ్ గేమింగ్‌ని పోలీ ఉంటుంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే 20 మొబైల్ గేమ్‌లను విడుదల చేసింది. ఒకవేళ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు డీల్ పూర్తయితే నెట్‌ఫ్లిక్స్ ఎడబ్ల్యూఎస్‌తో క్లౌడ్ అనుబంధాన్ని కలిగి ఉంటుం ది. నెట్‌ఫ్లిక్స్ కంటే 13 రెట్లు మార్కెట్ విలువను కలిగి ఉన్న మైక్రోసాఫ్ట్ దానిని సులువుగా కొనుగోలు చేయగలదు. 2024లో నెట్‌ఫ్లిక్స్ కోసం అంచనా వేసిన 8 బిలియన్‌ల నిర్వహణ లాభంపై పన్ను తర్వాత, పెట్టుబడిపై మైక్రోసాఫ్ట్ 8శాతం రాబడిని పొందనుందని తెలస్తోంది. ఈ డీల్ కంపెనీకి నిజంగా చాలా కీలకంగా మారనుంది.

# వాణిజ్యం

## ఐపిఒకు బిగ్‌బాస్కెట్!

**ముంబై, డిసెంబరు 22:** కొన్నేళ్ల కిందట స్టార్టప్ కంపెనీలు తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనేక కంపెనీలు ఇప్పుడు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఈక్విటీ మార్కెట్లలోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఆధీనంలోని బిగ్ బాస్కెట్ కూడా ఐపిఒ మార్గంలో స్టాక్ మార్కెట్లోకి వస్తునట్లు తెలిసింది. తాజా నివేదికల ప్రకారం టాటా గ్రూప్ ఈ ఐపిఒను 2025లో మార్కెట్లోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఆన్‌లైన్ కిరాణా వ్యాపారం అయిన బిగ్ బాస్కెట్ స్టార్టప్ రానున్న మూడేళ్లలో దేశీయ మార్కెట్లో లిస్ట్ కానుందని తెలుస్తోంది. దీనికి ముందే కంపెనీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల నుంచి ఫండింగ్ పొందుతోంది. ఐపిఒ వచ్చే వరకు ఇదే ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. ఆన్‌లైన్ రిటైలర్



ఇటీవల ఫండింగ్ రౌండ్లో నిధులను సేకరించింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న బిగ్ బాస్కెట్ రానున్న 24-36 నెలల్లో ఐపిఒను తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విబుల్ పరేఖ్ వెల్లడించారు. అలాగే పబ్లిక్ షేర్ ఇష్యూకు ముందు ప్రత్యేకంగా నిధులు సేకరిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా తన సేవలను విస్తంచాలని ప్లాన్ చేస్తున్న బిగ్ బాస్కెట్ 200 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా ఉంది. సేకరించిన నిధులను సమానంగా విభజించి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని తెలుస్తోంది కంపెనీ బిబి నౌ పేరిట ఫాస్ట్ డెలివరీ సేవను అందించడానికి ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా వస్తువులను కేవలం 30 నిమిషాల్లో కస్టమర్లకు డెలివరీ చేయాలని ప్లాన్ చేస్తోంది. దీని కోసం మార్చి 2023 నాటికి 200-300 స్టోర్లలో అవుట్‌లెట్‌లను కలిగి ఉండాలని యోచిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 నగరాల్లో ఉన్న సేవలను 75 నగరాలకు విస్తరించాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ దాదాపు 450 పట్టణాల్లో ఉంది. గతవారం టాటా ప్లే తన ఐపిఒ గురించి సమాచారాన్ని విడుదల చేసింది. త్వరలోనే సెబీకి పత్రాలను సమర్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే టాటా ప్లే ఐపిఒపై కంపెనీ పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.